
STUDY Bizz
Compete exams with StudyBizz

# Study Bizz Current Affairs

# కరెంట్ అఫైర్స్

# JANUARY 2020



# అంతర్జాతీయం

## అమెరికా దాడుల్లో ఇరాన్ జనరల్ సులేమాని మృతి

ఇరాన్‌లో అత్యంత శక్తిమంతమైన నాయకుడు, ఆ దేశ రివల్యూషనరీ గార్డ్ కమాండర్ జనరల్ ఖాసీం సులేమాని అమెరికా జరిపిన దాడుల్లో మృతి చెందారు. బాగ్దాద్ విమానాశ్రయం సమీపంలో జనవరి 3న సులేమాని ప్రయాణిస్తున్న కాన్వాయ్‌పై గగనతలం నుంచి డ్రోన్ల సాయంతో క్షిపణి దాడులు జరిగాయి. ఈ దాడుల్లో సులేమానితోపాటు ఇరాక్‌కు చెందిన హషద్ అల్ షాబి పారామిలటరీ బలగాల డిప్యూటీ చీఫ్, ఇరాన్‌కు మద్దతుగా వ్యవహరించే కొందరు స్థానిక మిలిమెంట్లు మరణించారు.

2018లో అమెరికా ఇరాన్‌తో అణుఒపంద్పదాన్ని రద్దు చేసుకున్నప్పట్నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ దాడితో మధ్యప్రాచ్యంలో మరింత ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ పరిణామాలతో మధ్య ప్రాచ్యానికి అమెరికా మరో 3,500 మంది బలగాలను తరలించింది.

### ఎప్పుడో చంపేయాల్సింది: ట్రంప్

విదేశాల్లో నిఘా కార్యకలాపాలు నిర్వహించే ఇరాన్ అల్ ఖుద్స చీఫ్ జనరల్ సులేమానిని కొన్నేళ్ల క్రితమే చంపేయాల్సి ఉండేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాక్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని ఇతర దేశాల్లో అమెరికా దౌత్య కార్యాలయాలపై దాడులకి, వేలాది మంది అమెరికన్ సిబ్బంది మృతికి సులేమాని కారకుడన్నారు.

### ప్రతీకారం తీర్చుకుంటాం: ఇరాన్

సులేమాని చంపేసినందుకు అమెరికాపై తాము ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ సుప్రీం లీడర్ అయోతొల్లా అలీ ఖమేనియా హెచ్చరించారు. ఇస్మాయిల్ ఖానీని సులేమాని స్థానంలో ఖుద్స బలగాల చీఫ్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్ గుండెకు గాయం చేసిన వారిని విడిచిపెట్టమని తమకు సహకరించే దేశాలతో కలిసి బదులు తీర్చుకుంటామని అధ్యక్షుడు హసన్ రౌహని హెచ్చరించారు.

### మరో యుద్ధం భరించలేం: ఐరాస

గల్ఫ్‌లో మరో యుద్ధాన్ని ప్రపంచం భరించలేదని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటొనియొ గ్యుటెరస్ వ్యాఖ్యానించారు. సులేమాని మృతి నేపథ్యంలో గ్యుటెరస్ పై విధంగా స్పందించారు.

### ఎవరీ ఖాసీం సులేమాని?

1955లో ఇరాన్‌లో ఒక నిరుపేద రైతు కుటుంబంలో సులేమాని 1979లో ఇరాన్ విప్లవం సమయంలో రివ్యల్యూషనరీ గార్డ్‌లో చేరారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌లో కీలకమైన నిఘా విభాగం అయిన ఖుద్స ఫోర్స్‌కి 1998 ఏడాది నుంచి సులేమాని మేజర్

STUDY Bizz
Compete exams with StudyBizz

జనరల్‌గా ఉన్నారు. మధ్యప్రాచ్యంలో ఇరాన్ ప్రాబల్యాన్ని పెంచడానికి, దానిని బలమైన దేశంగా నిలపడానికి చాలా ఏళ్లుగా శ్రమిస్తున్నారు. ఇరాన్ సుప్రీం నాయకుడు తర్వాత దేశంలో అంతటి శక్తిమంతుడిగా సులేమానికి పేరుంది. విదేశాల్లో కోవర్ట్ ఆపరేషన్లు నిర్వహించడంలో దిట్ట అయిన సులేమాన్‌ను ఇరాన్ ప్రజలు ఆరాధ్య దైవంగా కొలుస్తారు. 2017లో టైమ్ మ్యాగజైన్ ఆయనని అత్యంత ప్రభావశీలుర జాబితాలో చేర్చింది. మరోవైపు ఎన్నో దేశాల్లో మిలటరీ దాడుల వ్యూహకర్త అయిన సులేమానిని అమెరికా ఉగ్రవాదిగా ప్రకటించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కమాండర్ జనరల్ మృతి

**ఎప్పుడు** : జనవరి 3

**ఎవరు** : ఖాసీం సులేమాని

**ఎక్కడ** : బాగ్దాద్ విమానాశ్రయం, ఇరాక్

**ఎందుకు** : అమెరికా క్షిపణి దాడుల కారణంగా

## లిబియాలో వైమానిక దాడి

లిబియా రాజధాని ట్రిపోలీలోని సైనిక శిక్షణ కేంద్రంపై జనవరి 4న వైమానిక దాడి జరిగింది. ఈ దాడిలో సుమారు 30 మంది మృతి చెందగా మరో 33 మంది గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది విద్యార్థులేనని లిబియా అధికారులు వెల్లడించారు. లిబియన్ నేషనల్ ఆర్మీ(ఎల్ఎన్ఏ) చీఫ్‌గా ప్రకటించుకున్న జనరల్ ఖలీఫా హిఫ్తర్, ఐక్యరాజ్యసమితి మద్దతుతో కొనసాగుతున్న ప్రభుత్వంపై దాడులు ఉధృతం చేశారు.

Study Bizz
Compete exams with Study Bizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : లిబియా సైనిక శిక్షణ కేంద్రంపై వైమానిక దాడి

**ఎప్పుడు** : జనవరి 4

**ఎక్కడ** : ట్రిపోలీ, లిబియా

## ఇరాన్, అమెరికాల మధ్య తీవ్రమైన ఉద్రిక్తతలు

ఇరాన్, అమెరికాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్ తమపై దాడికి తెగబడితే.. మునుపెన్నడూ లేనంత తీవ్ర స్థాయిలో ప్రతీకారం ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌లో 52 కీలక, వ్యూహాత్మక ప్రాంతాలను గుర్తించామని, తమపై దాడి చేస్తే ఆ 52 ప్రాంతాలను ధ్వంసం చేస్తామని హెచ్చరిస్తూ జనవరి 4న ట్రంప్ ట్వీట్ చేశారు. చాన్నాళ్ల క్రితం 52 మంది అమెరికన్లను ఇరాన్ బందీలుగా చెరపట్టిన ఉదంతాన్ని గుర్తు చేసేలా ఆ సంఖ్యను ట్రంప్

నిర్ధారించారని యూఎస్ రక్షణ వర్గాలు వెల్లడించాయి.

ఇరాక్‌లోని బాగ్దాద్‌లో జనవరి 3న అమెరికా డ్రోన్ దాడిలో ఇరాన్ అత్యున్నత సైనికాధికారి, అల్ ఖుద్స ఫోర్స్ చీఫ్ మేజర్ జనరల్ సులేమానీ మరణించిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ప్రతిన చేసింది.

**ఇది యుద్ధ నేరం : ఇరాన్**

ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. 'పశ్చిమాసియాలో అమెరికా ద్వేషపూరిత ఉనికి అంతమయ్యేందుకు ఇదే ప్రారంభం. సాంస్కృతిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటామనడం యుద్ధ నేరం కిందకు వస్తుంది. మా మిలటరీ ఉన్నతాధికారిని దొంగదెబ్బ తీసి చంపడం పిరికి చర్య. అది అంతర్జాతీయ నిబంధనల ఉల్లంఘన' అని ఇరాన్ విదేశాంగ మంత్రి జవాద్ జారిఫ్ ట్వీట్ చేశారు. తమతో యుద్ధం ప్రారంభించే ధైర్యం అమెరికాకు లేదని ఇరాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ రహీం మౌసావి వ్యాఖ్యానించారు.

**ఇరాక్ నుంచి యూఎస్ బలగాలు వెనక్కు**

తమ సైనిక స్థావరాల్లో ఉన్న అమెరికా సైనికులను వెనక్కు పంపాలని ఇరాక్ పార్లమెంట్ నిర్ణయం తీసుకుంది. ఐఎస్‌పై పోరులో సాయపడేందుకు ఇరాక్‌లో 5,200 మంది అమెరికా సైనికులున్నారు.

**కెన్యా బేస్‌పై దాడి**

కెన్యా తీరంలోని అమెరికా, కెన్యా సైనికులున్న స్థావరంపై సోమాలియాకు చెందిన అల్ షబాబ్ తీవ్రవాద సంస్థ జనవరి 5న దాడి చేసింది. ఈ దాడిని తిప్పికొట్టి నలుగురిని హతమార్చామని కెన్యా దళాలు తెలిపాయి.

**ఇరాన్ విదేశాంగ మంత్రికి జైశంకర్ ఫోన్**

Compete exams with StudyBizz

యూఎస్, ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ జనవరి 4న ఇరాన్ విదేశాంగ మంత్రి జవాద్ జారిఫ్‌తో మాట్లాడారు. అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతలపై భారత్ తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్లు ఆయనకు వివరించారు.

**సాంస్కృతిక కట్టడాలను కాపాడాలి: యునెస్కో**

అమెరికా-ఇరాన్‌ల మధ్య యుద్ధ వాతావరణం అలుముకున్న తరుణంలో ఇరుదేశాలకు యునెస్కో జనవరి 6న కీలక సూచన చేసింది. దేశాల్లోని చారిత్రాత్మక, సాంస్కృతిక కట్టడాలను ఇరు దేశాలు పరిరక్షించాలని కోరింది. ఈ మేరకు యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆడ్రే అజౌల్ ఇరాన్ దౌత్యవేత్తతో భేటీ అనంతరం ఈ ప్రకటన చేశారు. ఇరాన్, అమెరికాలు 1972లో సంతకం చేసిన ఒప్పందం ప్రకారం సాంస్కృతిక కట్టడాలకు ఎటువంటి నష్టం చేకూర్చకుండా ఉండాలని చెప్పారు. అమెరికా బలగాలపై దాడులు చేస్తే ఇరాన్‌లోని నిర్దిష్ట ప్రాంతాలను ధ్వంసం చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : సాంస్కృతిక కట్టడాలను కాపాడాలి

**ఎప్పుడు** : జనవరి 6

**ఎవరు** : యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆడ్రే అజౌల్

**ఎందుకు** : అమెరికా-ఇరాన్‌ల మధ్య యుద్ధ వాతావరణం అలుముకున్న తరుణంలో

## యురేనియం నిల్వలను పెంచుకుంటాం : ఇరాన్

ఇరాన్, అమెరికా మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో 2015 అణు ఒపంద్పంలోని ఇంధన శుద్ధిపై పరిమితులను ఇకపై పట్టించుకోబోమని జనవరి 6న ఇరాన్ ప్రకటించింది. శుద్ధి చేసిన యురేనియం నిల్వలను పెంచుకుంటామని, ఇందుకోసం పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను విస్తృతతం చేస్తామని తెలిపింది. అణ్వాయుధాలను తయారు చేయబోమన్న మునుపటి హామీకే కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది. 2018లో అణు ఒపంద్పం నుంచి వైదొలుగుతున్న అమెరికా ప్రకటించిన తర్వాత ఇరాన్ చేసిన తాజా ప్రకటనతో ఈ ఒపంద్పం అమలు ప్రమాదం పడినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ట్రంప్ తలకు రూ.575 కోట్లు**

ఇరాన్ జనరల్ సులేమానీ మృతికి కారణమైన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తలకు ఇరాన్ వెలకట్టింది. ఆయన్ను చంపిన వారికి దాదాపు రూ.575 కోట్ల భారీ నజరానా ఇస్తామని ప్రకటించింది. ఇరాన్‌లోని 8 కోట్ల మంది పౌరుల నుంచి ఒక్కో అమెరికా డాలర్(సుమారు రూ.71.79) చొప్పున రూ.575 కోట్లు చందాగా వసూలు చేసి ట్రంప్‌ను చంపిన వారికి అందజేస్తామని తెలిపింది.

Compete exams with StudyBizz

## క్రొయేషియా అధ్యక్ష ఎన్నికల్లో మిలనోవిక్ విజయం

క్రొయేషియా అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో క్రొయేషియా మాజీ ప్రధాని, సోషల్ డెమోక్రట్ పార్టీ నేత జోరన్ మిలనోవిక్ విజయం సాధించారు. జనవరి 6న వెల్లడైన ఫలితాల ప్రకారం.. మిలనోవిక్‌కు 52.7 శాతం ఓట్లు వచ్చాయి. ఆయన సమీప రాజకీయ ప్రత్యర్థి, సిట్టింగ్ ప్రెసిడెంట్ కొలిండా గ్రాబర్ కిటారోవిక్‌కు 47.3శాతం ఓట్లు వచ్చాయి. మితవాద భావజాలమున్న కిటారోవిక్ కన్జర్వేటివ్ పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 40 లక్షలకు పైగా జనాభా కలిగిన క్రొయేషియా 1991లో స్వతంత్ర్య రాజ్యంగా ఆవిర్భవించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : క్రొయేషియా అధ్యక్ష ఎన్నికల్లో విజయం

**ఎప్పుడు** : జనవరి 6

**ఎవరు** : జోరన్ మిలనోవిక్

## కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ షో-2020 ప్రారంభం

అమెరికాలోని లాస్ వెగాస్‌లో జనవరి 7న '2020 కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ షో (సీఈఎస్)' ప్రారంభమైంది. పలు దిగ్గజ ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థలు తమ కొంగొత్త ఉత్పత్తులను సీఈఎస్‌లో ప్రదర్శనకు ఉంచాయి.

**శాంసంగ్ డిజిటల్ అవతార్**

దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ సీఈఎస్‌లో కృత్రిమ మేథతో (ఏఐ)తో పనిచేసే 'డిజిటల్ మనిషి'(డిజిటల్ అవతార్)ని ఆవిష్కరించింది. నియోన్ అనే ఈ టెక్నాలజీతో డిజిటల్ అవతార్‌లను సృష్టించవచ్చని, డిస్‌ప్లేలు లేదా వీడియో గేమ్స్‌లో ఉపయోగించవచ్చని శాంసంగ్ తెలిపింది. డిజిటల్ అవతార్ మనుషుల్లాగే సంభాషించడం, భావాలను వ్యక్తపర్చడం వంటివి చేయగలదని పేర్కొంది.

**ఏవీటీఆర్ కాన్సెప్ట్ కారు**

హాలీవుడ్ సినిమా అవతార్ ప్రేరణతో రూపొందించిన ఏవీటీఆర్ కాన్సెప్ట్ కారును మెర్సిడెస్ బెంజ్ ఆవిష్కరించింది. ఈ అటానమస్ వాహనంలో స్టీరింగ్ వీల్, పెడల్స్ వంటివి ఉండవు. సెంటర్ కన్సోల్ ఆధారంగా ఇది పనిచేస్తుంది.

**ఎయిర్ ట్యాక్సీలను ఎస్-ఏ1**

దక్షిణ కొరియా ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ కొత్తగా రూపొందిస్తున్న ఎయిర్ ట్యాక్సీలను ఎస్-ఏ1 పేరిట ఆవిష్కరించింది. విద్యుత్‌తో నడిచే ఈ ఎయిర్ ట్యాక్సీ గరిష్ఠంగా గంటకు 290 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. సుమారు 100 కి.మీ. దూరంలో, అరగంట ప్రయాణం ఉండే ప్రాంతాలకు నడిపే ట్యాక్సీ సర్వీసుల కోసం వీటిని వినియోగించేందుకు హ్యుందాయ్‌తో ట్యాక్సీ సేవల సంస్థ ఉబెర్ ఒప్పందం కుదుర్చుకుంది.

Compete exams with StudyBizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020 కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ షో (సీఈఎస్) ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 7

**ఎక్కడ** : లాస్ వెగాస్, అమెరికా

**ఎందుకు** : ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థల నూతన ఉత్పత్తుల ప్రదర్శనకు

## యూఎస్ మిలటరీ స్థావరాలపై ఇరాన్ దాడి

ఇరాక్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ జనవరి 7న క్షిపణుల వర్షం కురిపించింది. అమెరికా సైనికులు, సంకీర్ణ దళాలు ఉన్న అల్ అసద్, ఇర్బిల్ మిలటరీ స్థావరాలపై ఇరాన్ డజనుకు పైగా బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది. ఈ దాడిలో 80 మంది అమెరికా సైనికులు చనిపోయారని ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ సైనిక జనరల్ సులేమానీని అమెరికా చంపినందుకు ప్రతీకారంగానే ఈ క్షిపణి దాడి జరిగిందని ఇరాన్ అధికార టీవీ పేర్కొంది. దాడిలో ఇరాకీ సైనికులకు గాయాలు కాలేదని ఇరాక్

మిలటరీ వెల్లడించింది.

తాజా దాడి అమెరికాకు చెంపపెట్టులాంటిదని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ వ్యాఖ్యానించారు. 'అమెరికాకు భయపడి వెనక్కువెళ్లబోం' అని ఈ దాడి ద్వారా స్పష్టం చేశామని ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ స్పష్టం చేశారు.

**కొంత నష్టం : ట్రంప్**

ఇరాన్ క్షిపణి దాడిలో తమ సైనికులెవరూ చనిపోలేదని, తమ మిలటరీ స్థావరాలకు కొంత నష్టం మాత్రం వాటిల్లిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జనవరి 8న వెల్లడించారు. శాంతిని కోరుకునే అందరితో శాంతియుత సంబంధాలనే కోరుకుంటామన్నారు. ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థను నిర్మూలించేందుకు కలసిరావాలని ఇరాన్‌ను కోరారు. దీంతో, తీవ్ర స్థాయికి చేరిన ఉద్రిక్తతలు కొంతమేరకు చల్లబడ్డాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఇరాక్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడి

**ఎప్పుడు** : జనవరి 7

**ఎవరు** : ఇరాన్

**ఎక్కడ** : అల్ అసద్, ఇర్బిల్ మిలటరీ స్థావరాలు

STUDY Bizz
Compete exams with Study Bizz

## ఇరాన్‌లో కూలిన ఉక్రెయిన్ పౌర విమానం

అగ్రరాజ్యం అమెరికాతో యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో ఇరాన్‌లో ఓ విమానం కుప్పకూలింది. ఉక్రెయిన్ ఎయిర్‌లైన్స్‌కి చెందిన పౌర విమానం బోయింగ్ 737 టెహ్రాన్ ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన రెండు నిమిషాలకే కూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 176 మంది మృతి చెందారు. ఈ విమానం టెహ్రాన్ నుంచి ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు వెళ్లాల్సి ఉండగా ఈ ఘటన జరిగింది. విమాన ప్రమాదంలో మృతి చెందినవారిలో ఇరాన్‌కి చెందినవారు 82 మంది, కెనడా దేశస్తులు 63 మంది ఉన్నారు.

**కూలిపోయిందా ? కూల్చేశారా ?**

ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఈ విమానాన్ని కూల్చివేశారన్న ప్రచారం సాగుతోంది. ఇరాన్ దేశానికి చెందిన క్షిపణి పొరపాటున విమానాన్ని కూల్చేసిందని ప్రచారం మొదలైంది.

## ఆస్ట్రేలియాలో పదివేల ఒంటెల కాల్చివేత

ఆస్ట్రేలియాని విపరీత వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ దక్షిణ ప్రాంతంలో కరువు కరాళనృత్యం చేస్తోంది. కరువు నెలకొన్న ప్రాంతంలో ఒంటెల సంఖ్య అధికంగా ఉంది. ఇవి అధికంగా నీరు తాగుతున్నాయి. దీని కారణంగా కరువు ప్రాంతంలో

తీవ్ర నీటి కొరత నెలకొంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు పదివేల ఒంటెలను కాల్చేయాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం నిర్ణయించింది. శిక్షణ పొందిన షూటర్లతో హెలికాప్టర్ల నుంచి కాల్చడం ద్వారా ఒంటెల సామూహిక హనన కార్యక్రమం చేపట్టనుంది. నీళ్లకోసం వెంపర్లాడుతున్న ఒంటెలు గుంపులుగా మానవ ఆవాసాల వద్దకు వచ్చేస్తున్నాయని, ఫలితంగా అక్కడి గిరిజన తెగల ప్రజలకు ముప్పు ఏర్పడుతోందని ప్రభుత్వం చెబుతోంది.

ప్రస్తుతం ఆస్ట్రేలియాను కార్చిచ్చు అతలాకుతలం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్చిచ్చు కారణంగా కంగారూలు, కోలాలు, అడవి గొర్రెలు, వివిధ రకాల పక్షులు లక్షలాదిగా ప్రాణాలు కోల్పోయాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : పదివేల ఒంటెల కాల్చివేత

**ఎప్పుడు** : జనవరి 8

**ఎవరు** : ఆస్ట్రేలియా ప్రభుత్వం

**ఎక్కడ** : దక్షిణ ఆస్ట్రేలియా

**ఎందుకు** : కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు

STUDY Bizz

## జాతీయం

### రైల్వేలో అన్నింటికీ ఒకటే హెల్ప్‌లైన్ నంబర్

భారత రైల్వేలో ఇకపై ఒకటే హెల్ప్‌లైన్ నంబర్ ఉండనుంది. ఈ మేరకు అన్ని సేవలకు 139 నంబర్ హెల్ప్‌లైన్‌గా పనిచేస్తుందని రైల్వేశాఖ జనవరి 2న ఓ ప్రకటనలో తెలిపింది. 182 నంబర్ మినహా మిగతా అన్ని హెల్ప్‌లైన్ నంబర్ల బదులు ఇకపై 139 పనిచేయనుంది. ఇది 12 భాషల్లో ఐవీఆర్ఎస్ పద్ధతి ద్వారా సేవలందించనుంది. ఇక 182 నంబర్ రైల్వే భద్రత కోసం పనిచేయనుంది.

Compete exams with Study Bizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రైల్వేలో అన్నింటికీ ఒకటే హెల్ప్‌లైన్ నంబర్

**ఎప్పుడు** : జనవరి 2

**ఎవరు** : రైల్వేశాఖ

**ఎందుకు** : 182 నంబర్ మినహా మిగతా అన్ని హెల్ప్‌లైన్ నంబర్ల బదులు ఇకపై 139 పనిచేయనుంది

### అయోధ్యపై ప్రత్యేక విభాగం ఏర్పాటు

అయోధ్య వ్యవహారాలను పర్యవేక్షించేందుకు కేంద్ర హోంశాఖలో ప్రత్యేక విభాగం ఏర్పాటైంది. సుప్రీంకోర్టు ఇచ్చిన అయోధ్య

తీర్పుతో పాటు దాని సంబంధిత వ్యవహారాలను ఈ విభాగమే చూసుకోనుందని కేంద్ర హోంశాఖ జనవరి 2న వెల్లడించింది. అదనపు కార్యదర్శి జ్ఞానేష్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గురు అధికారులతో ఈ విభాగం పనిచేయనుందని తెలిపింది. జ్ఞానేష్ కుమార్ ప్రస్తుతం హోంశాఖలోని కశ్మీర్, లదాఖ్ వ్యవహారాల విభాగానికి నేతృత్వం వహిస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అయోధ్యపై ప్రత్యేక విభాగం ఏర్పాటు

**ఎప్పుడు** : జనవరి 2

**ఎవరు** : కేంద్ర హోంశాఖ

**ఎందుకు** : అయోధ్య వ్యవహారాలను పర్యవేక్షించేందుకు

## డీఆర్‌డీఓ యంగ్ సైంటిస్ట్స్ లేబరేటరీస్ ప్రారంభం

ఆధునిక సాంకేతికలను వృద్ధి చేసేందుకు రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ) ఏర్పాటు చేసిన 'డీఆర్‌డీఓ యంగ్ సైంటిస్ట్స్ లేబరేటరీస్(డీవైఎస్ఎల్)'ను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. బెంగళూరులో జనవరి 2న జరిగిన కార్యక్రమంలో ప్రధాని వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. 'మీ సామర్థ్యం అనంతం. మీరెన్నో చేయగలరు. పరిధిని విస్తృతతం చేసుకోండి. సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకోండి' అని చెప్పారు. బెంగళూరు, చెన్నై, ముంబై, కోల్‌కతా, హైదరాబాద్‌ల్లో ఈ డీవైఎస్ఎల్‌లను ఏర్పాటు చేశారు.

**సిద్ధగంగమఠ్ సందర్శన**

కర్ణాటకలోని తుమకూరులో ఉన్న సిద్ధగంగమఠ్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. సిద్ధగంగమఠ్‌లో గత సంవత్సరం చనిపోయిన శివకుమార స్వామీజీ సమాధి వద్ద ఆయన నివాళులర్పించారు.

**6 కోట్ల మంది రైతులకు 12 వేల కోట్లు**

తుమకూరులో 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన' రెండో దశను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ పథకం కింద కింద 6 కోట్లమంది రైతులకు రూ. 12 వేల కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు 'కృషి కర్మన్' పురస్కారాలను ప్రధాని అందజేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : డీఆర్‌డీఓ యంగ్ సైంటిస్ట్స్ లేబరేటరీస్ ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 2

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎక్కడ** : బెంగళూరు

**ఎందుకు** : ఆధునిక సాంకేతికలను వృద్ధి చేసేందుకు

## జనవరి 1న శిశు జననాల్లో భారత్‌కు అగ్రస్థానం

2020 జనవరి 1న శిశు జననాల్లో భారత్ అగ్రస్థానంలో, చైనా రెండో స్థానంలో నిలిచాయి. జనవరి 1న ప్రపంచవ్యాప్తంగా 3,92,078 మంది పిల్లలు పుడితే వారిలో భారత్‌లోనే 67,385 మంది పుట్టినట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన శిశు సంరక్షణ సంస్థ యూనిసెఫ్ జనవరి 2న వెల్లడించింది. మొత్తంగా జన్మించిన 3,92,078 శిశువుల్లో సగం మంది కేవలం ఎనిమిది దేశాల్లోనే జన్మించారని పేర్కొంది.

**విరీ చైల్డ్ అలైవ్ ఉద్యమం...**

ప్రతీ ఏడాది జనవరి 1న చిన్నారుల జననాన్ని యూనిసెఫ్ ఒక వేడుకగా నిర్వహిస్తుంది. విరీ చైల్డ్ అలైవ్ పేరుతో ఒక ఉద్యమాన్ని నిర్వహిస్తోంది. బిడ్డల్ని సంరక్షించడంలో నర్సులకి శిక్షణ ఇవ్వడానికి వెంటనే పెట్టుబడులు పెట్టడం, తల్లీ బిడ్డలకి సరైన పోషకాహారం, మందులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటోంది.

**2020, జనవరి 1న**...

తొలి శిశువు జన్మించిన దేశం: ఫిజి

ఆఖరి శిశువు జన్మించిన దేశం: అమెరికా

**ఏ దేశంలో ఎంతమంది పుట్టారు**

| **దేశం** | **శిశు జననాల సంఖ్య** |
|---|---|
| భారత్ | 67,385 |
| చైనా | 46,299 |
| నైజీరియా | 26,039 |
| పాకిస్తాన్ | 16,787 |
| ఇండోనేసియా | 13,020 |
| అమెరికా | 10,452 |

STUDY Bizz
Compete exams with StudyBizz

| | |
|---|---|
| డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో | 10,247 |
| ఇథియోపియా | 8,493 |

**మరో ఏడేళ్లలో చైనాని దాటేస్తాం**

2019 నాటికి చైనా జనాభా 143 కోట్లయితే, భారత్ జనాభా 137 కోట్లుగా ఉంది. ప్రపంచ జనాభాలో చైనా వాటా 19శాతమైతే, భారత్ వాటా 18శాతంగా ఉంది. 2027 నాటికి జనాభాలో చైనాని భారత్ దాటేస్తుందని యూనిసెఫ్ అంచనా వేస్తోంది. ఈ శతాబ్దం చివరినాటికి భారత్ 150 కోట్లతో మొదటి స్థానంలో ఉంటే, చైనా110 కోట్లతో రెండో స్థానంలో, నైజీరియా 73 కోట్లతో మూడో స్థానంలో ఉండే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇక ఆ తర్వాత స్థానాల్లో అమెరికా, పాకిస్తాన్‌లు ఉంటాయని చెప్పింది. ప్రస్తుతం ప్రపంచ జనాభా 780 కోట్లుగా ఉంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020, జనవరి 1న శిశు జననాల్లో భారత్‌కు అగ్రస్థానం

**ఎవరు** : ఐక్యరాజ్యసమితికి చెందిన శిశు సంరక్షణ సంస్థ యూనిసెఫ్

**ఎక్కడ** : ప్రపంచంలో

STUDY Bizz
Compete exams with StudyBizz

**107వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభం**

బెంగళూరులోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జనవరి 3న 107వ 'ఇండియన్ సైన్స్ కాంగ్రెస్'ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. జనవరి 7 వరకు జరగనున్న ఈ కాంగ్రెస్‌ను 'సైన్స్, టెక్నాలజీ, గ్రామీణాభివృద్ధి'ని అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. సదస్సుకు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి హర్షవర్ధన్, కర్ణాటక సీఎం యడియూరప్ప, యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఎస్.రాజేంద్ర ప్రసాద్, సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.ఎస్.రంగప్ప, వివిధ దేశాల ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు హాజరయ్యారు.

సైన్స్ కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగిస్తూ... 'సృజనాత్మక ఉత్పత్తులను రూపొందించడం, వాటికి పేటెంట్ సాధించడం, పరిశ్రమ స్థాయిలో వాటిని ఉత్పత్తి చేయడం, అభివృద్ధి సాధించడం (ఇన్నోవేట్, పేటెంట్, ప్రొడ్యూస్, ప్రాస్పర్)' అనే నాలుగు మార్గాలు దేశ పురోగతిని శీఘ్రతరం చేస్తాయని' యువ శాస్త్రవేత్తలకు దిశానిర్దేశం చేశారు.

**ప్రధాని ప్రసంగం-ముఖ్యాంశాలు**

- శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సాధించే పురోగతి పైననే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది.
- ప్రపంచ సృజనాత్మక సూచీలో భారత్ స్థానం 52కి చేరింది.

- ప్లాస్టిక్‌కు చవకైన, పర్యావరణహిత ప్రత్యామ్నాయాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.
- 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందేందుకు పరిశ్రమల అవసరాలకు తగ్గ పరిశోధనలు జరగాల్సిన ఆవశ్యకత ఉంది.
- మొబైల్‌ఫోన్లు, కంప్యూటర్ల నుంచి వచ్చే ఎలక్ట్రానిక్ వ్యర్థాల నుంచి విలువైన లోహాలను సమర్థంగా, చౌకగా వెలికితీయగల పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 107వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 3

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎక్కడ** : బెంగళూరులోని వ్యవసాయ విశ్వవిద్యాలయం, కర్ణాటక

## గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో 111 శిశుమరణాలు

గుజరాత్‌లోని రాజ్‌కోట్ జిల్లాలో 2019, డిసెంబర్ నెలలో 111 మంది శిశువులు మృత్యువాత పడ్డారు. దీనితో పాటు అహ్మదాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో 88 మంది శిశువులు మరణించారు. ఈ విషయాన్ని గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి నితిన్ పటేల్ జనవరి 5న వెల్లడించారు. ప్రజల్లో అవగాహన లేమి, పౌష్టికాహారలోపం, చలితీవ్రత ఈ మరణాలకు కారణాలని ఆయన అన్నారు. రెండు దశాబ్దాలతో పోలిస్తే మరణాల సంఖ్య పెరిగిందన్నారు.

Compete exams with StudyBizz

**శిశుమరణాల గణాంకాలు..**

రాజ్‌కోట్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిలో 2019, డిసెంబర్‌లో 388 మంది శిశువులు చేరగా, వారిలో 111 మంది మరణించారు. అహ్మదాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో 2019, డిసెంబర్‌లో 415 మంది శిశువులు చేరగా, వారిలో 88 మంది మరణించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2019, డిసెంబర్ నెలలో 111 మంది శిశువులు మృత్యువాత

**ఎప్పుడు** : జనవరి 5

**ఎవరు** : గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి నితిన్ పటేల్

**ఎక్కడ** : రాజ్‌కోట్ జిల్లా, గుజరాత్

## కిర్లోస్కర్ జీవిత కథ యాంత్రిక్ కి యాత్ర ఆవిష్కరణ

కిర్లోస్కర్ బ్రదర్స్ సంస్థ వ్యవస్థాపకుడు లక్ష్మణ్‌రావ్ కిర్లోస్కర్ జీవిత కథ 'యాంత్రిక్ కి యాత్ర' హిందీ వెర్షన్‌ను, కిర్లోస్కర్ బ్రదర్స్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రూపొందించిన పోస్టల్ స్టాంపును ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. న్యూఢిల్లీలో జనవరి 6న జరిగిన కిర్లోస్కర్ బ్రదర్స్ వందో వార్షికోత్సవ కార్యక్రమంలో మోదీ వీటిని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... అవినీతికి పాల్పడుతున్న కొన్ని సంస్థలపై తీసుకుంటున్న చర్యలను కార్పొరేట్లపై కక్ష సాధింపుగా భావించరాదని స్పష్టం చేశారు.

**ప్రముఖ పారిశ్రామికవేత్తలతో భేటీ**

దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనం నేపథ్యంలో... ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. న్యూఢిల్లీలో జనవరి 6న జరిగిన ఈ సమావేశంలో ఎకానమీ ఎదుర్కొంటున్న సవాళ్లు, వృద్ధి.. ఉపాధి కల్పనకు ఊతమివ్వడానికి తీసుకోతగిన చర్యలు తదితర అంశాలపై చర్చించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, టాటా గ్రూప్ గౌరవ చైర్మన్ రతన్ టాటా, భారతీ ఎయిర్‌టెల్ చైర్మన్ సునీల్ మిట్టల్, అదానీ గ్రూప్ అధిపతి గౌతమ్ అదానీ, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా, మైనింగ్ దిగ్గజం అనిల్ అగర్వాల్, టీవీఎస్ చైర్మన్ వేణు శ్రీనివాసన్, ఎల్‌అండ్‌టీ అధినేత ఏఎం నాయక్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కిర్లోస్కర్ జీవిత కథ యాంత్రిక్ కి యాత్ర ఆవిష్కరణ

**ఎప్పుడు** : జనవరి 6

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎక్కడ** : న్యూఢిల్లీ

STUDY Bizz
Compete exams with StudyBizz

**ఫార్మర్స్ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభం**

బెంగళూరులోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న 107వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లో భాగంగా ఫార్మర్స్ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభమైంది. భారత వ్యవసాయ పరిశోధనల సమాఖ్య (ఐసీఏఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ త్రిలోచన్ మహాపాత్ర జనవరి 6న ఫార్మర్స్ సైన్స్ కాంగ్రెస్‌ను ప్రారంభించారు. ఈ సమావేశంలో మహాపాత్ర ప్రసంగిస్తూ... రైతులు తమ సొంత ఖర్చులతో చేపట్టిన పరిశోధనలు, ఆవిష్కరణలను శాస్త్రీయంగా ప్రామాణీకరించేందుకు, కొత్త కొత్త ఆవిష్కరణలను అందరికీ చేరువ చేసేందుకు ఢిల్లీలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతోపాటు ఆవిష్కరణల ప్రోత్సాహానికి ఫార్మర్స్ ఇన్నోవేషన్ ఫండ్ కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. వ్యవసాయంలో యువత పాత్ర పెంచేందుకు ఐసీఏఆర్ 'ఆర్య' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఫార్మర్స్ సైన్స్ కాంగ్రెస్ ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 6

**ఎవరు** : ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ త్రిలోచన్ మహాపాత్ర

**ఎక్కడ** : బెంగళూరు, కర్ణాటక

## శబరిమలపై ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు

శబరిమల ఆలయంలో అన్ని వయసుల మహిళలకు ప్రవేశం, ముస్లిం, పార్సీ మతాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బాబ్డే నేతృత్వంలో 9 మంది జడ్జీలు 2019, జనవరి 13 నుంచి ఆయా వ్యవహారాలపై వాదనలు విననుందని జనవరి 7న సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ ఆర్ భానుమతి, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎల్ నాగేశ్వరరావు, జస్టిస్ ఎంఎం శంతనగౌడర్, జస్టిస్ ఎస్ఏ నజీర్, జస్టిస్ ఆర్ఎస్‌రెడ్డి, జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్‌లు ఉన్నారు. శబరిమల అంశంపై గతంలో వాదనలు విన్న ఏ న్యాయమూర్తి తాజాగా ఏర్పాటైన ధర్మాసనంలో లేరు.

అన్ని వయసుల వారిని శబరిమల ఆలయంలోకి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ 2018లో అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ తీర్పును సమీక్షించాలంటూ యువ న్యాయవాదుల అసోసియేషన్ పిటిషన్ దాఖలు చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : శబరిమలపై ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు

Compete exams with StudyBizz

**ఎప్పుడు** : జనవరి 7

**ఎవరు** : సుప్రీంకోర్టు

**ఎందుకు** : శబరిమల ఆలయంలో అన్ని వయసుల మహిళలకు ప్రవేశం, ముస్లిం, పార్సీ మతాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై విచారణ జరిపేందుకు

## సీఏఐటీ సమావేశంలో నిర్మలా సీతారామన్

అఖిల భారత వర్తక సమాఖ్య (సీఏఐటీ) జనవరి 7న ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. పన్నుల వ్యవస్థను సులభతరంగా మార్చేందుకు, నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి వేధింపుల్లేకుండా చేసేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. జీఎస్‌టీ రిటర్నుల దాఖలును మరింత మెరుగ్గా మార్చే దిశగా సూచనలను స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## మై క్రైమ్ ఎట్ సెబీ పుస్తకం విడుదల

మాజీ ఐఏఎఫ్ ఆఫీసర్, సెబీ మాజీ చైర్మన్ యు.కె. సిన్హా రచించిన 'గోయింగ్ పబ్లిక్: మై క్రైమ్ ఎట్ సెబీ' పుస్తకం విడుదలైంది. ఈ పుస్తకాన్ని పెంగ్విన్ ఇండియా ప్రచురించింది. నియంత్రణ సంస్థలు సొంత ఆదాయ వనరులను కలిగి ఉండాలని, ప్రభుత్వ ఇచ్చే గ్రాంట్లపై ఆధారపడ కూడదని సిన్హా తన పుస్తకంలో పేర్కొన్నారు. ఒక స్వతంత్ర నియంత్రణ సంస్థ కార్యకలాపాలకు ఆర్థిక స్వాతంత్ర్యం ప్రాథమిక అవసరమని వివరించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అఖిల భారత వర్తక సమాఖ్య (సీఏఐటీ) సమావేశం

**ఎప్పుడు** : జనవరి 7

**ఎవరు** : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ఎక్కడ** : న్యూఢిల్లీ

## మార్చి 12న వింగ్స్ ఇండియా 2020 సదస్సు

హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ వేదికగా మార్చి 12 - 15 తేదీల మధ్య 'వింగ్స ఇండియా 2020'సదస్సును నిర్వహించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ నిర్ణయించింది. సదస్సు ఏర్పాట్లకు సంబంధించి జనవరి 9న ఢిల్లీలో సన్నాహక సమావేశం నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కె.తారక రామారావు హాజరుకానున్నారు. దేశ వైమానిక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు వింగ్స ఇండియా సదస్సు ఉపయోగపడుతుందని కేంద్రప్రభుత్వ అంచనా వేస్తోంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వింగ్స ఇండియా 2020 సదస్సు

**ఎప్పుడు** : మార్చి 12 - 15 తేదీల మధ్య

**ఎవరు** : కేంద్రప్రభుత్వ

**ఎక్కడ** : హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్

**ఎందుకు** : దేశ వైమానిక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు

## బొగ్గు గనులు చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం

గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) చట్టం-1957, బొగ్గు గనులు (స్పెషల్ ప్రొవిజన్స్) చట్టం-2015లో సవరణలు చేస్తూ రూపొందించిన ప్రత్యేక ఆర్డినెన్స్‌కు కేంద్ర కేబినెట్ జనవరి 8న ఆమోదం తెలిపింది. దీంతో బొగ్గుయేతర సంస్థలు కూడా బొగ్గు

గనుల బిడ్డింగ్‌లో పాల్గొనవచ్చు. అలాగే, అంతిమంగా బొగ్గు వినియోగంపైనా ఆంక్షలు ఉండవు. వాణిజ్య అవసరాల కోసం బొగ్గు ఉత్పత్తి చేసేందుకు 2018లో ప్రైవేట్ కంపెనీలకూ అనుమతినిచ్చినప్పటికీ.. బొగ్గుపరిశ్రమయేతర సంస్థలను వేలంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించలేదు.

**కేబినెట్ మరికొన్ని నిర్ణయాలు**

- ఉక్కు సంస్థ నీలాచల్ ఇస్పాత్ నిగమ్ (ఎన్ఐఎన్ఎల్)లో ఆరు ప్రభుత్వ రంగ సంస్థల వాటాల వ్యూహాత్మక విక్రయానికి ఆమోదం. ఎన్ఐఎన్ఎల్‌లో ఎంఎంటీసీ, ఎన్ఎండీసీ, బీహెచ్ఈఎల్, ఎంఈసీవోఎన్, ఐపీఐసీవోఎల్, ఒడిషా మైనింగ్ కార్పొరేషన్‌లకు వాటాలు ఉన్నాయి.
- గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదకు జాతీయ ప్రాధాన్య హోదా ఇవ్వాలని నిర్ణయం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : బొగ్గు గనులు చట్ట సవరణకు ఆమోదం

**ఎప్పుడు** : జనవరి 8

**ఎవరు** : కేంద్ర కేబినెట్

STUDY Bizz

## ప్రాంతీయం

### అనంతపురంలో ఇండోస్పేస్ లాజిస్టిక్ పార్క్

Compete exams with StudyBizz

ముంబైకి చెందిన గ్రేడ్-ఏ ఇండస్ట్రియల్, లాజిస్టిక్ పార్క్స్ డెవలపర్ ఇండోస్పేస్ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంలో భారీ లాజిస్టిక్ పార్క్‌ను ఏర్పాటు చేయనుంది. 30 ఎకరాల్లో ఈ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు జనవరి 2న కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అనంతపురంతో పాటూ గుజరాత్‌లోని బెచరాజీ మండల్ స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్‌లో 40 ఎకరాల్లో, హరియాణాలోని సోహ్నా టౌరూలో 50 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్‌లను నెలకొల్పనున్నట్లు పేర్కొన్నారు.

ఇండోస్పేస్‌ను సింగపూర్ ప్రధాన కేంద్రంగా ఉన్న రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ఎవర్‌స్టోన్ గ్రూప్ ప్రమోట్ చేస్తుంది. ప్రస్తుతం ఇండోస్పేస్‌కు పంజాబ్, హరియాణా, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి 9 రాష్ట్రాల్లో 3.45 కోట్ల చ.అ. విస్తీర్ణంలో 34 ఇండస్ట్రియల్, లాజిస్టిక్ పార్క్‌లున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఇండోస్పేస్ లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు

**ఎప్పుడు** : జనవరి 2

**ఎక్కడ** : అనంతపురం, ఆంధ్రప్రదేశ్

## మాజీ డీజీపీ హెచ్‌జే దొర ఆటోబయోగ్రఫీ ఆవిష్కరణ

మాజీ డీజీపీ హెచ్.జె. దొర ఆటోబయోగ్రఫీ 'జర్నీ థ్రూ టర్బులెంట్ టైమ్స్' పుస్తకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఆవిష్కరించారు. దొర తన సర్వీసు కాలంలో ఎదుర్కొన్న క్లిష్టమైన సందర్భాలను వివరిస్తూ ఇతర పోలీసు అధికారులకు స్ఫూర్తినిచ్చేలా ఈ పుస్తకం రాశారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో జనవరి 2న జరిగిన పుస్తకావిష్కరణలో కేసీఆర్ మాట్లాడుతూ... సమాజంలో నేర ప్రవృత్తి పెరగకుండా నైతిక విలువలు పెంపొందించే విధంగా విద్యావిధానం ఉండాలని అభిలషించారు. మంచి సమాజాన్ని నిర్మించే క్రమంలో జీయర్ స్వామి లాంటి ధార్మికవేత్తలు, మాజీ డీజీపీల సలహాలతో పాఠ్యాంశాలను రూపొందిస్తామని, వచ్చే విద్యా సంవత్సరం నుంచే విద్యాసంస్థల్లో నైతిక విలువలు పెంపొందించే బోధనలు ప్రారంభిస్తామని ప్రకటించారు.

### క్విక్ రివ్యూ:

**ఏమిటి** : మాజీ డీజీపీ హెచ్‌జే దొర ఆటోబయోగ్రఫీ ఆవిష్కరణ

**ఎప్పుడు** : జనవరి 2

**ఎవరు** : ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు

**ఎక్కడ** : ప్రగతి భవన్, హైదరాబాద్

## ఇయర్ ఆఫ్ ఏఐగా 2020 : మంత్రి కేటీఆర్

Compete exams with StudyBizz

ఐటీ రంగంలో కృత్రిమ మేధస్సు వాటా భవిష్యత్‌లో రూ.1,284.2 లక్షల కోట్లకు చేరే అవకాశమున్న నేపథ్యంలో, అవకాశాలను అంది పుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె. తారక రామారావు వెల్లడించారు. రాష్ట్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలో జనవరి 2న హైదరాబాద్‌లో జరిగిన ఏఐ-2020 లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి ప్రసంగిస్తూ.. 2020ని 'ఇయర్ ఆఫ్ ఏఐ'గా ప్రకటించారు. రాష్ట్రంలో ఏఐ సాంకేతికత వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు ఏడాది పొడవునా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

**కేటీఆర్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు...**

నాస్కామ్ నివేదిక ప్రకారం దేశంలో ప్రస్తుతం 2 బిలియన్ డాలర్లుగా ఉన్న ఏఐ రంగం వాటా 2025 నాటికి 16 బిలియన్ డాలర్లకు చేరడంతో పాటు, 2021 నాటికి 8 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఐటీ శాఖ తరఫున 2020ని 'ఇయర్ ఆఫ్ ది ఏఐ'గా ప్రకటిస్తున్నాం.

- ఐఐటీ హైదరాబాద్ తరహాలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీలతో పాటు, ఇతర విద్యా సంస్థల్లోనూ ఏఐని బోధిస్తాం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఇయర్ ఆఫ్ ఏఐగా 2020

**ఎప్పుడు** : జనవరి 2

**ఎవరు** : తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె. తారక రామారావు

**ఎక్కడ** : హైదరాబాద్

**ఎందుకు** : తెలంగాణ రాష్ట్రంలో ఏఐ సాంకేతికత వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు

## ఫ్లెమింగో ఫెస్టివల్-2020 ప్రారంభం

విదేశీ విహంగాల విడిది కేంద్రమైన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట సమీపంలోని నేలపట్టులో 'ఫ్లెమింగో ఫెస్టివల్-2020' జనవరి 3న ప్రారంభమైంది. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల ప్రారంభకార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి, పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జల వనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి హాజరయ్యారు. సూళ్లూరుపేట, దొరవారిసత్రం, తడ మండల కేంద్రాల్లో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

**విజయవాడ పుస్తక మహోత్సవం ప్రారంభం**

31వ విజయవాడ పుస్తక మహోత్సవం ప్రారంభమైంది. విజయవాడ స్వరాజ్ మైదానంలో పది రోజులపాటు జరిగే ఈ ఉత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ప్రారంభించారు. పుస్తకాలు భావితరాలకు విజ్ఞాన నిక్షేపాలు వంటివని ఈ సందర్భంగా గవర్నర్ పేర్కొన్నారు. అంతకుముందు తెలుగువారి చరిత్ర పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, అధికార భాషా సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఫ్లెమింగో ఫెస్టివల్-2020 ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 3

**ఎక్కడ** : సూళ్లూరుపేట, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## మహిళా రక్షణ-రోడ్డు భద్రత ఏడాదిగా 2020

తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు, పిల్లల రక్షణతో పాటు రోడ్డు భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలంగాణ డీజీపీ మహేందర్ రెడ్డి వెల్లడించారు. జనవరి 3న డీజీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... 2020 సంవత్సరాన్ని మహిళా రక్షణ-రోడ్డు భద్రత సంవత్సరంగా ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రారంభించిన 'ఈచ్ వన్-టీచ్ వన్'కార్యక్రమంలో పోలీసు శాఖ పాల్గొంటుందన్నారు. ఒక్కొక్క పోలీసు యూనిట్ కనీసం తమ పరిధిలోని 20 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : మహిళా రక్షణ-రోడ్డు భద్రత ఏడాదిగా 2020

**ఎప్పుడు** : జనవరి 3

**ఎవరు** : తెలంగాణ డీజీపీ మహేందర్ రెడ్డి

**ఎక్కడ** : తెలంగాణ

**ఎందుకు** : మహిళలు, పిల్లల రక్షణతో పాటు రోడ్డు భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు

## ఏపీ సమగ్రాభివృద్ధిపై బీసీజీ సిఫార్సులు

ఆంధ్రప్రదేశ్ రాజధానితోపాటు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ నియమించిన బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్(బీసీజీ) జనవరి 3న తన నివేదికను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సమర్పించింది. రాష్ట్రంలో మూడు ప్రాంతాల ప్రాధాన్యత, సహజ వనరులు, అభివృద్ధి అవకాశాలను విశ్లేషిస్తూ సమగ్రాభివృద్ధికి కీలక సూచనలు చేసింది. న్యాయ, శాసన, పరిపాలన వ్యవస్థలను వికేంద్రీకరిస్తూ రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. అందుకు ప్రభుత్వానికి రెండు ఆప్షన్లను సూచించింది. అమరావతి నిర్మాణం ఆర్థికంగా లాభదాయకం కాదని, పైగా రాష్ట్రాన్ని మరింత అప్పుల ఊబిలోకి నెట్టేస్తుందని.. అందువల్ల ఆశించిన ప్రయోజనాలు చేకూరవని పేర్కొంది.

**బీసీజీ ఆప్షన్లు ఇవీ..**

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఏపీ రాజధాని, సమగ్రాభివృద్ధిపై నివేదిక అందజేత

**ఎప్పుడు** : జనవరి 3

**ఎవరు** : బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్(బీసీజీ)

## వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పైలట్ ప్రాజెక్టు ప్రారంభం

2,059 వ్యాధులకు చికిత్స అందించేందుకు ఉద్దేశించిన 'వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పైలట్ ప్రాజెక్టు' ప్రారంభమైంది. పశ్చిమగోదావరి

జిల్లా కేంద్రం ఏలూరు ఇండోర్ స్టేడియంలో జనవరి 3న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ... వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అనేది దేశ ఆరోగ్య చరిత్రలోనే ఒక విప్లవం అని, ఈ దిశగా దేశంలోని 28 రాష్ట్రాలకన్నా మిన్నగా మరో అడుగు ముందుకు వేస్తూ.. వైద్యం ఖర్చు రూ.1,000 దాటితే ఈ పథకాన్ని వర్తింప చేస్తామని ప్రకటించారు.

**సీఎం ప్రసంగంలోని ముఖ్యాంశాలు..**

- ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ 1,059 రోగాలకు మాత్రమే పరిమితమైంది. ఇప్పుడు ఆరోగ్యశ్రీ సేవలు 2,059కి పెంచుతూ పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నాం.
- మూడు నెలలపాటు ఈ పైలట్ ప్రాజెక్టు కొనసాగుతుంది. ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని అధిగమించి ఏప్రిల్ నుంచి పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రతి నెలా ఒక్కో జిల్లాకు విస్తరిస్తూ వెళతాం.
- ఇదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన జిల్లాల్లో అదనంగా 200 రోగాలకు చికిత్సను విస్తరిస్తూ 1,259 వ్యాధులకు ఈ పథకం కింద చికిత్స అందిస్తాం.
- ఏటా రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరినీ ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకువస్తున్నాం. ఈ మేరకు కోటి 42 లక్షల కుటుంబాలకు ఆరోగ్యశ్రీ కార్డులు ఇస్తున్నాం.
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 40 వేల నుండి 50 వేల మంది ఆశావర్కర్లను గ్రామ సెక్రటేరియట్ పరిధిలోకి తీసుకువచ్చి వారికి 300 - 350 ఇళ్లను కేటాయిస్తాం. ఈ ఇళ్లకు సంబంధించిన ఆరోగ్య బాధ్యతలు వారి చేతిలో పెడతాం.
- ఇకపై ఆరోగ్యశ్రీలోకి క్యాన్సర్ చికిత్సను కూడా చేరుస్తున్నాం.
- ఆరోగ్యశ్రీ కార్డులపై క్యూ ఆర్ బార్ కోడ్ ఇస్తున్నాం. కార్డు దారునికి సంబంధించిన మొత్తం మెడికల్ రిపోర్టులన్నీ ఆ కార్డులో నమోదయ్యేలా చర్యలు తీసుకున్నాం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పైలట్ ప్రాజెక్టు ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 3

**ఎవరు** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ఎక్కడ** : ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

**ఎందుకు** : 2,059 వ్యాధులకు చికిత్స అందించేందుకు

## ఏపీలో ఆపరేషన్ ముస్కాన్ నిర్వహణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు రెండు రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించారు. జనవరి 4, 5 తేదీల్లో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా 3,636 మందికి పైగా బాలబాలికలను రక్షించారు. రాష్ట్రంలో తప్పిపోయిన పిల్లలను గుర్తించి.. వారిని తల్లిదండ్రుల దగ్గరకు చేర్చేందుకు, అనాథలకు పునరావాసం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పోలీసులతోపాటు మహిళా శిశు సంక్షేమ, కార్మిక, విద్యా, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, క్రీడా శాఖలతోపాటు స్వచ్ఛంద సంస్థలు, శిశు సంరక్షణ కమిటీలు కూడా భాగస్వాములయ్యాయి.

**ఆపరేషన్ ముస్కాన్ అంటే..**

తల్లిదండ్రులు లేక కొందరు, ఇంటి నుంచి పారిపోయి వచ్చినవారు మరికొందరు అనాథల్లా జీవితం గడుపుతుంటారు. ఇలాంటివారిని రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో బహిరంగ ప్రదేశాల్లో గుర్తించడానికి పోలీసు బృందాలు, బాలల స్వచ్ఛంద సంస్థలు చేపట్టే కార్యక్రమాన్నే ఆపరేషన్ ముస్కాన్ అంటారు.

**తెలంగాణలో ఆపరేషన్ స్మైల్**

తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర పోలీస్ శాఖ ఆపరేషన్ స్మైల్' కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. తప్పిపోయిన చిన్నారులను, బాల కార్మికులను గుర్తించి వారిని తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు చేపట్టిన కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆపరేషన్ ముస్కాన్ నిర్వహణ

**ఎప్పుడు** : జనవరి 4, 5

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ పోలీసులు

**ఎక్కడ** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా

**ఎందుకు** : తప్పిపోయిన పిల్లలను గుర్తించి.. వారిని తల్లిదండ్రుల దగ్గరకు చేర్చేందుకు, అనాథలకు పునరావాసం కల్పించేందుకు

STUDY Bizz
Compete exams with StudyBizz

## 2020 ఏడాదిలోనే టీ హబ్ 2 : మంత్రి కేటీఆర్

2020 సంవత్సరంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ టీ హబ్ 2, దేశంలోనే అతిపెద్ద ప్రోటో టైపింగ్ సెంటర్ టీ-వర్క్స్‌ని ప్రారంభించనున్నామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె. తారక రామారావు వెల్లడించారు. హైదరాబాద్‌లో జనవరి 6న జరిగిన టీ హబ్ నాలుగో వార్షికోత్సవ సంబరాల్లో మంత్రి ఈ మేరకు తెలిపారు. టెక్నాలజీ రంగంలో 2020 తెలంగాణకు అత్యంత ప్రాధాన్యం కలిగిన సంవత్సరమని ఆయన పేర్కొన్నారు. ఇన్నోవేషన్ ద్వారా అనేక సవాళ్లకు సమాధానాలు లభిస్తాయని, తెలంగాణ స్టార్టప్ కంపెనీలు ఈ దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## వరంగల్‌లో మహీంద్రా, సైయంట్ సెంటర్లు ప్రారంభం

వరంగల్ అర్బన్ జిల్లా మడికొండలోని ఐటీ సెజ్‌లో ఏర్పాటు చేసిన టెక్ మహీంద్రా, సైయంట్ ఐటీ ఇంక్యుబేషన్ సెంటర్లను తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కె. తారక రామారావు జనవరి 7న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ఈటల రాజేందర్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, సైయంట్ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్‌రెడ్డి, టెక్ మహీంద్రా సీఈవో సీపీ గుర్ నాని పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో కేటీఆర్ మాట్లాడుతూ... 'వరంగల్‌కు తొలుత ఒక్క సైయంట్ కంపెనీ వచ్చింది. ఆ తర్వాత టెక్ మహీంద్రా వచ్చింది. ఒక దాని తర్వాత మరో కంపెనీ వస్తుంది. హైదరాబాద్, వరంగల్ కాదు.. కరీంనగర్, నిజామాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మంతో పాటు దశల వారీగా అన్ని ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐటీ రంగాన్ని విస్తరిస్తాం' అని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టామని, ఇప్పటికే 12 వేల పరిశ్రమలకు అనుమతులిచ్చామని, తద్వారా రూ.1.75 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, 13 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి కల్పించామని వివరించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : టెక్ మహీంద్రా, సైయంట్ ఐటీ ఇంక్యుబేషన్ సెంటర్లు ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 7

**ఎవరు** : తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కె. తారక రామారావు

**ఎక్కడ** : మడికొండలోని ఐటీ సెజ్, వరంగల్ అర్బన్ జిల్లా

Compete exams with StudyBizz

## న్యూజిలాండ్ పార్లమెంటరీ కార్యదర్శితో కేటీఆర్ భేటీ

న్యూజిలాండ్ ఎత్నిక్ ఎఫైర్స్ శాఖ పార్లమెంటరీ కార్యదర్శి ప్రియాంక రాధాక్రిష్ణన్‌తో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కె.తారక రామారావు భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో జనవరి 8న జరిగిన ఈ సమావేశంలో న్యూజిలాండ్, తెలంగాణలో రాజకీయ వ్యవస్థల పనితీరుపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... న్యూజిలాండ్ ప్రభుత్వ, పారిశ్రామిక వర్గాలతో కలసి పనిచేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ టీ హబ్ రెండో దశను ఏర్పాటు చేస్తున్నామని, విదేశీ స్టార్టప్ వ్యవస్థలతో కలసి పనిచేసేందుకు ఉద్దేశించిన 'టీ బ్రిడ్జ'ను బలోపేతం చేస్తామన్నారు.

**మా దేశానికి రండి..:** తెలంగాణ వ్యవసాయ వర్సిటీతో కలసి పనిచేసేందుకు తాము ప్రయత్నిస్తున్నామని ప్రియాంక వెల్లడించారు. తమ దేశంలో తెలంగాణ ఎన్నారైలతో కలసి పనిచేస్తున్నామని, బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్నామని

తెలిపారు. తమ దేశంలో పర్యటించాల్సిందిగా కేటీఆర్‌ను ఆహ్వానించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : న్యూజిలాండ్ పార్లమెంటరీ కార్యదర్శి ప్రియాంక రాధాక్రిష్ణన్‌తో భేటీ

**ఎప్పుడు** : జనవరి 8

**ఎవరు** : తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కె.తారక రామారావు

**ఎక్కడ** : ప్రగతిభవన్, హైదరాబాద్

## ద్వైపాక్షికం

### సీఏఏపై వివరణ ఇచ్చాం : విదేశాంగ శాఖ

పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ), నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్‌షిప్ (ఎన్నార్సీ)లకు సంబంధించి ప్రపంచ దేశాలకు వివరణ ఇచ్చామని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ జనవరి 2న తెలిపారు. సీఏఏ, ఎన్నార్సీ భారత అంతర్గత వ్యవహారమని వివరించామని పేర్కొన్నారు. వివిధ దేశాల్లోని భారతీయ రాయబారులు, ఇతర హై కమిషన్ అధికారులు ఆయా ప్రభుత్వాలకు, అక్కడి మీడియాకు సీఏఏ, ఎన్నార్సీలకు సంబంధించి అవగాహన కల్పించారని వివరించారు. విదేశీ మీడియా ప్రచారం చేస్తున్నట్లు.. ఎన్నార్సీ చట్టం వల్ల భారత రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి ఎలాంటి భంగం కలగబోదని చెప్పామన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : సీఏఏ, ఎన్నార్సీలపై ప్రపంచ దేశాలకు వివరణ ఇచ్చాం

Compete exams with StudyBizz

**ఎప్పుడు** : జనవరి 2

**ఎవరు** : భారత విదేశాంగ శాఖ

### ఆస్ట్రేలియా ప్రధాని భారత పర్యటన వాయిదా

ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మారిసన్ భారత పర్యటన వాయిదా పడింది. ఆస్ట్రేలియాలో చెలరేగిన కార్చిచ్చు నేపథ్యంలో భారత్ పర్యటనను వాయిదా వేస్తున్నట్లు జనవరి 4న మారిసన్ ప్రకటించారు. రానున్న నెలల్లో ఇరు దేశాలకు కుదిరే మరో సమయంలో భేటీ జరుగుందని వెల్లడించారు. 2019, జనవరి 13న నాలుగు రోజుల పర్యటనలో భాగంగా మారిసన్ భారత్‌కు రావాల్సి ఉంది. భారత ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపాల్సి ఉంది. భారత్‌తో భేటీ అనంతరం ఆయన జపాన్ పర్యటనకు కూడా వెళ్లాల్సి ఉండగా, ఆ పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు.

**23 మంది మృతి**

ఆస్ట్రేలియాలో చెలరేగిన కార్చిచ్చు కారణంగా ఇప్పటి వరకూ 23 మంది పౌరులు మృతి చెందారు. దీని నుంచి పౌరులను

కాపాడేందుకు ఆ దేశ ప్రభుత్వం 3 వేల మంది మిలిటరీ రిజర్వ్ బలగాలను రంగంలోకి దించింది. కార్చిచ్చు గురించి ప్రధాని మోదీ జనవరి 3న మారిసన్‌తో మాట్లాడారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆస్ట్రేలియా ప్రధాని భారత పర్యటన వాయిదా

**ఎప్పుడు** : జనవరి 4

**ఎవరు** : స్కాట్ మారిసన్

**ఎందుకు** : ఆస్ట్రేలియాలో చెలరేగిన కార్చిచ్చు నేపథ్యంలో

### వ్యూహాత్మక అంశాలపై ట్రంప్, మోదీ చర్చలు

అమెరికా-భారత్‌ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాలను బలోపేతం చేయడంతో పాటు, ప్రాంతీయ భద్రతా వ్యవహారాలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని మోదీ ఫోన్‌లో చర్చించారు. ఈ విషయాన్ని జనవరి 6న వైట్‌హౌజ్ వెల్లడించింది. భారత్‌తో ద్వైపాక్షిక అంశాలను బలోపేతం చేసేందుకు మరింత కృషి చేస్తానని ట్రంప్ చెప్పినట్లు పేర్కొంది.

ట్రంప్-మోదీల ఫోన్ కాల్‌పై ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ) కూడా స్పందించింది. అమెరికా-భారత్ మైత్రి బలపడటమేగాక, ఇరుదేశాల ప్రయోజనాల దృష్ట్యా కలసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మోదీ పేర్కొన్నారని తెలిపింది. వీరిరువురి ఫోన్ కాల్‌కు ముందు భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియోతో జనవరి 5న ఫోన్‌లో మాట్లాడారు.

STUDY BIZZ
Compete exams with StudyBizz

### శాంతికి భారత్ కృషి చేయాలి : ఇరాన్

ఇరాన్-అమెరికాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ తీసుకునే ఎలాంటి శాంతి చర్యలనైనా ఇరాన్ స్వాగతిస్తుందని భారత్‌లో ఆ దేశ రాయబారి అలీ చెగెనీ పేర్కొన్నారు. ఇరాన్-అమెరికాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగబోవని ఆశిస్తున్నానని వ్యాఖ్యానించారు. సులేమానీకి నివాళులర్పించేందుకు ఇరాన్ ఎంబసీలో జనవరి 9న ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో చెగెనీ ఈ మేరకు మాట్లాడారు.

**ఇరాక్ వెళ్లకండి : భారత్**

పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఇరాక్ వెళ్లాలనుకునే పర్యాటకులకు భారత్ జనవరి 9న పర్యాటక సూచన జారీ చేసింది. 'అంతగా అవసరం లేని ప్రయాణమైతే రద్దు చేసుకోండి' అని ఇరాక్ వెళ్లే భారత ప్రయాణీకులకు భారత విదేశాంగ శాఖ సూచించింది. ఇరాక్‌లోని భారతీయులు సైతం జాగ్రత్తగా ఉండాలని, అనవసర ప్రయాణాలు అస్సలు చేయవద్దని సూచించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : శాంతికి భారత్ కృషి చేయాలి

**ఎప్పుడు** : జనవరి 8

**ఎవరు** : భారత్‌లో ఇరాన్ రాయబారి అలీ చెగెనీ

**ఎందుకు** : ఇరాన్-అమెరికాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో

## ఆర్థికం

### ఆస్తుల వేలానికి ఈ-బిక్రయ్ పోర్టల్ ప్రారంభం

ప్రభుత్వరంగ బ్యాంకులు స్వాధీనం చేసుకున్న ఆస్తుల విక్రయానికి వీలుగా అభివృద్ధి చేసిన ఏకీకృత పోర్టల్ 'ఈ-బిక్రయ్'ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జనవరి 2న ప్రారంభించారు. గడిచిన మూడు ఆర్థిక సంవత్సరాల్లో పీఎస్‌బీలు రూ.2.3 లక్షల కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నాయి. వీటిని మరింత పారదర్శకంగా వేలం వేసి, అదనపు విలువను పొందేందుకు వీలుగా ఈ-బిక్రయ్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేసింది. అన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల ఈ-ఆక్షన్ పోర్టళ్లకు ఇది అనుసంధానంగా వ్యవహరిస్తుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఈ-బిక్రయ్ పోర్టల్ ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 2

**ఎవరు** : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ఎందుకు** : ప్రభుత్వరంగ బ్యాంకులు స్వాధీనం చేసుకున్న ఆస్తుల విక్రయానికి వీలుగా

### జీడీపీ వృద్ధి 5 శాతం లోపే : ఎన్ఎస్ఓ

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2019-20లో భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 5 శాతం దిగువనే నమోదవుతుందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) అంచనా వేసింది. ఈ మేరకు జనవరి 7న జాతీయ ఆదాయ తొలి ముందస్తు అంచనాలను వెలువరించింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతంగా నమోదైంది. జీడీపీ వృద్ధిరేటు 5 శాతం దిగువకు పడిపోతే అది 11 సంవత్సరాల కనిష్టస్థాయి అవుతుంది.

**తలసరి ఆదాయ వృద్ధి 6.8 శాతం**

భారత్ నెలవారీ తలసరి ఆదాయం 2019-20లో 6.8 శాతం పెరిగి రూ.11,254కు చేరుతున్నట్లు గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ అంచనావేసింది. 2018-19లో తలసరి ఆదాయం రూ.10,534గా ఉంది. వార్షికంగా చూస్తే, తలసరి

ఆదాయం 6.8 శాతం వృద్ధితో రూ. 1,26,406 నుంచి రూ.1,35,050కి పెరుగుతుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2019-20లో భారత జీడీపీ వృద్ధి 5 శాతం లోపే

**ఎప్పుడు** : జనవరి 7

**ఎవరు** : జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ)

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### చిత్రదుర్గ జిల్లాలో గగన్‌యాన్ శిక్షణ కేంద్రం

కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా చెళ్లెకెరెలో గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం అదనపు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) జనవరి 6న తెలిపింది. 'హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్'గా పిలిచే ఈ కేంద్రం నుంచి గగన్‌యాన్‌కు సంబంధించిన కార్యక్రమాలతోపాటు వ్యోమగాములకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. గగన్‌యాన్ ద్వారా 2022 నాటికి ముగ్గురు భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నారు.

భారత్ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే 2022 నాటికి లేదా అంతకంటే ముందే సొంత సాంకేతిక పరిజ్ఞానంతో భారతీయుడిని అంతరిక్షంలోకి పంపుతామని 2018, ఆగస్టు 15న ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే.

**గగన్‌యాన్- ముఖ్యాంశాలు**

- నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఇస్రో ఈ ప్రయోగం చేపట్టనుంది.
- ప్రయోగంలో సాంకేతిక సాయం కోసం రష్యా, ఫ్రాన్స్ లతో భారత్ ఒప్పందాలు కుదుర్చుకుంది.
- సంస్కృత పదం వ్యోమ్(అంటే అంతరిక్షం అని అర్థం) ఆధారంగా అంతరిక్షంలోకి వెళ్లే భారతీయులను 'వ్యోమ్‌నాట్స్' అని వ్యవహరిస్తారు.
- జీఎస్ఎల్వీ మార్క్-3 రాకెట్ ద్వారా గగన్‌యాన్ ప్రయోగం చేపట్టనున్నారు.
- ఈ ప్రయోగం విజయవంతమైతే అమెరికా, రష్యా, చైనాల తర్వాత సొంత పరిజ్ఞానంతో అంతరిక్షంలోకి మానవుడిని విజయవంతంగా పంపిన నాలుగో దేశంగా భారత్ నిలవనుంది.
- ఈ ప్రాజెక్టు కోసం రూ.10,000 కోట్ల బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : గన్‌యాన్ ప్రాజెక్టు కోసం అదనపు శిక్షణ కేంద్రం ఏర్పాటు

**ఎప్పుడు** : జనవరి 6

StudyBizz Competitive Exams with StudyBizz

**ఎవరు** : కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా చెళ్లకెరెలో

**ఎక్కడ** : చెళ్లకెరె, చిత్రదుర్గ జిల్లా, కర్ణాటక

**ఎందుకు** : గగన్‌యాన్‌కు సంబంధించిన కార్యక్రమాల నిర్వహణ కోసం

### డీఎఫ్ఆర్ఎల్‌లో వ్యోమగాముల ఆహారం తయారు

ఇస్రో 2020 ఏడాది ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న గగన్‌యాన్ ప్రయోగంలో అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాముల కోసం మైసూరుకు చెందిన డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ ల్యాబొరేటరీ (డీఎఫ్ఆర్ఎల్) పలు రకాల ఆహార పదార్థాలను సిద్ధం చేయనుంది. ఇస్రో, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వంటకాలు తయారు చేయనుంది. ఇడ్లీ సాంబార్, ఎగ్ రోల్స్, వెజ్ రోల్స్, వెజ్ పులావ్‌తో పాటు మాంసాహారాన్ని వండిపెట్టనుంది. 32 ఆహార పదార్థాల జాబితాను ఇస్రోకు పంపించింది. ఈ ఆహారాలు కొన్ని నెలల పాటు పాడవకుండా, తాజాగా, పోషకాలతో ఉంటాయని డీఎఫ్ఆర్ఎల్ తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత వ్యోమగాముల కోసం ఆహారం తయారు

**ఎప్పుడు** : జనవరి 7

**ఎవరు** : డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ ల్యాబొరేటరీ (డీఎఫ్ఆర్ఎల్)

STUDY Bizz
Compete exams with StudyBizz

## అవార్డులు

### తెలంగాణ విద్యార్థిని అంజలికి ఇన్ఫోసిస్ అవార్డు

తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని దారావత్ అంజలి ప్రఖ్యాత 'ఇన్ఫోసిస్ ఫౌండేషన్-ఇస్కా ట్రావెల్ అవార్డు' లభించింది. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ వార్షిక సమావేశం సందర్భంగా జనవరి 4న బెంగళూరులో జరిగిన కార్యక్రమంలో అంజలికి ఇజ్రాయెల్ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి అవార్డు గ్రహీత ప్రొఫెసర్ ఆదా ఈజునాథ్, ఇస్కా అధికారులు ఈ అవార్డును అందజేశారు. కార్యక్రమానికి ప్రముఖ శాస్త్రవేత్త భారతరత్న అవార్డు గ్రహీత సీఎస్.రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ద్వారా ఏటా 10 మంది విద్యార్థులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్-ఇస్కా ట్రావెల్ అవార్డును అందజేస్తారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఇన్ఫోసిస్ ఫౌండేషన్-ఇస్కా ట్రావెల్ అవార్డు విజేత

**ఎప్పుడు** : జనవరి 4

**ఎవరు** : తెలంగాణ విద్యార్థిని దారావత్ అంజలి

**ఎక్కడ** : బెంగళూరు, కర్ణాటక

## క్రీడలు

### హాకీకి సునీతా లక్రా వీడ్కోలు

భారత మహిళల హాకీ జట్టు మాజీ కెప్టెన్, డిఫెండర్ సునీతా లక్రా(28) ఆటకు వీడ్కోలు పలికింది. కొంతకాలంగా మోకాలి నొప్పితో బాధపడుతున్న ఆమె జనవరి 2న ఈ నిర్ణయాన్ని వెల్లడించింది. గాయం తగ్గాక తిరిగి దేశవాళీ టోర్నీల్లో ఆడనున్నట్లు పేర్కొంది. దీంతో టోక్యోకు వెళ్లే ఒలింపిక్ జట్టుకు లక్రా దూరం కానుంది. 2008లో జాతీయ జట్టులో ప్రవేశించిన లక్రా ఇప్పటివరకూ 139 మ్యాచ్‌లు ఆడింది. 2018లో ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో రన్నరప్‌గా నిలిచిన భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించింది. ఒలింపిక్స్‌లో కూడా భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన లక్రా 2014 ఆసియా గేమ్స్‌లో కాంస్య పతకం సాధించిన జట్టులో సభ్యురాలుగా ఉంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : హాకీకి వీడ్కోలు

**ఎప్పుడు** : జనవరి 2

**ఎవరు** : సునీతా లక్రా

**ఎందుకు** : మోకాలి నొప్పి కారణంగా

STUDY Bizz
Compete exams with StudyBizz

### టీటీ ర్యాంకింగ్స్ లో మానవ్ ఠక్కర్‌కు అగ్రస్థానం

అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య (ఐటీటీఎఫ్) జనవరి 3న విడుదల చేసిన 'అండర్-21 పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్'లో భారత మానవ్ ఠక్కర్ అగ్రస్థానంలో నిలిచాడు. 2019, డిసెంబర్‌లో జరిగిన నార్త్ అమెరికా ఓపెన్ టోర్నీలో మానవ్ విజేతగా నిలిచాడు. దాంతో తాజా ర్యాంకింగ్‌సలో మానవ్ తొమ్మిది స్థానాలు ఎగబాకి టాప్ ర్యాంక్‌ను అధిరోహించాడు. గతంలో భారత్ తరఫున అండర్-21 విభాగంలో హర్మీత్ దేశాయ్, సత్యన్, సౌమ్యజిత్ ఘోష్ ప్రపంచ నంబర్‌వన్‌గా నిలిచారు.

### రోహిత్ శర్మ పేరుతో క్రికెట్ స్టేడియం

భారత స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ పేరుతో క్రికెట్ స్టేడియం నిర్మితం కానుంది.

రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హ గ్రామ పంచాయతీలోని శ్రీ రామచంద్ర మిషన్ ఆశ్రమంలో ఈ స్టేడియానికి జనవరి 3న శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రోహిత్ శర్మ, అతడి భార్య రితిక పాల్గొన్నారు. దేశానికి ఉత్తమ క్రీడాకారులను అందించే లక్ష్యంతో స్టేడియం, శిక్షణ కేంద్రం నిర్మించబోతున్నట్లు మిషన్ మార్గదర్శకుడు కమలేష్ పటేల్ తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఐటీటీఎఫ్ టేబుల్ టెన్నిస్ అండర్-21 పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్ లో అగ్రస్థానం

**ఎప్పుడు** : జనవరి 3

**ఎవరు** : మానవ్ ఠక్కర్

## అంతర్జాతీయ క్రికెట్‌కు ఇర్ఫాన్ పఠాన్ వీడ్కోలు

అంతర్జాతీయ క్రికెట్‌కు భారత ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్ వీడ్కోలు పలికాడు. క్రికెట్లోని అన్ని రకాల ఫార్మాట్‌ల నుంచి తప్పుకుంటున్నట్లు జనవరి 4న ఇర్ఫాన్ ప్రకటించాడు. మేటి ఆల్‌రౌండర్‌గా పేరుతెచ్చుకున్న 35 ఏళ్ల పఠాన్ 2003లో ఆస్ట్రేలియాపై అడిలైడ్ టెస్టులో అరంగేట్రం చేశాడు. 2012లో తన కెరీర్‌లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన ఇర్ఫాన్... 2019 ఏడాది సయ్యద్ ముస్తాక్ అలీ టి20 క్రికెట్ టోర్నీలో జమ్మూకశ్మీర్ తరఫున చివరిసారిగా దేశవాళీ మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన తొలి టి20 వరల్డ్ కప్‌లో భారత్ విశ్వవిజేతగా అవతరించడంలో కీలకపాత్ర పోషించాడు. ప్రస్తుతం ఇర్ఫాన్ క్రికెట్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నాడు.

**ఇర్ఫాన్ పఠాన్ కెరీర్ గణాంకాలు**

| **వివరాలు** | **టెస్టులు** | **వన్డేలు** | **టి20లు** |
|---|---|---|---|
| ఆడిన మ్యాచ్‌లు | 29 | 120 | 24 |
| చేసిన పరుగులు | 1105 | 1544 | 172 |
| బ్యాటింగ్ సగటు | 31.57 | 23.39 | 24.57 |
| బౌలింగ్ ఎకానమీ | 3.28 | 5.26 | 8.02 |

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు

**ఎప్పుడు** : జనవరి 4

**ఎవరు** : ఇర్ఫాన్ పఠాన్

Compete exams with StudyBizz

## మగేశ్ చంద్రన్‌కు హేస్టింగ్స చెస్ టైటిల్

ఇంగ్లండ్‌లోని హేస్టింగ్స వేదికగా 95వ 'హేస్టింగ్స ఇంటర్నేషనల్ చెస్' టోర్నీలో తమిళనాడుకు చెందిన గ్రాండ్ మాస్టర్ మగేశ్ చంద్రన్ టైటిల్ గెలుచుకున్నాడు. నిర్ణీత తొమ్మిది రౌండ్లు ముగిసే సరికి మగేశ్ 7.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. రొమైన్ ఎడ్వర్డ్(ఫ్రాన్స్) 7 పాయింట్లతో రెండో స్థానంలో నిలవగా, 6.5 పాయింట్లు సాధించిన మరో నలుగురు క్రీడాకారులు మూడో స్థానం పంచుకున్నారు. ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న మగేశ్ టోర్నీలో అజేయంగా నిలిచాడు. మొత్తం తొమ్మిది రౌండ్లలో 6 గెలిచి, 3 డ్రా చేసుకున్నాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 95వ హేస్టింగ్స ఇంటర్నేషనల్ చెస్ టోర్నీ టైటిల్ విజేత

**ఎప్పుడు** : జనవరి 6

**ఎవరు** : మగేశ్ చంద్రన్

**ఎక్కడ** : హేస్టింగ్స, ఇంగ్లండ్

## టోక్యో ఒలింపిక్స్‌కు హార్స్ రైడర్ మీర్జా అర్హత

2020 టోక్యో ఒలింపిక్స్ ఈక్వెస్ట్రియన్ (అశ్విక క్రీడలు) ఈవెంట్‌లో భారత హార్స్ రైడర్ ఫౌద్ మీర్జా అర్హత సాధించాడు. ఈక్వెస్ట్రియన్ స్పోర్ట్స ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ప్రకటించిన ర్యాంకింగ్స ప్రకారం ఫౌద్ మీర్జా టోక్యో ఒలింపిక్స్‌కు అధికారికంగా బెర్త్ ఖాయం చేసుకున్నాడు. టోక్యో ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ కోసం 2019 జనవరి 1 నుంచి 2019 డిసెంబర్ 31 మధ్య కాలంలో కనబరిచిన ప్రదర్శనను లెక్కలోకి తీసుకున్నారు.

ఫౌద్ మీర్జాకంటే ముందు భారత్ నుంచి కేవలం ఇద్దరు మాత్రమే ఒలింపిక్స్ ఈక్వెస్ట్రియన్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. 2000 సిడ్నీ ఒలింపిక్స్‌లో ఇంతియాజ్ అనీస్... 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో ఐజే లాంబా భారత్ తరఫున ఈక్వెస్ట్రియన్ ఈవెంట్‌లో బరిలోకి దిగారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020 టోక్యో ఒలింపిక్స్‌లో ఈక్వెస్ట్రియన్ ఈవెంట్‌కు అర్హత

**ఎప్పుడు** : జనవరి 7

**ఎవరు** : ఫౌద్ మీర్జా

## వెయిట్‌లిఫ్టర్ సరబ్‌జిత్‌పై నాలుగేళ్ల నిషేధం

భారత మహిళా వెయిట్‌లిఫ్టర్ సరబ్‌జిత్ కౌర్ (71 కేజీలు)పై జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) నాలుగేళ్ల నిషేధం

విధించింది. ఆమె నిషిద్ధ ఉత్ప్రేరకాలు తీసుకున్నట్లు పరీక్షల్లో తేలడంతో జనవరి 8న ఈ నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నంలో జరిగిన మహిళల సీనియర్ జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ సందర్భంగా ఆమె నుంచి రక్తమూత్ర నమూనాల్ని సేకరించి పరీక్షించారు. ఇందులో నిషేధిత ఉత్ప్రేరకాలను సరబ్‌జిత్ తీసుకున్నట్లు తేలింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత మహిళా వెయిట్‌లిఫ్టర్ సరబ్‌జిత్ కౌర్ నాలుగేళ్ల నిషేధం

**ఎప్పుడు** : జనవరి 8

**ఎవరు** : జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా)

**ఎందుకు** : నిషిద్ధ ఉత్ప్రేరకాలు తీసుకున్నందున

## వార్తల్లో వ్యక్తులు

### ఏపీ దిశ చట్టం స్పెషల్ ఆఫీసర్లుగా శుక్లా, దీపిక

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల రక్షణ కోసం ప్రవేశపెట్టిన ఏపీ దిశ చట్టం-2019 అమలు కోసం ఇద్దరు ప్రత్యేక అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని జనవరి 2న ఉత్తర్వులు జారీ చేశారు. ఐఏఎస్ విభాగంలో ప్రస్తుతం మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరక్టరుగా ఉన్న కృతికా శుక్లాను దిశ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. అలాగే ఐపీఎస్ విభాగంలో కర్నూలు ఏఎస్పీగా ఉన్న ఎం.దీపికను గుంటూరు సీఐడీ విభాగంలో ఏడీజీగా బదిలీ చేసి దిశ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు.

**అమలుకు రూ.87 కోట్లు కేటాయింపు**

దిశ చట్టం అమలు కోసం రూ.87 కోట్లు కేటాయిస్తూ జనవరి 1న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళలు, బాలలపై జరిగే క్రూరమైన లైంగిక నేరాల సత్వర విచారణకు వీలుగా ప్రతి జిల్లాలోనూ ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు, మహిళా పోలీసుస్టేషన్ల ఉన్నతీకరణ, ఫోరెన్సిక్ ప్రయోగశాలల బలోపేతం, దిశ కాల్‌సెంటర్, దిశ యాప్‌ల కోసం ఈ నిధులు మంజూరు చేసింది. అందులో రూ.23.52 కోట్లతో మంగళగిరిలో ఉన్న రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ ప్రయోగశాల, విశాఖపట్నం, తిరుపతిలో ఉన్న ప్రాంతీయ ఫోరెన్సిక్ ప్రయోగశాలల్లో డీఎన్ఏ, సైబర్ విభాగాలను ఏర్పాటు చేస్తారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఏపీ దిశ చట్టం-2019 స్పెషల్ ఆఫీసర్లుగా నియామకం

**ఎప్పుడు** : జనవరి 2

**ఎవరు** : కృతికా శుక్లా, ఎం.దీపిక

**ఎందుకు** : దిశ చట్టం అమలు కోసం

Compete exams with StudyBizz

## ఎన్ఎంసీ తొలి ఛైర్మన్‌గా డాక్టర్ సురేశ్ చంద్ర శర్మ

నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) తొలి ఛైర్మన్‌గా ఢిల్లీ ఎయిమ్స్(ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో చెవి, ముక్కు, గొంతు(ఈఎన్‌టీ) విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ సురేశ్ చంద్ర శర్మ నియమితులయ్యారు. ఈ మేరకు జనవరి 2న కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. శర్మ మూడేళ్ల పాటు కానీ లేదా తనకు 70 ఏళ్ల వయసు వచ్చేవరకు కానీ ఆ పదవిలో ఉంటారు. ఎన్ఎంసీకి ఒక ఛైర్ పర్సన్, 10 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు ఉంటారు.

వైద్య విద్య నియంత్రణ సంస్థ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎంసీఐ) స్థానంలో ఎన్ఎంసీను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అవినీతి ఆరోపణలు రావడంతో 2018లో ఎంసీఐని రద్దు చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) తొలి ఛైర్మన్‌గా నియామకం

**ఎప్పుడు** : జనవరి 2

**ఎవరు** : డాక్టర్ సురేశ్ చంద్ర శర్మ

## తైవాన్ సైన్యాధ్యక్షుడు షెన్ యి దుర్మరణం

తైవాన్‌లో జరిగిన సైనిక హెలికాప్టర్ ప్రమాదం కారణంగా తైవాన్ సైన్యాధ్యక్షుడు షెన్ యి-మింగ్(62)తో సహా మరో ఎనిమిది మంది సైనికాధికారులు దుర్మరణం పాలయ్యారు. మరో ఐదు మంది గాయాల పాలయ్యారు. తైవాన్‌కు ఈశాన్య ప్రాంతంలోని సైనికులను స్వయంగా కలసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు జనవరి 1న సైన్యాధ్యక్షుడితో పాటు మరో 12 మంది అధికారులు హెలికాప్టర్‌లో బయలుదేరారు. ఈ క్రమంలో రాజధాని తైపీకి సమీపంలోని కొండల్లో హెలికాప్టర్ అదృశ్యమైంది. దీంతో గాలింపు చర్యలు చేపట్టగా హెలికాప్టర్ కూలిన ప్రదేశాన్ని జనవరి 2న గుర్తించారు. ఈ ప్రమాదంలో ఐదుగురు గాయాలతో బయటడినట్లు ఆ దేశ రక్షణ శాఖ వెల్లడించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : తైవాన్ సైన్యాధ్యక్షుడు మృతి

**ఎప్పుడు** : జనవరి 1

**ఎవరు** : షెన్ యి-మింగ్(62)

**ఎక్కడ** : తైపీకి

Study Bizz
Compete exams with Study Bizz

## ఆంధ్రప్రదేశ్ ఏసీబీ డీజీగా సీతారామాంజనేయులు

ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) డైరెక్టర్ జనరల్(డీజీ)గా పి.సీతారామాంజనేయులు నియమితులయ్యారు. అలాగే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) సెక్రటరీ, రవాణా శాఖ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతల్లో ఆయన కొనసాగనున్నారు. ఈ మేరకు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని జనవరి 4న ఉత్తర్వులు జారీ చేశారు. సీతారామాంజనేయులు ప్రస్తుతం రవాణాశాఖ కమిషనర్‌గా ఉన్నారు. కాగా, ఇప్పటివరకు ఏసీబీ డీజీగా ఉన్న కుమార్ విశ్వజిత్‌ను డీజీపీకి రిపోర్టు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) డైరెక్టర్ జనరల్(డీజీ)గా నియామకం

**ఎప్పుడు** : జనవరి 4

**ఎవరు** : పి.సీతారామాంజనేయులు

STUDY Bizz
Compete exams with StudyBizz

# కరెంట్ అఫైర్స్ (జనవరి 10 - 16, 2020)

## అంతర్జాతీయం

### బ్రెగ్జిట్‌కు బ్రిటన్ పార్లమెంటు ఆమోదం

యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ విడిపోయే బ్రెగ్జిట్ ఒపప్పందానికి బ్రిటన్ పార్లమెంటు ఆమోదం తెలిపింది. హౌజ్ ఆఫ్ కామన్స్ లో జనవరి 9న జరిగిన ఓటింగ్‌లో బ్రెగ్జిట్ బిల్లుకు అనుకూలంగా 330 ఓట్లు, వ్యతిరేకంగా 231 ఓట్లు వచ్చాయి. దీంతో 2020 జనవరి 31న ఈయూ నుంచి బ్రిటన్ విడిపోయేందుకు అవకాశం కలిగింది. ఈయూ నుంచి వేరుపడ్తున్న తొలి దేశంగా బ్రిటన్ నిలవనుంది. ఇక బ్రెగ్జిట్ బిల్లు హౌజ్ ఆఫ్ లార్డ్స్, యూరోపియన్ పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంది. అయితే, అది లాంఛనమేనని భావిస్తున్నారు.

**వాదోపవాదాలు..**

బ్రెగ్జిట్‌పై తొలి నుంచి వాదోపవాదాలు కొనసాగాయి. ఈయూ నుంచి విడిపోతే బ్రిటన్ సామాన్య దేశంగా మిగిలిపోతుందని, వాణిజ్యపరంగా నష్టపోతుందని పలువురు వాదించగా.. బ్రెగ్జిట్‌తో బ్రిటన్‌కు లాభమేనని, గతవైభవం సాధించేందుకు ఇదే మార్గమని మరి కొందరు వాదించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ విడిపోయే బ్రెగ్జిట్ ఒపప్పందానికి ఆమోదం

**ఎప్పుడు** : జనవరి 9

**ఎవరు** : బ్రిటన్ పార్లమెంటు

### విమానాన్ని పొరపాటున కూల్చేశాం : ఇరాన్

ఉక్రెయిన్ విమానాన్ని తాము పొరపాటున కూల్చేశామని ఇరాన్ తెలిపింది. మానవ తప్పిదం కారణంగా పేలిన క్షిపణులు బోయింగ్ 737ను ఢీకొన్నాయని, ఫలితంగా అది కుప్పకూలిపోయి 176 మంది మరణాలకు కారణమైందని ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ జనవరి 11న ప్రకటించారు. ఈ సంఘటన క్షమించరాని తప్పిదం అని అంగీకరించారు. తాము జరిపిన సైనిక విచారణలో తప్పిదం విషయం తెలిసిందని చెప్పారు. ఇరాన్ ఒప్పుకోలుపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో స్పందిస్తూ.. బాధితులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేయగా.. ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ బాధ్యులను శిక్షించాలని, మృతుల కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని కోరారు.

2020, జనవరి 8న టెహ్రాన్‌లోని ఎయిర్‌పోర్ట్ నుంచి ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు బయలుదేరిన ఉక్రెయిన్ ప్రయాణికుల విమానం టేకాఫ్ తీసుకున్న రెండు నిమిషాల్లో కూలడం, అందులోని 176 మంది మరణించడం తెల్సిందే. అయితే ఈ ప్రమాదానికి

తమకు సంబంధం లేదని ఇరాన్ ఇన్నిరోజులూ చెప్పింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఉక్రెయిన్ విమానాన్ని తాము పొరపాటున కూల్చేశాం

**ఎప్పుడు** : జనవరి 11

**ఎవరు** : ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ

## ఖతార్ ఎమిర్‌తో ఇరాన్ అధ్యక్షుడు భేటీ

ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానితో ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ భేటీ అయ్యారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో జనవరి 13 జరిగిన ఈ సమావేశంలో ప్రాంతీయంగా నెలకొన్న సంక్షోభం, ఉద్రిక్తతల గురించి ఇరువురు నేతలు చర్చించారు. అమెరికాతో ఉద్రిక్తతలు తగ్గాలనే తాము కోరుకుంటున్నామని రౌహానీ ప్రకటించారు. అయితే, అగ్రరాజ్యంతో చర్చలు మాత్రం అమెరికా విధించిన ఆర్థిక ఆంక్షలను ఎత్తివేసిన తరువాతేనని స్పష్టం చేశారు. 'ఉద్రిక్తతలు తగ్గేందుకు, చర్చలు జరిగేందుకు అంతా కృషి చేయాలి. అదొక్కటే ఈ సంక్షోభానికి పరిష్కారం' అని ఖతార్ ఎమిర్ వ్యాఖ్యానించారు. ఖతార్ అమెరికాకు, ఇరాన్‌కు నమ్మకమైన మిత్రదేశం. ఈ ప్రాంతంలో అమెరికా అతి పెద్ద మిలటరీ బేస్ ఖతార్‌లోనే ఉంది.

**అమెరికా స్థావరంపై ఇరాన్ దాడి**

ఇరాక్‌లోని అమెరికా సైనికులున్న స్థావరం లక్ష్యంగా ఇరాన్ మళ్లీ దాడికి దిగింది. బాగ్దాద్‌కు 80 కి.మీ.ల దూరంలోని అల్ బలాద్ వైమానిక దళ స్థావరంపై జనవరి 13న 8 'కాట్యూషా' తరహా రాకెట్లను ప్రయోగించింది. ఈ దాడిలో ఇరాక్ సైన్యానికి చెందిన ఇద్దరు అధికారులు, ఇద్దరు ఎయిర్‌మెన్ గాయపడ్డారు. అల్ బలాద్ ఇరాక్ ఎఫ్ 16 యుద్ధ విమానాల ప్రధాన కేంద్రం. ఇక్కడ అమెరికా వైమానిక దళానికి చెందిన చిన్న బృందం, కొందరు అమెరికా కాంట్రాక్టర్లు ఉన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానితో భేటీ

**ఎప్పుడు** : జనవరి 13

**ఎవరు** : ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ

**ఎక్కడ** : టెహ్రాన్, ఇరాన్

**ఎందుకు** : ప్రాంతీయంగా నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో

# జాతీయం

## రాజకీయం-దనబలం సదస్సు ప్రారంభం

హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) ప్రాంగణంలో 'రాజకీయాల్లో ధనబలం'(మనీ పవర్ ఇన్ పాలిటిక్స్)అంశంపై ఏర్పాటు చేసిన రెండ్రోజుల సదస్సును ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు జనవరి 9న ప్రారంభించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రీఫార్మ్స్, ఐఎస్‌బీల ఆధ్వర్యంలో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. సదస్సులో వెంకయ్య మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా పంచాయతీ నుంచి లోక్‌సభ వరకు ఒక వారం వ్యవధిలో ఎన్నికలు నిర్వహించేలా చూస్తే మంచిదని అభిప్రాయపడ్డారు. ఏడాదంతా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు ఉండటంతో వీటిపైనే పార్టీలు దృష్టి పెట్టడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోందన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రాజకీయాల్లో ధనబలం అంశంపై సదస్సు ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 9

**ఎవరు** : ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**ఎక్కడ** : ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ), హైదరాబాద్

**ఇంటర్నెట్ ప్రాథమిక హక్కు : సుప్రీంకోర్టు**

రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ఇంటర్నెట్ ప్రజల ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు తెలిపింది. వాక్ స్వాతంత్ర్యం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, ఈ-బిజినెస్ నిర్వహించడం ఇటీవల కాలంలో ఇంటర్నెట్ ద్వారా ఎక్కువగా జరుగుతోందని, ఆ సేవల్ని నిరవధికంగా నిలిపివేయకూడదని స్పష్టం చేసింది.

Compete exams with StudyBizz

జమ్మూకశ్మీర్ స్వయంప్రతిపత్తిని రద్దు చేసిన తర్వాత ఇంటర్నెట్ తదితరాలపై విధించిన ఆంక్షలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది.

'జమ్మూకశ్మీర్-ఇంటర్నెట్' పిటిషన్లను విచారించిన జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం జనవరి 10న తీర్పు వెలువరించింది. కశ్మీర్‌లో ఇంటర్నెట్‌పై విధించిన ఆంక్షల్ని వారంలోగా సమీక్షించాలని కశ్మీర్ పాలనా యంత్రాంగాన్ని ఆదేశించింది. అత్యవసర సేవలైన ఆసుపత్రులు, విద్యాసంస్థలతో పాటుగా ప్రభుత్వ వెబ్‌సైట్లు, ఈ బ్యాంకింగ్ రంగంలో ఇంటర్నెట్‌ను తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశించింది.

**ఆర్టికల్ 19(1)**

భావప్రకటనా స్వేచ్ఛ, ఏదైనా వృత్తిని చేపట్టే స్వేచ్ఛ, ఇంటర్నెట్ ఆధారంగా జరిగే వ్యాపార లావాదేవీలన్నింటికీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1), ఆర్టికల్ 19(1)(జీ) రక్షణ కల్పిస్తోందని జస్టిస్ ఎన్వీ రమణ తన 130 పేజీల తీర్పులో పేర్కొన్నారు.

**పౌరసత్వ సవరణ చట్టం 2019 అమలు**

పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్‌ల్లో మతపరమైన వేధింపులు ఎదుర్కొని భారత్‌కు వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం

కల్పించే 'పౌరసత్వ సవరణ చట్టం-2019 2020, జనవరి 10న అమల్లోకి వచ్చింది. ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వ ప్రకటించింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్‌ల్లో మత వివక్ష ఎదుర్కొని భారత్‌కు శరణార్థులుగా వచ్చిన హిందూ, సిఖ్, జైన్, పార్శీ, క్రిస్టియన్, బౌద్ధ మతస్తులకు భారత పౌరసత్వం కల్పించేందుకు ఈ చట్టాన్ని రూపొందించారు.

**దేశవ్యాప్తంగా ఆందోళనలు**

పౌరసత్వ సవరణ బిల్లు-2019కు 2019, డిసెంబర్ 12న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోద ముద్ర వేశారు. దాంతో ఈ బిల్లు పౌరసత్వ (సవరణ) చట్టంగా మారింది. అయితే, ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఉద్యమం కొనసాగుతోంది. మత ప్రాతిపదికన పౌరసత్వాన్ని కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని, ఈ చట్టంలో ముస్లింల పట్ల వివక్ష ఉందని పేర్కొంటూ ఆందోళనలు జరుగుతున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : పౌరసత్వ సవరణ చట్టం 2019 అమలు

**ఎప్పుడు** : జనవరి 10

**ఎవరు** : కేంద్రప్రభుత్వ

**ఎందుకు** : పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్‌ల్లో మతపరమైన వేధింపులు ఎదుర్కొని భారత్‌కు వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం కల్పించేందుకు

STUDY Bizz
Compete exams with StudyBizz

**హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్‌లో భారత్‌కు 84వ స్థానం**

హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ సంస్థ జనవరి 7న విడుదల చేసిన 'హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్(హెచ్‌పీఐ)-2020'లో భారత పాస్‌పోర్టుకు 84వ స్థానం లభించింది. భారత్ 58 స్కోరుతో మౌరిటానియా, తజకిస్థాన్ దేశాలతో 84వ ర్యాంకును పంచుకుంది. భారత పాస్‌పోర్ట్‌తో ముందస్తు వీసా లేకుండా 58 దేశాల్లో పర్యటించొచ్చని ఈ స్కోరు సూచిస్తుంది.

హెచ్‌పీఐ-2020లో జపాన్ మొదటి స్థానంలో నిలిచింది. ఆ దేశ పాస్‌పోర్టుతో ఏకంగా 191 దేశాల్లో వీసా లేకుండానే పర్యటించొచ్చు. ఈ జాబితాలో సింగపూర్ (190 దేశాల్లో పర్యటించే వీలు).. జర్మనీ, దక్షిణ కొరియా (189), ఫిన్లాండ్, ఇటలీ (188), డెన్మార్క్, లగ్జెంబర్గ్, స్పెయిన్ (187) టాప్-5లో నిలిచాయి. అఫ్గానిస్థాన్ పాస్‌పోర్టు చిట్టచివరి స్థానంలో ఉంది. ఇక అమెరికా, బ్రిటన్ ఎనిమిదో ర్యాంకు దక్కించుకున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్‌లో భారత్‌కు 84వ స్థానం

**ఎప్పుడు** : జనవరి **7**

**ఎవరు** : హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ సంస్థ

**ఎక్కడ** : ప్రపంచంలో

## వాయుసేనకు 200 జెట్ విమానాలు

భారత వైమానిక దళంలోకి మరో 200 యుద్ధ విమానాలను చేర్చనున్నట్లు రక్షణ శాఖ కార్యదర్శి అజయ్ కుమార్ జనవరి 12న వెల్లడించారు. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) తయారుచేసే 83 ఎల్‌సీఏ తేజస్ మార్క్ 1ఏ విమానాల కాంట్రాక్టు తుది దశలో ఉందన్నారు. మొత్తంగా 200 విమానాలను తీసుకొనే ప్రక్రియ సాగుతోందన్నారు. ఎల్‌సీఏ మార్క్ 1ఏ విమానాల డిజైన్ పూర్తయినందున ఉత్పత్తిని ఏడాదికి 16కి పెంచుతుందన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వాయుసేనకు 200 జెట్ విమానాలు

**ఎప్పుడు** : జనవరి 12

**ఎవరు** : రక్షణ శాఖ కార్యదర్శి అజయ్ కుమార్

## బేలూరు మఠంలో యువజన దినోత్సవం

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12న కోల్‌కతాలో రామకృష్ణ మిషన్ ప్రధాన కార్యాలయం బేలూరు మఠంలో జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) వివాదాస్పదం కావడం వల్లే ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించిందని, పాకిస్తాన్‌లో మైనార్టీలపై జరుగుతున్న మతపరమైన హింస అన్ని దేశాలకు తెలిసి వచ్చిందన్నారు. పాకిస్తాన్ 70 ఏళ్లుగా తమ దేశం లో మైనార్టీలపై సాగిస్తున్న హింసాకాండకు ఆ దేశమే సమాధానమివ్వాలని అన్నారు. సీఏఏ ఎవరి పౌరసత్వాన్ని తీసుకోదని, ఆ చట్టం పౌరసత్వాన్ని ఇస్తుందని అన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : జాతీయ యువజన దినోత్సవం

**ఎప్పుడు** : జనవరి 12

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎక్కడ** : బేలూరు మఠం, రామకృష్ణ మిషన్, కోల్‌కతా

## కోల్‌కతా పోర్టు ట్రస్టు పేరు మార్పు

కోల్‌కతా పోర్టు ట్రస్టు 150 వసంతాలు పూర్తి చేసుకున్న జనవరి 12న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని

Study Bizz Compete exams with Study Bizz

నరేంద్ర మోదీ పాల్గొన్నారు. కోల్‌కతా పోర్టు ట్రస్ట్ పేరుని జన్‌సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోర్టుగా మారుస్తున్నట్లు ఈ సందర్భంగా మోదీ ప్రకటించారు.

**కరెన్సీ బిల్డింగ్ ప్రారంభం**

కోల్‌కతాలో పునర్నిర్మించిన బ్రిటిష్ కాలంనాటి మూడంతస్తుల కరెన్సీ బిల్డింగ్‌తో పాటు బెల్వెడెరె హౌస్, మెట్‌కాఫ్ హాల్, విక్టోరియా మెమోరియల్ హాల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ జనవరి 11 ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... దేశాన్ని వారసత్వ పర్యాటక కేంద్రంగా మారుస్తామని, ప్రపంచానికి మన ఘనతను చాటుతామని అన్నారు. దేశంలోని కొన్ని పురాతన మ్యూజియంలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతామన్నారు. డీమ్డ్ వర్సిటీ హోదాతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెరిటేజ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కోల్‌కతా పోర్టు ట్రస్టుకు శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోర్టు పేరు

**ఎప్పుడు** : జనవరి 11

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

STUDY Bizz

**ప్రార్థన స్థలాల్లో మహిళలపై వివక్ష**

కేరళలోని శబరిమల ఆలయంతోపాటు వేర్వేరు మతాల్లో, ప్రార్థన స్థలాల్లో మహిళలపై వివక్షకు సంబంధించి ఏయే అంశాలపై చర్చించాలో నిర్ణయించేందుకు 2020, జనవరి 17న సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిందిగా దేశ అత్యున్నత న్యాయస్థానం నలుగురు సీనియర్ న్యాయవాదులను జనవరి 13న ఆదేశించింది. ఇదే సమయంలో శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై గతంలో ఇచ్చిన తీర్పును సమీక్షించేది లేదని స్పష్టం చేసింది.

Compete exams with Study Bizz

''శబరిమల కేసులో తీర్పును సమీక్షించబోవడం లేదు. గతంలో ఐదుగురు సభ్యుల ధర్మాసనం ప్రస్తావించిన అంశాలను పరిగణిస్తున్నాం'' అని చీఫ్ జస్టిస్ ఎస్.ఎ.బాబ్డే నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనం తెలిపింది. మతపరమైన వ్యవహారాల్లో న్యాయస్థాన జోక్యం ఎంతవరకూ ఉండాలన్న దానిపై ఐదుగురు సభ్యుల ధర్మాసనం కొన్ని అంశాలను లేవనెత్తిందని, వాటిపై మాత్రమే తాము విచారణ చేపడతామని తెలిపింది. ప్రార్థన స్థలాల్లో మహిళలు, బాలికల ప్రవేశంపై నిషేధం ఒక్క శబరిమలకు మాత్రమే పరిమితం కాలేదని గతంలో ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**పరిశీలనకు ఇవి..:** మసీదుల్లో మహిళల ప్రవేశం, దావూదీ బోహ్రా తెగల్లో మహిళల జననాంగాల విచ్ఛిత్తి, పార్శీ మహిళను పెళ్లాడిన పార్శీయేతర పురుషులకు వారి ప్రార్థన స్థలంలో ప్రవేశంపై నిషేధం వంటి పలు అంశాలపై దాఖలైన పిటిషన్లను వేరుగా విచారించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీలతో కూడిన నలుగురు సీనియర్ న్యాయవాదులు సమావేశమై ఏయే అంశాలపై తాము విచారణ జరపాలో

సూచించాలని ఆదేశాలు జారీ చేసింది.

## డ్రోన్ల రిజిస్ట్రేషన్‌పై విమానయాన శాఖ ఆదేశాలు

దేశంలో డ్రోన్లను కలిగి ఉన్న వ్యక్తులందరూ 2020, జనవరి 31లోగా స్వచ్ఛందంగా రిజిస్టర్ చేసుకోవాలని కేంద్ర విమానయాన శాఖ జనవరి 13న తెలిపింది. నిర్దేశిత గడువులోగా రిజిస్టర్ చేసుకోని డ్రోన్ల ఆపరేటర్లపై ఐపీసీ సెక్షన్, ఎయిర్‌క్రాఫ్ట్ చట్టాల కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఆన్‌లైన్ విధానంలో డ్రోన్ల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించింది. డీజీసీఏ నిబంధనలు పాటించని వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

ఇరాన్ సైనిక దళ కమాండర్ ఖాసీం సులేమానీపై అమెరికా డ్రోన్ సాయంతో హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డ్రోన్ ఆపరేటర్లకు కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : డ్రోన్ల రిజిస్ట్రేషన్‌పై ఆదేశాలు

**ఎప్పుడు** : జనవరి 13

**ఎవరు** : కేంద్ర విమానయాన శాఖ

**ఎక్కడ** : దేశవ్యాప్తంగా

## ప్రభుత్వ సంస్థల్లో ఇక నుంచి యోగా బ్రేక్ ...

Compete exams with StudyBizz

వృత్తి నిపుణుల్లో పని ఒత్తిడిని తగ్గించడానికి రూపొందించిన 5 నిమిషాల యోగా విరామం (వై-బ్రేక్) త్వరలోనే ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల్లో అమల్లోకి రానుంది. ఈ యోగా బ్రేక్‌లో 5 నిమిషాల్లో పూర్తి చేయగల కొన్ని తేలికై న వ్యాయామాలుంటాయి. మొరార్జీ దేశాయ్ జాతీయ యోగా విద్యాలయం, యోగా నిపుణుల సాయంతో ఆయుష్ మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసిన ఈ వై-బ్రేక్ ప్రొటోకాల్ ట్రయల్స్‌ను జనవరి 13న ప్రారంభించింది. ఇందులో పాల్గొనడానికి టాటా కెమికల్స్, యాక్సిస్ బ్యాంక్, ఎర్నెస్ట్ అండ్ యంగ్ గ్లోబల్ కన్సల్టింగ్ సర్వీసెస్ తదితర 15 సంస్థలు ఆసక్తి చూపించాయని ఓ అధికారి తెలిపారు. ఈ వై-బ్రేక్ అనేది యోగా కోర్సు కాదని, కానీ కోర్సుకు సంక్షిప్త ప్రారంభ మాడ్యూల్ అని పేర్కొన్నారు. యోగా ప్రొటోకాల్స్ తయారీ ప్రక్రియ 3 నెలల క్రితమే తయారైందని తెలిపారు. వై-బ్రేక్ అభ్యాసంలో భాగంగా ఒక బుక్‌లెట్ తయారు చేశామని, పనిస్థలాల్లో ఎలా ఉండాలో దానికి సంబంధించిన స్థితులతో కూడిన వీడియో చిత్రాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** పని ఒత్తిడిని తగ్గించడానికి రూపొందించిన 5 నిమిషాల యోగా విరామం (వై-బ్రేక్) త్వరలోనే ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల్లో అమల్లోకి రానుంది.

**ఎక్కడ:** ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల్లో

**ఎందుకు:** పని ఒత్తిడిని తగ్గించడానికి

## ప్రాంతీయం

### జగనన్న అమ్మఒడి పథకం ప్రారంభం

ఆంధ్రప్రదేశ్‌లో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లులకు లేదా సంరక్షకులకు ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు ఉద్దేశించిన 'జగనన్న అమ్మఒడి' పథకం ప్రారంభమైంది. చిత్తూరులో జనవరి 9న నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద విద్యార్థుల తల్లులకు లేదా సంరక్షకులకు ఏటా రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తారు. అన్ని గుర్తింపు పొందిన ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రైవేటు జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లులకు లేదా సంరక్షకులకు ఈ పథకం వర్తిస్తుంది.

అమ్మఒడి ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం జగన్ ప్రసంగిస్తూ... రాష్ట్రంలో అమ్మఒడి పథకం ద్వారా చదువుల విప్లవానికి శ్రీకారం చుట్టామని అన్నారు. పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువేనని చెప్పారు. 14 ఏళ్ల లోపు పిల్లలకు విద్య ప్రాథమిక హక్కు అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ పేర్కొన్నప్పటికీ, పేదరికం కారణంగా చాలా మందికి పిల్లలను చదివించే పరిస్థితి లేదన్నారు. ఇలాంటి పేదింటి తల్లులు, పిల్లలకు అండగా ఉండేందుకే అమ్మఒడిని తీసుకొచ్చామన్నారు.

Compete exams with StudyBizz

**ముఖ్యమంత్రి ప్రసంగం-ముఖ్యాంశాలు**

- అమ్మఒడి పథకం కింద దాదాపు 42,12,186 లక్షల మంది తల్లులు, 81,72,224 లక్షల మంది పిల్లలకు మేలు చేకూరుతుంది.
- ఈ పథకానికి రూ.6,456 కోట్లు కేటాయించాం.
- ఈ పథకంలో విద్యార్థికి 75 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాలి. ఈ ఏడాది మాత్రం ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇస్తున్నాం. వచ్చే ఏడాది నుంచి 75 శాతం హాజరు తప్పనిసరి.
- రాబోయే జూన్‌లో 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియం తప్పనిసరి చేశాం.
- విద్యార్థులకు మంచి చదువుతోపాటు పౌష్టికాహారం కూడా ముఖ్యమే. అందుకే మధ్యాహ్న భోజనం మెనూలో మార్పు తేవాలని సంకల్పించాం. సంక్రాంతి సెలవుల తర్వాత నుంచి కొత్త మెనూ అమలు చేస్తాం.
- మెనూ మార్పు ద్వారా దాదాపు రూ.200 కోట్లు అదనపు భారం పడుతుంది.

- రాష్ట్రంలో చదువుల విప్లవం కోసం 45 వేల పాఠశాలు, 471 జూనియర్ కళాశాలలు, 3,287 హాస్టళ్లు, 148 డిగ్రీ కళాశాలల్లో నాడు-నేడు ద్వారా మార్పు తెస్తాం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : జగనన్న అమ్మఒడి పథకం ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 9

**ఎవరు** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ఎక్కడ** : చిత్తూరు, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

**ఎందుకు** : ఆంధ్రప్రదేశ్‌లో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లులకు లేదా సంరక్షకులకు ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు

## ఇంగ్లాండ్ సంస్థలతో ఏపీఎస్ఎస్‌డీసీ ఒపంద్పదం

ఇంగ్లాండ్‌కు చెందిన నేషనల్ హెల్త్ సిస్టమ్స్, హెల్త్ ఎడ్యుకేషన్ సంస్థలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఎస్ఎస్‌డీసీ) ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం...రాష్ట్రంలోని నర్సింగ్ విద్యార్థులకు ఇంగ్లాండ్ సంస్థలు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ఇవ్వనున్నాయి.

ఈ మేరకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా మధుసూదనరెడ్డి, ఎండీ ఆర్జా శ్రీకాంత్ గ్లోబల్ లెర్నర్స్ ప్రోగ్రామ్ శిక్షణకు సంబంధించిన మెటీరియల్, పోస్టర్లను తాజాగా విడుదల చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఇంగ్లాండ్‌కు చెందిన నేషనల్ హెల్త్ సిస్టమ్స్, హెల్త్ ఎడ్యుకేషన్ సంస్థలతో ఒప్పందం

**ఎప్పుడు** : జనవరి 10

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏపీఎస్ఎస్‌డీసీ)

**ఎందుకు** : రాష్ట్రంలోని నర్సింగ్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ఇప్పించేందుకు

## హునర్ హాట్ ప్రదర్శన ప్రారంభం

హైదరాబాద్‌లో కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన 'హునర్ హాట్'ప్రదర్శన ప్రారంభమైంది. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వీ జనవరి 12న ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా నక్వీ మాట్లాడుతూ... పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందిన పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) దేశమంతటా వర్తిస్తుందని,

Compete exams with StudyBizz

భారత్‌లో అంతర్భాగమైన రాష్ట్రాలన్నీ ఈ చట్టాన్ని అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. దేశంలోని ముస్లింలకు ఈ చట్టం వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగవని, అన్ని మతాల ప్రజలకు భద్రత ఉంటుందని స్పష్టం చేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : హునర్ హాట్ ప్రదర్శన ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 12

**ఎవరు** : కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వీ

**ఎక్కడ** : హైదరాబాద్

### తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో జనవరి 13న జరిగిన ఈ భేటీలో రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలు, దేశ, స్థానిక రాజకీయ పరిస్థితులపైనా చర్చించారు. ఈ భేటీ వివరాలను ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల కార్యాలయాలు ఓ ప్రకటనలో వెల్లడించాయి. సమావేశంలో ప్రధానంగా గోదావరి జలాలను కృష్ణా ఆయకట్టుకు తరలించే అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా అన్ని అంశాల్లో ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకు సాగాలని ఇద్దరు సీఎంలు నిర్ణయించారు. రాష్ట్ర విభజన చట్టంలోని 9, 10వ షెడ్యూళ్లలో పేర్కొన్న సంస్థల ఆస్తుల విభజనను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని నిర్ణయించారు.

Compete exams with StudyBizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

**ఎప్పుడు** : జనవరి 13

**ఎవరు** : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కె.చంద్రశేఖరరావు

**ఎక్కడ** : ప్రగతి భవన్, హైదరాబాద్

**ఎందుకు** : రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలు, దేశ, స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చించేందుకు

### ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ రద్దు

ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను రద్దు చేస్తూ కేంద్ర సిబ్బంది, ప్రజానివేదనలు, పెన్షన్ల శాఖ జనవరి 14న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ అభ్యర్థన మేరకు ఈ ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తూ 26 అక్టోబరు 1989న కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైకోర్టు సమ్మతి పొందిన తరువాత చేసిన అభ్యర్థన మేరకు నాటి

గెజిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు స్పష్టం చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను రద్దు

**ఎప్పుడు:** జనవరి 14**, 2020**

**ఎక్కడ: ఆంధ్రప్రదేశ్**

## ద్వైపాక్షికం

### జమ్మూకశ్మీర్‌లో15 దేశాల రాయబారులు

కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో భారత్‌లో అమెరికా రాయబారి కెన్నెత్ జస్టర్ సహా భారత్‌లోని 15 దేశాల రాయబారులు జనవరి 9న పర్యటించారు. బంగ్లాదేశ్, వియత్నాం, నార్వే, మాల్దీవ్స, దక్షిణ కొరియా, మొరాకో, నైజీరియా తదితర దేశాల రాయబారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితిని క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించేందుకు కొందరు రాజకీయ నేతలు, సైన్యాధికారులు, పౌరసమాజ ప్రతినిధులతో వారు సమావేశమయ్యారు. వారికి లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ ధిల్లాన్ కశ్మీర్ పరిస్థితులను వివరించారు.

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసి రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లదాఖ్ అనే రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడం తెలిసిందే.

**క్విక్ రివ్యూ:**

Compete exams with StudyBizz

**ఏమిటి** : భారత్‌లోని 15 దేశాల రాయబారులు పర్యటన

**ఎప్పుడు** : జనవరి 9

**ఎక్కడ** : జమ్మూకశ్మీర్

**ఎందుకు** : జమ్మూకశ్మీర్‌లో పరిస్థితిని క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించేందుకు

### ఫ్రాన్స్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ సంభాషణ

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మేక్రాన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో సంభాషించారని భారత ప్రధానమంత్రి కార్యాలయం జనవరి 10న తెలిపింది. ఈ ఫోన్ కాల్‌లో పలు ద్వైపాక్షిక, జాతీయ, అంతర్జాతీయ అంశాలు చర్చకు వచ్చినట్లు వెల్లడించింది. భారత్-ఫ్రాన్స్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడేలా చేసేందుకు కట్టుబడి ఉన్నామని మోదీ చెప్పినట్లు పేర్కొంది. రక్షణ రంగం, పౌర అణుశక్తి, మెరైన్ భద్రత వంటి అంశాల్లో ఇరు దేశాల మధ్య పరస్పర సహకారం పెంచుకునేందుకు వారు అంగీకరించినట్లు తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మేక్రాన్‌తో ఫోన్‌లో సంభాషణ

**ఎప్పుడు** : జనవరి 10

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎందుకు** : ద్వైపాక్షిక, జాతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించేందుకు

## ఆర్థికం

### ప్రముఖ ఆర్థికవేత్తలతో ప్రధాని మోదీ భేటీ

దాదాపు 40 మంది పైగా ఆర్థికవేత్తలు, ప్రైవేట్ ఈక్విటీ.. వెంచర్ క్యాపిటలిస్ట్‌లు, వ్యాపార దిగ్గజాలు, వ్యవసాయ రంగ నిపుణులు మొదలైన వారితో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఢిల్లీలోని నీతి ఆయోగ్ కార్యాలయంలో జనవరి 9న జరిగిన ఈ సమావేశంలో ఆర్థిక వృద్ధి, స్టార్టప్స్, నవకల్పనలు తదితర అంశాలపై విస్తృతత చర్చలు జరిపారు. సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ పాల్గొన్నారు.

తాజా భేటీలో మోదీ మాట్లాడుతూ... దేశ ఆర్థిక మూలాలు పటిష్టంగా ఉన్నాయని, ప్రస్తుత పరిస్థితుల నుంచి తిరిగి పుంజుకునే సత్తా ఎకానమీకి పుష్కలంగా ఉందని తెలిపారు. 2024 నాటికి దేశ ఎకానమీ 5 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేరగలదని ధీమా వ్యక్తం చేశారు. ట్రిలియన్ (లక్ష కోట్లు) డాలర్ల ఎకానమీగా ఎదగాలనే లక్ష్యం అకస్మాత్తుగా పుట్టుకొచ్చినది కాదని.. దేశ సామర్థ్యంపై అవగాహనతోనే దీన్ని నిర్దేశించుకున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాలు సమష్టిగా పనిచేస్తే ఇది సాధ్యమేనన్నారు.

Study Bizz Compete exams with Study Bizz

**మోదీతో నోబెల్ బహుమతి గ్రహీత టాలర్ భేటీ**

ప్రధాని మోదీతో ప్రఖ్యాత ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత రిచర్డ్ టాలర్ జనవరి 9న భేటీ అయ్యారు. వ్యక్తుల నడవడిక, నిర్ణయాలపై ప్రభావం చూపే ఆర్థిక ప్రవర్తన సిద్ధాంతం (నడ్జ థియరీ)పై ఆయనతో చర్చించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆర్థికవేత్తలు, వ్యాపార దిగ్గజాలు, వ్యవసాయ రంగ నిపుణులతో భేటీ

**ఎప్పుడు** : జనవరి 9

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎక్కడ** : నీతి ఆయోగ్, ఢిల్లీ

**ఎందుకు** : దేశంలో ఆర్థిక మందగమనం కొనసాగుతున్న నేపథ్యంలో

### ప్రపంచబ్యాంక్ గ్లోబల్ ఎకనమిక్ నివేదిక విడుదల

ప్రపంచబ్యాంక్ జనవరి 9న "గ్లోబల్ ఎకనమిక్ ప్రాస్పెక్ట్స్" పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి, భారత జీడీపీ వృద్ధిరేటుకి సంబంధించిన అంశాలను ఈ నివేదికలో ప్రస్తావించింది.

**గ్లోబల్ ఎకనమిక్ నివేదికలోని అంశాలు**

- 2019-2020 ఆర్థిక సంవత్సరంలో భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు 5 శాతానికి పడిపోయే అవకాశం ఉంది. అయితే 2020-2021లో వృద్ధిరేటు 5.8 శాతానికి రికవరీ అయ్యే అవకాశం ఉంది.
- 2020లో ప్రపంచ ఆర్థికవృద్ధి 2.5 శాతంగా నమోదయ్యే అవకాశం ఉంది.
- అమెరికా వృద్ధిరేటు 2020లో 1.8 శాతంగా నమోదుకావచ్చు.
- యూరో ప్రాంతంలో 2020లో వృద్ధి ఒకశాతానికి తగ్గిస్తున్నాం. ఈ ప్రాంతంలో బలహీన పారిశ్రామిక క్రియాశీలత దీనికి ఒక కారణం.
- 2022లో దక్షిణాసియా వృద్ధిరేటు 6 శాతంగా ఉండవచ్చు.
- బంగ్లాదేశ్‌లో వృద్ధిరేటు 7 శాతంగా ఉండే వీలుంది. అయితే పాక్‌లో ఈ రేటు 3 శాతం లేదా అంతకన్నా తక్కువగా ఉండే వీలుంది.
- వాణిజ్య యుద్ధం, భౌగోళిక ఉద్రిక్తతలు వంటి సవాళ్లతో ప్రపంచ ఆర్థిక వృద్ధితీరుకు కొంత ఇబ్బందులూ ఉన్నాయి.
- భారత్‌ను ప్రత్యేకంగా చూస్తే, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల కఠిన రుణ పరిస్థితులు దేశీయ డిమాండ్‌ను బలహీనతకు కారణాల్లో ఒకటి.

Compete exams with StudyBizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : గ్లోబల్ ఎకనమిక్ ప్రాస్పెక్ట్స్ పేరుతో నివేదిక విడుదల

**ఎప్పుడు** : జనవరి 9

**ఎవరు** : ప్రపంచబ్యాంక్

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### యుద్ధనౌకపై తేజస్ ల్యాండింగ్ విజయవంతం

భారత నేవీ కోసం సిద్ధమవుతున్న తేజస్ 'ప్రయోగదశ' విమానం.. యుద్ధవిమాన వాహకనౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై విజయవంతంగా ల్యాండ్ అయింది. ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై జనవరి 11న తేజస్ యుద్ధ విమానాన్ని ల్యాండింగ్ చేయించినట్లు భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) వెల్లడించింది. దీంతో యుద్ధ విమాన వాహక నౌకలపై యుద్ధ విమానాలను దించగల అతికొన్ని దేశాల జాబితాలో భారత్ చేరింది. ఈ నావికాదళ తేజస్‌ను డీఆర్‌డీవో, ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ

(ఏడీఏ), ఎయిర్‌క్రాఫ్ట్ రీసెర్చ్ అండ్ డిజైన్ సెంటర్ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, సీఎస్ఐఆర్ తదితర సంస్థలు కలసి అభివృద్ధి చేశాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : యుద్ధనౌకపై తేజస్ ల్యాండింగ్ విజయవంతం

**ఎప్పుడు** : జనవరి 11

**ఎవరు** : భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో)

## మలేరియా కారక సూక్ష్మజీవిపై కొత్త పద్ధతి ఆవిష్కణ

మలేరియా కారక పరాన్నజీవిని మరింత సులువుగా అర్థం చేసుకునేందుకు హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) శాస్త్రవేత్తలు కొత్త పద్ధతిని ఆవిష్కరించారు. మలేరియా వ్యాధి నియంత్రణకు ఈ పరాన్నజీవి పనితీరును అర్థం చేసుకోవడం ముఖ్యం కాగా.. మన ఎర్ర రక్తకణాల్లోకి చేరి డీఎన్ఏను వాడుకునే దీని జన్యువులను తెలుసుకోవాలంటే 4 పొరలను దాటాల్సి ఉంటుంది. ఈ పొరలన్నింటినీ తొలగించి లోపలి పరాన్నజీవి పనితీరును అర్థం చేసుకునేందుకు ప్రస్తుతం ఎలక్ట్రోపోరేషన్ అనే ఖరీదైన పద్ధతిని వాడుతున్నారు. డాక్టర్ పూరన్‌సింగ్ సిజ్‌వాలీ నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం ఈ సమస్య పరిష్కారానికి మలేరియా కారక ప్లాస్మోడియం ఫాల్సీపరంపై పరిశోధనలు చేపట్టింది. లైజ్-రీ సీల్ అని పిలుస్తున్న ఈ పద్ధతి ద్వారా ప్లాస్మోడియం ఫాల్సిపరం కణాల్లోకి బయటి నుంచి జన్యువులను జొప్పించడం సులువవుతుంది. ఈ పరాన్న జీవి.. డీఎన్ఏలతో కూడిన ఎర్ర రక్తకణాల్లోకి చేరిపోయి అక్కడ ఉన్న డీఎన్ఏలోకి తనదైన జన్యువులు చొప్పిస్తుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** మలేరియా కారక పరాన్నజీవిని మరింత సులువుగా అర్థం చేసుకునేందుకు సీసీఎంబీ శాస్త్రవేత్తలు కొత్త పద్ధతిని ఆవిష్కరించారు.

**ఎక్కడ:** హైదరాబాద్

**ఎందుకు:** మలేరియా కారక పరాన్నజీవిని మరింత సులువుగా అర్థం చేసుకునేందుకు

## అత్యంత పురాతన ఘన పదార్థమిదే..

భూమిపైన దొరికిన అత్యంత పురాతనమైన ఘన పదార్థం ఒకదాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. గ్రహశకలం లోపల నిక్షిప్తమై ఉన్న ఈ పదార్థం సౌర కుటుంబం ఏర్పడక ముందు కాలం నాటిది కావడం విశేషం. యాభై ఏళ్ల క్రితం ఆస్ట్రేలియాలో దొరికిన గ్రహశకలంలో ఈ పదార్థం ఉందని, సుమారు 700 కోట్ల ఏళ్ల క్రితం కొత్త నక్షత్రాలు ఏర్పడిన కాలం నాటి పరిస్థితులకు ఇది

సాక్ష్యమని పీఏఎన్ఎస్ జర్నల్‌లో ఒక వ్యాసం ప్రచురితమైంది. ఈ పదార్థం నక్షత్రాల నమూనా అని, అసలైన నక్షత్ర ధూళి అని పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త, షికాగో వర్సిటీకి చెందిన ఫిలిప్ హెక్ తెలిపారు. భూమ్మీద రాలిపడే గ్రహ శకలాల్లో కేవలం ఐదు శాతం వాటిల్లో ఇలాంటి నక్షత్రధూళి లేదా ప్రీసోలార్ గ్రెయిన్స్ ఉంటుందని హెక్ తెలిపారు. వీటిని గుర్తించేందుకు ముందుగా గ్రహశకలాన్ని పేస్ట్‌లా మారుస్తారని తెలిపారు. యాసిడ్‌లో ఈ పేస్ట్‌ను ముంచినప్పుడు ప్రీ సోలార్ గ్రెయిన్స్ మాత్రమే మిగిలి, మిగిలినదంతా కరిగిపోతుందన్నారు. వీటిని వేరు చేసి పరిశీలించడం ద్వారా ఆ రేణువులు ఏ నక్షత్రం నుంచి వచ్చాయో తెలుస్తుందని చెప్పారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** భూమిపైన దొరికిన అత్యంత పురాతనమైన ఘన పదార్థం ఒకదాన్ని శాస్త్రవేత్తలు గుర్తింపు.

**ఎవరు:** షికాగో వర్సిటీకి చెందిన ఫిలిప్ హెక్

**ఎక్కడ:** ఆస్ట్రేలియా

## అవార్డులు

### ప్రపంచ బాల మేధావిగా ఈశ్వర్ శర్మ

ఆధ్యాత్మిక యోగాలో సాధించిన విజయాలకుగానూ పదేళ్ల స్కూల్ విద్యార్థి, బ్రిటిష్ ఇండియన్ ఈశ్వర్ శర్మను ప్రపంచ బాల మేధావి-2020 అవార్డుతో బ్రిటన్ సత్కరించింది. 30 విభిన్న (బ్రైకింగ్, కొరియోగ్రఫీ, ఫిట్‌నెస్, మార్షల్ ఆర్టప్స తదితర) రంగాల్లో సత్తాచాటిన ప్రపంచంలోని 45 దేశాలకు చెందిన బాల మేధావులను ఈ అవార్డులకు ఎంపిక చేశారు. అందులో ఇంగ్లండ్‌లోని కెంట్ కేంద్రంగా పనిచేస్తున్న ఈశ్వర్ శర్మ యోగాలో అసాధారణ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డును సొంతం చేసుకున్నాడు. 'యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరం. విద్యార్థులకు యోగా చాలా ముఖ్యం.'అని అవార్డు తీసుకుంటున్న సందర్భంగా శర్మ చెప్పాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ప్రపంచ బాల మేధావి-2020 అవార్డు విజేత

**ఎప్పుడు** : జనవరి 12

**ఎవరు** : బ్రిటిష్ ఇండియన్ ఈశ్వర్ శర్మ

**ఎందుకు** : ఆధ్యాత్మిక యోగాలో సాధించిన విజయాలకుగానూ

### పెద్దపల్లి జిల్లా స్వచ్ఛత దర్పణ్ అవార్డు

తెలంగాణలోని పెద్దపల్లి జిల్లాకు 'స్వచ్ఛత దర్పణ్ అవార్డు' లభించింది. న్యూఢిల్లీలో జనవరి 12న జరిగిన కార్యక్రమంలో పాణి

స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు, బాలీవుడ్ నటుడు ఆమీర్‌ఖాన్, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధుల నుంచి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీదేవసేన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత సాధించినందుకుగాను జిల్లాకు ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా సమాచారం, విద్య, కమ్యూనికేషన్ (ఐఈసీ), సామాజిక మరుగుదొడ్లు' అనే అంశంపై పెద్దపల్లి కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : స్వచ్ఛత దర్పణ్ అవార్డు విజేత

**ఎప్పుడు** : జనవరి 12

**ఎవరు** : పెద్దపల్లి జిల్లా

**ఎందుకు** : పారిశుద్ధ్య నిర్వహణలో మెరుగైన పనితీరు కనబరిచినందుకు

## క్రీడలు

### ఖతర్ ఓపెన్ టోర్నీ విజేతగా బోపన్న జంట

ఖతర్ ఓపెన్ ఏటీపీ-250 టోర్నమెంట్‌లో రోహన్ బోపన్న (భారత్)-వెస్లీ కూలాఫ్ (నెదర్లాండ్స) ద్వయం విజేతగా నిలిచింది. ఖతర్ రాజధాని దోహాలో జనవరి 10న జరిగిన డబుల్స్ ఫైనల్లో బోపన్న-కూలాఫ్ జంట 3-6, 6-2, 10-6తో 'సూపర్ టైబ్రేక్'లో ల్యూక్ బామ్‌బ్రిడ్జ (ఇంగ్లండ్)-శాంటియాగో గొంజాలెజ్ (మెక్సికో) జోడీని ఓడించింది. టైటిల్ నెగ్గిన బోపన్న జంటకు 76,870 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 54 లక్షల 50 వేలు)తోపాటు 250 ఏటీపీ ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. ఓవరాల్‌గా 39 ఏళ్ల బోపన్నకు కెరీర్‌లో ఇది 19వ డబుల్స్ టైటిల్.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఖతర్ ఓపెన్ ఏటీపీ-250 టోర్నీ డబుల్స్ టైటిల్ విజేత

**ఎప్పుడు** : జనవరి 10

**ఎవరు** : రోహన్ బోపన్న (భారత్)-వెస్లీ కూలాఫ్ (నెదర్లాండ్స)

**ఎక్కడ** : దోహా, ఖతర్

### జస్‌ప్రీత్ బుమ్రాకు పాలీ ఉమ్రిగర్ పురస్కారం

భారత సీనియర్ ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు ప్రతిష్టాత్మక పాలీ ఉమ్రిగర్, దిలీప్ సర్దేశాయ్ పురస్కారాలు లభించాయి. ముంబైలో జనవరి 12న జరిగిన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) వార్షిక అవార్డుల వేడుకలో బుమ్రా ఈ అవార్డులను అందుకున్నాడు. 2018-19 సీజన్‌లో కనబరిచిన విశేష ప్రతిభకుగాను బుమ్రాకు ఈ అవార్డులు లభించాయి.

**ఉమ్రిగర్ అవార్డు**

గత సీజన్‌లో అంతర్జాతీయ క్రికెట్ అన్ని ఫార్మాట్లలో కనబరిచిన ఉత్తమ ప్రదర్శన (మొత్తం 73 వికెట్లు)కు గాను పాలీ ఉమ్రిగర్ అవార్డు ఇస్తారు. ఈ పురస్కారంలో భాగంగా అతనికి ప్రశంసా పత్రం, ట్రోఫీతో పాటు రూ. 15 లక్షల చెక్ అందజేశారు. ఇక దిలీప్ సర్దేశాయ్ పురస్కారాన్ని టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌కు ఇస్తారు. దీంతో 34 వికెట్లు తీసిన బుమ్రానే ఈ అవార్డు వరించగా, ట్రోఫీ, రూ. 2 లక్షల చెక్ చేజిక్కించుకున్నాడు.

**2018-19 బీసీసీఐ వార్షిక అవార్డులు**

**కృష్ణమాచారి శ్రీకాంత్:** కల్నల్ సీకే నాయుడు జీవిత సాఫల్య పురస్కారం (ప్రశంసా పత్రం, ట్రోఫీ, రూ. 25 లక్షలు)

**అంజుమ్ చోప్రా:** బీసీసీఐ జీవిత సాఫల్య పురస్కారం (మహిళ; ప్రశంసా పత్రం, ట్రోఫీ, రూ. 25 లక్షలు)

**జస్‌ప్రీత్ బుమ్రా:** పాలీ ఉమ్రిగర్ (ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్; ప్రశంసా పత్రం, ట్రోఫీ, రూ. 15 లక్షలు), దిలీప్ సర్దేశాయ్ (టెస్టుల్లో అత్యధిక వికెట్లు; ట్రోఫీ, రూ.2లక్షలు)

**దిలీప్ దోషి:** బీసీసీఐ ప్రత్యేక అవార్డు (ప్రశంసా పత్రం, ట్రోఫీ, రూ. 15 లక్షలు)

**చతేశ్వర్ పుజారా:** దిలీప్ సర్దేశాయ్ (టెస్టుల్లో అత్యధిక పరుగులు; ట్రోఫీ, రూ.2లక్షలు)

**పూనమ్ యాదవ్:** ఉత్తమ అంతర్జాతీయ మహిళా క్రికెటర్ (ప్రశంసా పత్రం, ట్రోఫీ, రూ. 15 లక్షలు)

**స్మృతి మంధాన:** మహిళల వన్డేల్లో అత్యధిక పరుగులు (ట్రోఫీ, రూ.2లక్షలు)

**జులన్ గోస్వామి:** మహిళల వన్డేల్లో అత్యధిక వికెట్లు (ట్రోఫీ, రూ.2లక్షలు)

**మయాంక్ అగర్వాల్:** అంతర్జాతీయ ఉత్తమ అరంగేట్రం (ట్రోఫీ, రూ.2లక్షలు)

**షఫాలీ వర్మ:** అంతర్జాతీయ ఉత్తమ అరంగేట్రం (మహిళ; ట్రోఫీ, రూ.2 లక్షలు)

**శివమ్ దూబే (ముంబై):** లాలా అమర్‌నాథ్ (రంజీ ట్రోఫీలో ఉత్తమ ఆల్‌రౌండర్; ట్రోఫీ, రూ. 5 లక్షలు).

**నితీశ్ రాణా(ఢిల్లీ):** లాలా అమర్‌నాథ్ (దేశవాళీ వన్డే క్రికెట్‌లో ఉత్తమ ఆల్‌రౌండర్; ట్రోఫీ, రూ. 5 లక్షలు)

**మిలింద్ కుమార్ (సిక్కిం):** మాధవరావు సింధియా (రంజీ ట్రోఫీలో అత్యధిక పరుగులు, రూ. 2.5 లక్షలు).

**అశుతోష్ అమన్ (బిహార్):** మాధవరావు సింధియా (రంజీ ట్రోఫీలో అత్యధిక వికెట్లు; ట్రోఫీ, రూ. 2.5 లక్షలు)

**విదర్భ:** ఉత్తమ దేశవాళీ జట్టు (మెమెంటో).

## ఏఎస్‌బీ క్లాసిక్ ఓపెన్ చాంపియన్‌గా సెరెనా

ఏఎస్‌బీ క్లాసిక్ ఓపెన్ టోర్నీలో సింగిల్స్ చాంపియన్‌గా అమెరికా టెన్నిస్ స్టార్ సెరెనా విలియమ్స్ నిలిచింది. న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో జనవరి 12న ముగిసిన ఈ టోర్నీ ఫైనల్లో సెరెనా 6-3, 6-4తో జెస్సికా పెగులా (అమెరికా)పై విజయం సాధించింది. విజేతగా నిలిచిన 38 ఏళ్ల సెరెనాకు 43 వేల డాలర్లు ప్రైజ్‌మనీ (రూ. 30 లక్షల 52 వేలు) లభించింది. ఈ మొత్తాన్ని

ఆస్ట్రేలియా కార్చిచ్చు బాధితుల సహాయార్థం ఏర్పాటు చేసిన బుష్‌ఫైర్ రిలీఫ్ ఫండ్‌కు సెరెనా విరాళంగా ఇచ్చేసింది.

**73వ సింగిల్స్ టైటిల్**

సెరెనా కెరీర్‌లో ఇది 73వ సింగిల్స్ టైటిల్. 2017 ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలిచాక సెరెనా ఖాతాలో చేరిన తొలి టైటిల్ ఇదే. ఎనిమిది వారాల గర్భవతిగానే 2017 ఆస్ట్రేలియా ఓపెన్‌లో పాల్గొని చాంపియన్‌గా నిలిచిన సెరెనా ఆ తర్వాత ఆటకు విరామం ఇచ్చింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఏఎస్‌బీ క్లాసిక్ ఓపెన్ టోర్నీలో సింగిల్స్ విజేత

**ఎప్పుడు** : జనవరి 12

**ఎవరు** : సెరెనా విలియమ్స్

**ఎక్కడ** : ఆక్లాండ్, న్యూజిలాండ్

### ఆంధ్ర రంజీ క్రికెట్‌కు విజయ్ వీడ్కోలు

ఆంధ్ర సీనియర్ పేస్ బౌలర్, 33 ఏళ్ల డేవిడ్ పైడికాల్వ విజయ్ కుమార్ క్రికెట్ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. 2006లో బరోడాతో మ్యాచ్ ద్వారా ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన విజయ్... హైదరాబాద్‌తో జనవరి 14న ముగిసిన మ్యాచ్‌లో ఆంధ్ర తరఫున రంజీ ట్రోఫీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. కెరీర్‌లో 71 రంజీ మ్యాచ్‌లు ఆడిన విజయ్ మొత్తం 248 వికెట్లు తీశాడు. షాబుద్దీన్ (75 మ్యాచ్‌ల్లో 242 వికెట్లు) పేరిట ఉన్న రికార్డును విజయ్ బద్దలు కొట్టాడు. హైదరాబాద్‌తో మ్యాచ్ ముగిశాక విజయ్‌ను ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) అధికారులు సన్మానించారు. సహచరులు బ్యాట్‌లు ఎత్తి 'గార్డ్ ఆఫ్ ఆనర్'తో గౌరవించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఆంధ్ర రంజీ క్రికెట్‌కు సీనియర్ పేస్ బౌలర్ విజయ్ వీడ్కోలు

**ఎప్పుడు: జనవరి 14, 2020**

**ఎవరు:** పైడికాల్వ విజయ్ కుమార్

## వార్తల్లో వ్యక్తులు

### లోక్‌పాల్ పదవికి జస్టిస్ దిలీప్ రాజీనామా

లోక్‌పాల్ సభ్యత్వ పదవికి రాజీనామా చేస్తున్నట్లు జస్టిస్ దిలీప్ బి.బొసాలే జనవరి 9న వెల్లడించారు. వ్యక్తిగత కారణాల వల్ల తాను పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2020, జనవరి 12 నుంచి తన రాజీనామా అమల్లోకి వస్తుందని చెప్పారు.

అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ దిలీప్ 2019 మార్చి 27న లోక్‌పాల్ జ్యుడీషియల్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. లోక్‌పాల్ సభ్యులుగా ఎంపికైన వారి పదవీకాలం ఐదేళ్ల పాటు లేదా 70 ఏళ్ల వయసు వరకు కొనసాగనుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : లోక్‌పాల్ సభ్యత్వ పదవికి రాజీనామా

**ఎప్పుడు** : జనవరి 9

**ఎవరు** : జస్టిస్ దిలీప్ బి.బొసాలే

**ఎందుకు** : వ్యక్తిగత కారణాల వల్ల

## హర్ గోవింద్ ఖొరానా పరిశోధక విభాగం ఏర్పాటు

ప్రఖ్యాత భారతీయ అమెరికన్ శాస్త్రవేత్త హర్ గోవింద్ ఖొరానా పేరుతో పాకిస్తాన్‌లో పరిశోధక విభాగం ఏర్పాటుకానుంది. ఖొరానా పేరిట ప్రత్యేక పరిశోధక విభాగాన్ని(రీసెర్చ్ చైర్) ఏర్పాటు చేయనున్నట్లు లాహోర్‌లోని గవర్నమెంట్ కాలేజ్ యూనివర్సిటీ(జీసీయూ) జనవరి 9న ప్రకటించింది. ఖొరానా 1922లో అవిభక్త భారత్‌లోని రాయ్‌పుర్ గ్రామం (ప్రస్తుతం పాక్‌లో ఉంది)లో జన్మించారు. 1968లో వైద్యరంగంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : హర్ గోవింద్ ఖొరానా పేరుతో ప్రత్యేక పరిశోధక విభాగం ఏర్పాటు

Compete exams with StudyBizz

**ఎప్పుడు** : జనవరి 9

**ఎవరు** : లాహోర్ గవర్నమెంట్ కాలేజ్ యూనివర్సిటీ(జీసీయూ)

**ఎక్కడ** : జీసీయూ, లాహోర్, పాకిస్తాన్

## ఏపీ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులుగా రావు రఘునందన్‌రావు, బట్టు దేవానంద్, దొనడి రమేశ్, నైనాల జయసూర్య నియమితులయ్యారు. వీరి నియామకానికి జనవరి 10న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదముద్ర వేశారు. ఈ నలుగురి నియామకంతో హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 19కి చేరుకోనుంది. వీరితో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరి జనవరి 13న ప్రమాణం చేయించనున్నారు.

**రావు రఘునందన్‌రావు**

1964 జూన్ 30న జన్మించిన రావు రఘునందన్‌రావు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 1988లో న్యాయశాస్త్రంలో పట్టా

పొందారు. అదే ఏడాది న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1993 నుంచి 94 వరకు ఏజీపీగా పనిచేశారు. 1995లో అడ్వొకేట్ జనరల్‌కు సహకరించేందుకు స్పెషల్ ఏజీపీగా నియమితులయ్యారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లకు న్యాయవాదిగా ఉన్నారు. ఏపీ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ సీనియర్ న్యాయవాదుల ప్యానెల్‌లో చోటు దక్కించుకున్నారు. జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

**బట్టు దేవానంద్**

కృష్ణా జిల్లాకి చెందిన దేవానంద్ 1966 ఏప్రిల్ 14న జన్మించారు. గుడివాడ ఏజీకే పాఠశాలలో ఎస్ఎస్‌సీ, ఏఎన్ఆర్ కాలేజీలో ఇంటర్, బీఏ, ఆంధ్రా యూనివర్సిటీలో బీఎల్ చదివారు. 1989లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 నుంచి 2000 వరకు హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా పనిచేశారు. 2004 నుంచి బీఎస్ఎన్ఎల్‌కు న్యాయవాదిగా వ్యవహరిస్తున్నారు. 2014 నుంచి 2019 వరకు హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు నిర్వర్తించారు.

**నైనాల జయసూర్య**

నైనాల జయసూర్య పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 1968లో జన్మించారు. విజయవాడలోని వెలగపూడి దుర్గాబాయి సిద్ధార్థ కాలేజీ ఆఫ్ లాలో ఎల్ఎల్‌బీ చదివారు. 1992లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. 2003-04లో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా వ్యవహరించారు. 2009-14 మధ్య హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఏపీఎస్‌టీసీ, ఎస్‌టీసీ, హుడా తదితర ప్రభుత్వ రంగ సంస్థల తరఫున కేసులు వాదించారు. బీహెచ్ఈఎల్, ఆప్కో, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ప్యానల్ న్యాయవాదిగా కొనసాగుతున్నారు.

**దొనడి రమేశ్**

Compete exams with StudyBizz

1965 జూన్ 27న చిత్తూరు జిల్లా సోమల మండలం కామనపల్లిలో రమేశ్ జన్మించారు. తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో ఇంటర్, బీకాం, నెల్లూరు వీఆర్ లా కాలేజీలో బీఎల్ చదివారు. 1990లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. 2006-13 మధ్య కాలంలో హైకోర్టులో రాజీవ్ విద్యా మిషన్, సర్వ శిక్షాఅభియాన్‌కు న్యాయవాదిగా వ్యవహరించారు. 2014 నుంచి 2019 వరకు హైకోర్టులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా బాధ్యతలు నిర్వర్తించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఏపీ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు

**ఎప్పుడు** : జనవరి 10

**ఎవరు** : రావు రఘునందన్‌రావు, బట్టు దేవానంద్, దొనడి రమేశ్, నైనాల జయసూర్య

## ఒమన్ సుల్తాన్ బిన్ సయీద్ కన్నుమూత

ఆధునిక అరబ్ ప్రపంచంలో అత్యధిక కాలం పాలించిన ఒమన్ రాజు ఖుబూస్ బిన్ సయీద్ (79) జనవరి 10 కన్నుమూశారు.

1970 నుంచి పాలించిన ఆయన కేన్సర్‌తో బాధపడినట్లు సన్నిహితులు చెబుతున్నారు. ఈయనకు పెళ్లి కాలేదు. దీంతో ఆయన వారసుడు ఎవరనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఒమన్ రాజ్యాంగం ప్రకారం రాజు సింహాసనాన్ని వదలిన మూడు రోజుల్లోగా కొత్త రాజు దాన్ని అధిష్ఠించాలి. బిన్ సయీద్‌కు వారసులు లేకపోవడంతో రాజ కుటుంబంలో సభ్యుడైన 'ముస్లిం, యుక్త వయస్సు వచ్చిన వారు, హేతుబద్ధవాది, ఒమన్ ముస్లిం తల్లిదండ్రులకు జన్మించిన' వ్యక్తిని తదుపరి రాజుగా ఎన్నుకోవాల్సి ఉంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఒమన్ సుల్తాన్ కన్నుమూత

**ఎప్పుడు** : జనవరి 10

**ఎవరు** : ఖుబూస్ బిన్ సయీద్ (79)

## సీఆర్‌పీఎఫ్ డీజీగా ఎ.పి.మహేశ్వరి

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్) డీజీగా సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ ఎ.పి.మహేశ్వరి నియమితులయ్యారు. 1984 బ్యాచ్‌కు చెందిన ఉత్తరప్రదేశ్ కేడర్ ఐపీఎస్ ఆఫీసర్ మహేశ్వరి ప్రస్తుతం హోంమంత్రిత్వ శాఖలో (అంతర్గత భద్రత) ప్రత్యేక కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అతను ఫిబ్రవరి 28, 2021 వరకు ఈ పదవిలో ఉంటారు. 2019, డిసెంబర్ 31న భట్నాగర్ పదవీ విరమణ చేసినప్పటినుంచీ డీజీ పోస్టు ఖాళీగా ఉంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్) డీజీగా నియామకం

Compete exams with StudyBizz

**ఎప్పుడు** : జనవరి 13

**ఎవరు** : ఐపీఎస్ ఆఫీసర్ ఎ.పి.మహేశ్వరి

## పాక్ మాజీ అధ్యక్షుడు ముషారఫ్ మరణ శిక్ష రద్దు

పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్‌కు మరణ శిక్ష విధిస్తూ ఇస్లామాబాద్ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును లాహోర్ హైకోర్టు కొట్టివేసింది. ప్రత్యేక కోర్టు ఏర్పాటును, ఆ కోర్టు ఇచ్చిన ఈ తీర్పును సవాలు చేస్తూ ముషారఫ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జనవరి 13న లాహోర్ హైకోర్టులోని త్రిసభ్య ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ తీర్పులో ముషారఫ్‌పై దేశద్రోహం కేసు నమోదు, ప్రత్యేక కోర్టు ఏర్పాటు, ఆ కోర్టు ఇచ్చిన తీర్పు.. అన్నీ చట్ట వ్యతిరేకం, రాజ్యాంగ విరుద్ధం అని తేల్చి చెప్పింది.

2013లో నాటి నవాజ్ షరీఫ్ ప్రభుత్వం ముషారఫ్ కేసు నమోదు చేసింది. ఆరేళ్ల పాటు ప్రత్యేక కోర్టు విచారణ జరిపి 2019, డిసెంబర్‌లో ముషారఫ్‌కు మరణ శిక్ష విధిస్తూ తీర్పు ప్రకటించింది. ఈ తీర్పును లాహోర్ హైకోర్టులోని జస్టిస్ సయ్యద్ మజహర్ అలీ అక్బర్ నఖ్వీ, జస్టిస్ మొహ్మద్ అమీర్ భట్టీ, జస్టిస్ చౌధరి మసూద్ జహంగీర్‌ల త్రిసభ్య ధర్మాసనం కొట్టివేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్‌కు మరణ శిక్ష రద్దు

**ఎప్పుడు** : జనవరి 13

**ఎవరు** : లాహోర్ హైకోర్టు

**ఎందుకు** : ముషారఫ్‌పై దేశద్రోహం కేసు నమోదు, ప్రత్యేక కోర్టు ఏర్పాటు, ఆ కోర్టు ఇచ్చిన తీర్పు.. రాజ్యాంగ విరుద్ధం అని

## ఏపీ హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులుగా రావు రఘునందన్‌రావు, బట్టు దేవానంద్, దొనడి రమేశ్, నైనాల జయసూర్య ప్రమాణం చేశారు. హైకోర్టు మొదటి కోర్టు హాలులో జనవరి 13న జరిగిన కార్యక్రమంలో వీరిచే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జితేంద్ర కుమార్ మహేశ్వరి వేర్వేరుగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఏపీ అడ్వొకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, డీజీపీ గౌతమ్ సవాంగ్ హాజరయ్యారు. ఈ నలుగురి నియామకంతో హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 19కి చేరింది. వీరిని హైకోర్టు న్యాయమూర్తులుగా నియమిస్తూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ నెల 10న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం

**ఎప్పుడు** : జనవరి 13

**ఎవరు** : రావు రఘునందన్‌రావు, బట్టు దేవానంద్, దొనడి రమేశ్, నైనాల జయసూర్య

Compete exams with StudyBizz

**కరెంట్ అఫైర్స్ (జనవరి 17 - 23, 2020)**

# అంతర్జాతీయం

## అంతర్జాతీయ సదస్సు రైజినా డైలాగ్ ప్రారంభం

భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు 'రైజినా డైలాగ్' న్యూఢిల్లీలో జనవరి 14న ప్రారంభమైంది. ప్రపంచ దేశాల కీలక నేతలు పాల్గొంటున్న ఈ సదస్సులో ఇరాన్- అమెరికాల మధ్య ఉద్రిక్తత, అఫ్గానిస్తాన్‌లో శాంతి, వాతావరణ మార్పు.. తదితర ప్రపంచం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తారు. సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, డెన్మార్క్ ప్రధాని ఆండర్స్ రాస్ముసెన్, న్యూజీలాండ్ పీఎం హెలెన్ క్లార్క్, అఫ్గానిస్తాన్ అధ్యక్షుడు హమీద్ కర్జాయి, కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్, స్వీడన్ మాజీ పీఎం కార్ల్ బ్లిడ్ హాజరయ్యారు.

సదస్సులో డెన్మార్క్‌లో ప్రధాని రాస్ముసెన్ ప్రసంగిస్తూ... ప్రపంచవ్యాప్తంగా నియంత పాలకులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య దేశాలు ఒక అంతర్జాతీయ కూటమి కట్టాలని కోరారు. ఆ కూటమిలో భారత్ కీలకపాత్ర పోషించాలన్నారు. 'ఈ కూటమిలో భారత్ పాత్ర కీలకం. ప్రధాని మోదీకి నేను అభిమానిని' అని వ్యాఖ్యానించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అంతర్జాతీయ సదస్సు 'రైజినా డైలాగ్' ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 14

**ఎవరు** : భారత్

**ఎక్కడ** : న్యూఢిల్లీ

**ఎందుకు** : ఇరాన్- అమెరికాల మధ్య ఉద్రిక్తత, అఫ్గానిస్తాన్‌లో శాంతి, వాతావరణ మార్పు వంటి అంశాలపై చర్చలు జరిపేందుకు

## అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఒప్పందం

దాదాపు ఏడాదిన్నరగా ప్రపంచ దేశాలను కలవరపరుస్తున్న వాణిజ్య యుద్ధానికి విరామమిచ్చే దిశగా అగ్రరాజ్యాలు అమెరికా, చైనా ముందడుగు వేశాయి. తొలి దశ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో జనవరి 16న జరిగిన కార్యక్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా ఉపాధ్యక్షుడు లియు హి ఒప్పందంపై సంతకం చేశారు. ఈ ఒప్పందంతో అమెరికా నుంచి చైనాకు మరింతగా వ్యవసాయోత్పత్తులు, ఆర్థిక సేవల ఎగుమతికి అవకాశం లభించనుంది.

ఒప్పందంలో మేధోహక్కుల పరిరక్షణ, బలవంతపు టెక్నాలజీ బదిలీకి ముగింపు, రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల్లో

STUDY BIZZ Compete exams with StudyBizz

సమతౌల్యం పాటించడం, వివాదాల పరిష్కారానికి సమర్థమంతమైన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం తదితర అంశాలు ఉన్నాయి.

**పోటాపోటీగా సుంకాల పోరు..**

చైనాతో భారీ వాణిజ్య లోటును భర్తీ చేసుకునేందుకు 2018లో ట్రంప్.. వాణిజ్య యుద్ధానికి తెరతీశారు. అప్పట్నుంచి రెండు దేశాల మధ్య సుంకాలపరమైన పోరు కొనసాగుతోంది. అమెరికా ఇప్పటిదాకా సుమారు 360 బిలియన్ డాలర్ల పైగా విలువ చేసే చైనా దిగుమతులపై సుంకాలు విధించింది. చైనా కూడా దానికి తగ్గట్లుగా దాదాపు 110 బిలియన్ డాలర్ల విలువ చేసే అమెరికన్ ఉత్పత్తులపై సుంకాలు విధించింది. వాణిజ్య పోరు ప్రభావం.. ఈ రెండు దేశాలకే పరిమితం కాకుండా మిగతా ప్రపంచ దేశాలపై కూడా పడింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఒపంద్పం

**ఎప్పుడు** : జనవరి 16

**ఎవరు** : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా ఉపాధ్యక్షుడు లియు హి

**ఎక్కడ** : వాషింగ్టన్, అమెరికా

STUDY Bizz
Compete exams with Study Bizz

## సోషల్ మొబిలిటీ సూచీలో భారత్‌కు 76వ స్థానం

ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలు కూడా ఉన్నత స్థాయిలకు చేరేందుకు అనువైన పరిస్థితులను సూచించే 'సోషల్ మొబిలిటీ సూచీ 2020'లో భారత్‌కు 76వ స్థానం దక్కింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) 82 దేశాలతో రూపొందించిన ఈ సూచీలో డెన్మార్క్ అగ్రస్థానం నిలిచింది. ఆర్థిక, సామాజిక నేపథ్యంతో పనిలేకుండా అందరూ పూర్తి స్థాయిలో ఎదిగేందుకు సమాన అవకాశాలు ఏ దేశంలో ఎంత మేర లభిస్తున్నాయన్నది తెలిపేందుకు ఈ సూచీ ఉపయోగపడుతుంది. ప్రధానంగా విద్య, వైద్యం, టెక్నాలజీ తదితర 5 అంశాల ప్రాతిపదికన దీన్ని లెక్కిస్తారు.

సోషల్ మొబిలిటీ విషయంలో మెరుగైన ప్రదర్శన కనబరిస్తే అత్యధికంగా లాభపడే దేశాల్లో చైనా, అమెరికా తర్వాత భారత్ కూడా ఉంటుందని సంబంధిత నివేదికలో డబ్ల్యూఈఎఫ్ పేర్కొంది.

**సోషల్ మొబిలిటీ సూచీ 2020**

| ర్యాంకు | దేశం |
|---|---|
| 1 | డెన్మార్క్ |
| | |

| | |
|---|---|
| 2 | నార్వే |
| 3 | ఫిన్‌లాండ్ |
| 4 | స్వీడెన్ |
| 5 | ఐస్‌లాండ్ |
| 27 | అమెరికా |
| 45 | చైనా |
| 59 | శ్రీలంక |
| 76 | భారత్ |
| 77 | దక్షిణాఫ్రికా |
| 78 | బంగ్లాదేశ్ |
| 79 | పాకిస్థాన్ |
| 80 | కామెరూన్ |
| 81 | సెనెగల్ |
| 82 | కోట్ డి ఐవోరీ |

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : సోషల్ మొబిలిటీ సూచీలో భారత్‌కు 76వ స్థానం

**ఎప్పుడు** : జనవరి 20

**ఎవరు** : వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్)

**ఎక్కడ** : ప్రపంచంలో

## డబ్ల్యూఈఎఫ్ 50వ వార్షిక సదస్సు ప్రారంభం

ప్రపంచ దేశాల అధినేతలు, విధానకర్తలు, వ్యాపార దిగ్గజాలు, ఇతరత్రా ప్రముఖులు హాజరయ్యే వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) 50వ వార్షిక సదస్సు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జనవరి 21న ప్రారంభమైంది. జనవరి 24 వరకు జరగనున్న ఈ సదస్సు సందర్భంగా డబ్ల్యూఈఎఫ్ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ క్లాస్ ష్వాబ్ మాట్లాడారు. వ్యాపార సంస్థలు కేవలం వ్యాపారానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో మెలగాల్సిన అవసరం ఉందన్న ఉద్దేశంతో ఫోరం ఏర్పడిందని, ఇప్పటికీ అదే స్ఫూర్తితో కొనసాగుతోందని ష్వాబ్ చెప్పారు.

**పారదర్శక వాణిజ్యం కోసం కృషి : గోయల్**

పారదర్శకమైన, సమతుల్యమైన వాణిజ్య భాగస్వామ్యాల కోసం భారత్ కృషి చేస్తోందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ డబ్ల్యూఈఎఫ్ వార్షిక సదస్సులో స్పష్టం చేశారు. హిందూ మహాసముద్ర తీర ప్రాంత దేశాల్లో వృద్ధికి ఉన్న అపార అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సహకారం మరింత విస్తృతతం కావాలని పిలుపునిచ్చారు. ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (ఆర్‌సీఈపీ) ప్రస్తుత రూపంలో ఉన్నది భారత్‌కు ఆమోదనీయం కాదన్నారు.

**అన్నింటిలోనూ కృత్రిమ మేధస్సు : కేటీఆర్**

డబ్ల్యూఈఎఫ్ సదస్సులో ఏఐ పరిజ్ఞానంపై జరిగిన చర్చలో తెలంగాణా ఐటీ శాఖ మంత్రి కె.తారక రామారావు మాట్లాడారు. 'కృత్రిమ మేధస్సు (ఏఐ) విప్లవం ప్రభావానికి లోనుకాకుండా ఏ ఒక్క వ్యాపారమూ ఉండదు. ప్రతి వ్యాపార వ్యూహం, విధాన రూపకల్పనలో ఏఐ పరిజ్ఞానం తప్పనిసరి. ప్రభుత్వ, ప్రభుత్వేతర, ఐటీ, నాన్ ఐటీ సంస్థలైనా ఏఐను అనుసరించాల్సిందే. మా కార్యక్రమాలన్నింటిలో ఏఐను అంతర్భాగం చేస్తున్నాం. తెలంగాణ ప్రభుతంవ్వ 2020ను ఏఐకు అంకితం చేసింది' అని కేటీఆర్ తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) 50వ వార్షిక సదస్సు ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 21

**ఎక్కడ** : దావోస్, స్విట్జర్లాండ్

## పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌తో ట్రంప్ సమావేశం

వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యూఈఎఫ్) 50 వార్షిక సమావేశాల్లో పాల్గొన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్థాన్ ప్రధాని

ఇమ్రాన్‌ఖాన్‌తో జనవరి 22న వేరుగా సమావేశం అయ్యారు. కశ్మీర్ వివాదాన్ని పరిష్కరించేందుకు.. అవసరమైతే బాసటగా ఉంటానంటూ ఇమ్రాన్‌ఖాన్‌తో సమావేశంలో ట్రంప్ తెలిపారు. కశ్మీర్ వివాదంపై భారత ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడతానని ఇమ్రాన్‌కు హామీ ఇచ్చారు. కాగా, కశ్మీర్ అంశంలో మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. 'కశ్మీర్ అంశం భారత్-పాక్‌కు సంబంధించింది. దీంట్లో ఎవ్వరి ప్రమేయాన్ని అంగీకరించే ప్రశ్నే లేదు' అని పేర్కొంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌తో సమావేశం

**ఎప్పుడు** : జనవరి 22

**ఎవరు** : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**ఎక్కడ** : దావోస్, స్విట్జర్లాండ్

**ఎందుకు** : వరల్డ్ ఎకనామిక్ ఫోరం(డబ్ల్యూఈఎఫ్) 50 వార్షిక సమావేశాల సందర్భంగా

### డబ్ల్యూఈఎఫ్ పారిశ్రామిక సభ్య దేశంగా భారత్

ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) పునఃనైపుణ్య విప్లవాత్మక కార్యక్రమంలో భారత్ వ్యవస్థాపక సభ్య దేశంగా చేరింది. నాలుగో పారిశ్రామిక విప్లవానికి చేయూతగా 2030 నాటికి 100 కోట్ల మందికి మెరుగైన విద్య, నైపుణ్యాలను అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం.

Compete exams with StudyBizz

### దక్షిణ కొరియా మంత్రితో గోయల్ భేటీ

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న డబ్ల్యూఈఎఫ్ 50వ వార్షిక సదస్సుకు హాజరైన దక్షిణ కొరియా వాణిజ్య మంత్రి యూమైంగ్‌హితో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ జనవరి 22న భేటీ అయ్యారు. వీరి మధ్య ద్వైపాక్షిక వాణిజ్య అంశాలు చర్చకు వచ్చాయి. భారతీయ రైల్వే రంగంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే అంశంపైనా చర్చ నిర్వహించారు. పలు కంపెనీల సీఈవోలూ సమావేశమయ్యారు.

### ఐటీ గవర్నర్ల కమ్యూనిటీ చైర్మన్‌గా విజయ్‌కుమార్

డబ్ల్యూఈఎఫ్ ఐటీ గవర్నర్ల కమ్యూనిటీకి చైర్మన్‌గా హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సీఈవో సీ విజయ్‌కుమార్ పనిచేయనున్నారు. ఈ విషయాన్ని డబ్ల్యూఈఎఫ్ ప్రకటించింది.

### ప్రజాస్వామ్య సూచీలో భారత్‌కు 51వ స్థానం

ది ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్(ఈఐయూ) జనవరి 22న విడుదల చేసిన ప్రపంచ ప్రజాస్వామ్య సూచీ-2019లో భారత్ 51వ స్థానంలో నిలిచింది. 2018తో పోలిస్తే 2019లో భారత్ పది స్థానాలు దిగజారింది. దేశంలో పౌర హక్కులు హరించుకుపోతుండటమే ఇందుకు కారణమని ఈఐయూ వివరించింది. ప్రపంచంలోని 165 స్వతంత్ర దేశాలు, 2 స్వతంత్ర ప్రాంతాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ అమలు తీరుపై ఈఐయూ ఈ అంచనాలను రూపొందించింది. 2018లో ప్రజాస్వామ్య సూచీలో ఈఐయూ భారత్‌కు 7.23 పాయింట్లు ఇవ్వగా 2019కు వచ్చేసరికి 6.90 పాయింట్లు మాత్రమే కేటాయించింది.

**భారత్‌లో బలహీన ప్రజాస్వామ్యం..**

ఎన్నికల ప్రక్రియ, బహుళత్వం, ప్రభుత్వం పనిచేసే విధానం, రాజకీయ భాగస్వామ్యం, రాజకీయ సంస్కృతి, పౌర హక్కులు.. అనే అంశాల ఆధారంగా ఈ ఇండెక్స్‌ను ఈఐయూ రూపొందించింది. ఈ అంశాల్లో వచ్చిన పాయింట్ల ఆధారంగా ఆయా దేశాలను సంపూర్ణ ప్రజాస్వామ్యం (8 కంటే ఎక్కువ పాయింట్లు), బలహీన ప్రజాస్వామ్యం(6 పాయింట్ల కంటే ఎక్కువ.. 8 లేదా అంతకంటే తక్కువ), మిశ్రమ పాలన (4 కంటే ఎక్కువ, 6 కంటే తక్కువ), నియంతృత్వం (4 లేదా అంతకంటే తక్కువ పాయింట్లు). ఇందులో 8 కంటే తక్కువ 6 కంటే ఎక్కువ పాయింట్లు సాధించిన భారత్‌లో బలహీన ప్రజాస్వామ్యం ఉందని తేల్చింది.

**ఈఐయూ ప్రపంచ ప్రజాస్వామ్య సూచీ-2019**

STUDY Bizz
Compete exams with StudyBizz

| **ర్యాంకు** | **దేశం** |
|---|---|
| 1 | నార్వే |
| 2 | ఐస్‌ల్యాండ్ |
| 3 | స్వీడన్ |
| 4 | న్యూజిలాండ్ |
| 5 | ఫిన్‌లాండ్ |
| 51 | భారత్ |
| 52 | బ్రెజిల్ |
| | |

| | |
|---|---|
| 69 | శ్రీలంక |
| 80 | బంగ్లాదేశ్ |
| 108 | పాకిస్థాన్ |
| 134 | రష్యా |
| 153 | చైనా |
| 163 | చాద్ |
| 164 | సిరియా |
| 165 | సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ |
| 166 | రిపబ్లిక్ ఆఫ్ కాంగో |
| 167 | ఉత్తరకొరియా |

STUDY Bizz
Compete exams with StudyBizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ప్రజాస్వామ్య సూచీలో భారత్‌కు 51వ స్థానం

**ఎప్పుడు** : జనవరి 22

**ఎవరు** : ది ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్(ఈఐయూ)

**ఎక్కడ** : ప్రపంచంలో

## జాతీయం

### రుతుపవనాల సూచన తేదీల మార్పు : ఐఎండీ

మారుతున్న వర్షపాతం విధానంతో రుతుపవనాల సూచనల తేదీలలో మార్పులుంటాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) వెల్లడించింది. 2020 ఏడాది నుంచి నైరుతి రుతుపవనాల సూచన తేదీలను ఉపసంహరించుకున్నట్లు ఎర్త్‌సైన్స్ మంత్రిత్వ

శాఖ జనవరి 16న వెల్లడించింది. రుతుపవనాల సూచనల తేదీల మార్పు పంటలు సాగు చేసేందుకు రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని పేర్కొంది. కేరళ మీదుగా నైరుతి రుతుపవనాలు జూన్ 1 నాటికే వస్తాయని, అయితే మిగతా రాష్ట్రాలు, నగరాల్లో ఈ తేదీలో మార్పులుంటాయని తెలిపింది.

ప్రస్తుతం ఐఎండీ అనుసరిస్తున్న విధానంలో.. నాలుగు నెలల నైరుతి రుతుపవనాల సీజన్ ఏటా జూన్ 1న ప్రారంభమై సెప్టెంబర్ 30న ముగుస్తుంది. 1940లలో ఈ తేదీలను ఖరారుచేశారు. ప్రస్తుత తీరుతెన్నులకు అనుగుణంగా దీన్ని మార్చనున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రుతుపవనాల సూచన తేదీల మార్పు

**ఎప్పుడు** : జనవరి 16

**ఎవరు** : ఎర్త్‌సైన్స్ మంత్రిత్వ శాఖ

**ఎక్కడ** : దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో

**ఎందుకు** : మారుతున్న వర్షపాతం విధానం కారణంగా

## అతి పెద్ద టెలికం కంపెనీగా రిలయన్స్ జియో

సబ్‌స్క్రైబర్ల సంఖ్య పరంగా దేశంలోనే అతి పెద్ద టెలికం కంపెనీగా రిలయన్స్ జియో అవతరించింది. టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ గణాంకాల ప్రకారం.. 2019, నవంబర్ చివరినాటికి జియో చందాదారుల సంఖ్య 36.9 కోట్లకు చేరింది. 33.62 కోట్ల చందాదారులతో ఆ తరువాత స్థానంలో వొడాఫోన్ ఐడియా, 32.73 కోట్ల యూజర్లతో ఎయిర్‌టెల్ మూడో స్థానంలో ఉంది. మొత్తం టెలికం యూజర్ల సంఖ్య అక్టోబర్‌లో 120.48 కోట్లు ఉండగా.. నవంబర్ చివరినాటికి 2.4 శాతం తగ్గి 117.58 కోట్లకు పరిమితమైంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అతి పెద్ద టెలికం కంపెనీగా రిలయన్స్ జియో

**ఎప్పుడు** : జనవరి 16

**ఎవరు** : టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్

**ఎక్కడ** : దేశంలో

## కోజికోడ్-ఐఐఎంలో ఇండియన్ థాట్ సదస్సు

కేరళలోని కోజికోడ్-ఐఐఎంలో 'గ్లోబలైజింగ్ ఇండియన్ థాట్' పేరుతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సును ప్రధాని నరేంద్ర

మోదీ జనవరి 16న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. సదస్సును ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ... విశ్వవ్యాప్తమైన హింస, ద్వేషం, ఉగ్రవాదం, ఘర్షణల నుంచి విముక్తి కోరుకునే ప్రపంచ దేశాలకు భారతీయ జీవన విధానం ఒక ఆశారేఖ అని అభివర్ణించారు. శాంతి, సామరస్యపూర్వక జీవన విధానం కారణంగానే భారతీయ నాగరికత వర్ధిల్లిందన్నారు. బల ప్రదర్శన ద్వారా కాకుండా, శాంతి చర్చల ద్వారానే ఘర్షణలను నిరోధించగలమన్నది భారతీయుల విధానమన్నారు. ఈ సందర్భంగా ఐఐఎం క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : గ్లోబలైజింగ్ ఇండియన్ థాట్ పేరుతో సదస్సు ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 16

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎక్కడ** : కోజికోడ్-ఐఐఎం, కేరళ

## క్రియాశీల నగరాల్లో హైదరాబాద్‌కు అగ్రస్థానం

ప్రపంచ క్రియాశీల(డైనమిక్) నగరాల జాబితాలో హైదరాబాద్ వరుసగా మూడో ఏడాది అగ్రస్థానంలో నిలిచింది. ప్రముఖ స్థిరాస్తి అధ్యయన సంస్థ 'జేఎల్ఎల్' రూపొందించిన 'సిటీ మూమెంటమ్ ఇండెక్స్-2020'లో ఈ విషయం వెల్లడైంది. ప్రపంచ వ్యాప్తంగా 130 నగరాలపై అధ్యయనం జరిపి రూపొందించిన ఈ ఇండెక్స్‌ను తెలంగాణ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావు జనవరి 18న హైదాబాద్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2019లో బెంగళూరుతో కలిసి అగ్రస్థానాన్ని పంచుకున్న హైదరాబాద్, 2020లో బెంగళూరును రెండో స్థానంలోకి నెట్టి మళ్లీ మొదటి స్థానాన్ని నిలబెట్టుకోవడం గొప్ప విషయమన్నారు.

సిటీ మూమెంటమ్ ఇండెక్స్-2020లో మొదటి 20 స్థానాల్లో భారత్‌కి చెందిన 7 నగరాలు చోటు సంపాదించాయి. వరుసగా 2, 5, 7, 12, 16, 20 స్థానాల్లో బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, పూణె, కోల్‌కతా, ముంబై నగరాలు నిలిచాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : క్రియాశీల నగరాల్లో హైదరాబాద్‌కు అగ్రస్థానం

**ఎప్పుడు** : జనవరి 18

**ఎవరు** : జేఎల్ఎల్ సిటీ మూమెంటమ్ ఇండెక్స్-2020

**ఎక్కడ** : ప్రపంచంలో

## బిహార్‌లో 5 కోట్ల మంది మానవహారం

పర్యావరణ పరిరక్షణ, సామాజిక రుగ్మతల నిర్మూలన కోసం ప్రభుత్వానికి మద్ధతుగా బిహార్‌లో 5.17 కోట్ల మంది కలిసి జనవరి 19న భారీ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ చైన్ దాదాపు 18,034 కిలోమీటర్ల పొడవుంది. 2017, 18లలో మద్యనిషేధం, వరకట్నం-బాల్యవివాహాల నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన మానవహారం కంటే ఇదే అతిపెద్దది కావడం విశేషం. ఈ మానవహారం పొడవు 2018 కంటే 14 వేల కిలోమీటర్లు, 2017 కంటే 11 వేల కిలోమీటర్లు అధికం. 2017లో మొదటిసారి మొదలైన ఈ మానవ హారం అప్పట్లోనే గిన్నిస్ ప్రపంచ రికార్డుల్లో బంగ్లాదేశ్ రికార్డును అధిగమించిందని అధికారులు పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 5.17 కోట్ల మంది మానవహారం

**ఎప్పుడు** : జనవరి 19

**ఎక్కడ** : బిహార్

**ఎందుకు** : పర్యావరణ పరిరక్షణ, సామాజిక రుగ్మతల నిర్మూలన కోసం

## తాల్కటోరా స్టేడియంలో పరీక్షా పే చర్చా

న్యూఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో జనవరి 20న 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ... విద్యార్థులకు పరీక్షలే ప్రధానం కాదనీ, తమ ఆసక్తులను బట్టి విద్యార్థులు ఎదగాలనీ, సాంకేతికతకు బానిసలు కారాదనీ పేర్కొన్నారు. కార్యక్రమానికి దేశవ్యాప్తంగా హాజరైన విద్యార్థులకు ఆయన కొన్ని సూచనలు చేశారు. పరీక్ష హాలులోకి ప్రవేశించేటప్పుడు ఒత్తిడిని విడనాడాలనీ, ఆత్మ విశ్వాసంతో ఉండి నేర్చుకున్న విషయాలపై దృష్టిసారించాలని ఉద్బోధించారు. పరీక్షల సమయంలో ఒత్తిడి నుంచి ఎలా బయటపడాలో, పరీక్షల్లో సమయపాలనకు ఏం చేయాలో కొన్ని చిట్కాలు చెప్పారు. క్రికెట్ నుంచి మొదలుకొని, చంద్రయాన్ -2 ప్రయోగం వరకు స్వీయ అనుభవాల నుంచి నేర్చుకోవాల్సిన గుణపాఠాలను ప్రస్తావించారు. దాదాపు 2,000 మంది విద్యార్థులు, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : పరీక్షా పే చర్చా కార్యక్రమం

**ఎప్పుడు** : జనవరి 20

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎక్కడ** : తాల్కటోరా స్టేడియం, న్యూఢిల్లీ

**ఎందుకు** : పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడి నుంచి ఎలా బయటపడాలో తెలిపేందుకు

### తంజావూరులో సుఖోయ్30 యుద్ధ విమానాలు

హిందూ మహా సముద్ర జలాలపై పట్టు సాధించేందుకు తంజావూరు బేస్ స్టేషన్‌గా భారత వాయు సేన (ఐఏఎఫ్) బ్రహ్మోస్ క్షిపణులను అమర్చిన సుఖోయ్ యుద్ధవిమానాలను ప్రారంభించింది. టైగర్‌షార్క్ 222 స్క్వాడ్రన్‌కు చెందిన సుఖోయ్30 ఎంకేఐ యుద్ధ విమానాలను తంజావూరు వైమానిక స్థావరంలో చేర్చింది. జనవరి 20న జరిగిన ప్రారంభ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్, ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ రాకేశ్ కుమార్ సింగ్ భదౌరియా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జనరల్ బిపిన్ రావత్ మాట్లాడుతూ.. భారత్-రష్యాల సంయుక్త కృషితో తయారైన బ్రహ్మోస్ క్షిపణులకు సుఖోయ్‌లు తోడై అత్యంత శక్తిమంతంగా మారాయని చెప్పారు. దక్షిణ భారత్‌లో తంజావూర్ వ్యూహాత్మక స్థావరంగా మారనుందని ఐఏఎఫ్ పేర్కొంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ 300 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను బ్రహ్మోస్ క్షిపణులు సులువుగా టార్గెట్ చేయగలవు. సుఖోయ్ విమానాలు ఒక్కసారి ఇంధనం నింపుకుంటే 1500 కిలోమీటర్ల పరిధిలో నిరంతరాయంగా పనిచేసే సామర్థ్యం వీటి సొంతం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : సుఖోయ్30 ఎంకేఐ యుద్ధ విమానాలు ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 20

**ఎవరు** : భారత వాయు సేన (ఐఏఎఫ్)

**ఎక్కడ** : తంజావూరు, తమిళనాడు

**ఎందుకు** : హిందూ మహా సముద్ర జలాలపై పట్టు సాధించేందుకు

Compete exams with StudyBizz

## ప్రాంతీయం

### రబ్బర్‌వుడ్ పరిశ్రమలో థాయ్‌లాండ్ పెట్టుబడులు

తెలంగాణలో రబ్బర్‌వుడ్ పరిశ్రమ రంగంలో థాయ్‌లాండ్ భారీ పెట్టుబడులు పెట్టనుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, పురపాలక మంత్రి కె.తారక రామారావు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జనవరి 18న జరిగిన జరిగిన ఇండియా-థాయ్‌లాండ్ బిజినెస్ మ్యాచింగ్ అండ్ నెట్‌వర్కింగ్ సెమినార్‌లో థాయ్‌లాండ్ ఉప ప్రధాని జురిన్ లక్సనావిసిత్‌తో కలసి తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, పురపాలక మంత్రి కె.తారక రామారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... రబ్బర్‌వుడ్ పరిశ్రమలో థాయ్ ప్రభుత్వ పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణతో పరస్పర అవగాహన ఒప్పందం చేసుకుందన్నారు. రబ్బర్ వుడ్, టింబర్ వుడ్ ఉత్పత్తుల రవాణా కోసం 400 కి.మీ దూరంలో కృష్ణపటం పోర్టు ఉందని, రవాణా సబ్సిడీలు కూడా థాయ్ కంపెనీలకు అందిస్తామన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రబ్బర్‌వుడ్ పరిశ్రమలో పెట్టుబడులు

**ఎప్పుడు** : జనవరి 18

**ఎవరు** : థాయ్‌లాండ్ ప్రభుత్వం

**ఎక్కడ** : తెలంగాణ

## 126వ రాజ్యాంగ సవరణకు శాసనమండలి ఆమోదం

పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన '126వ రాజ్యాంగ సవరణ'కు జనవరి 21న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ ఈ సవరణను ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో దానిని ఆమోదిస్తున్నట్లు మండలి చైర్మన్ షరీఫ్ మొహమ్మద్ అహ్మద్ ప్రకటించారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ సభ్యుల్లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు(ఎస్సీ, ఎస్టీ) రిజర్వేషన్లను పొడిగించేందుకు ఉద్దేశించిన 126వ రాజ్యాంగ సవరణ బిల్లును 2019, డిసెంబర్‌లో పార్లమెంట్ ఆమోదించింది. ఈ బిల్లు ప్రకారం ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు జనవరి 25, 2020తో ముగియనుండగా, వాటిని జనవరి 25, 2030 వరకు పొడిగిస్తారు.

### ఎస్సీ కమిషన్ బిల్లుకు శాసనసభ ఆమోదం

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ బిల్లును ఆంధ్రప్రదేశ్ శాసనసభ జనవరి 21న ఆమోదించింది. గతంలో అసెంబ్లీలో ఆమోదించి పంపిన ఈ బిల్లును శాసన మండలి సవరణలు సిఫార్సు చేసి వెనక్కి పంపిన నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా శాసనసభలో మళ్లీ ఈ బిల్లును ప్రవేశపెట్టింది.

Compete exams with StudyBizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 126వ రాజ్యాంగ సవరణకు ఆమోదం

**ఎప్పుడు** : జనవరి 21

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి

## జగనన్న గోరుముద్ద పేరుతో మధ్యాహ్న భోజనం

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం పేరు మారింది. ఈ పథకాన్ని ఇకపై 'జగనన్న గోరుముద్ద' పేరుతో అమలు చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. విద్యార్థులకు 6 రోజులు విభిన్న రకాల ఆహార పదార్థాలను అందించేలా తీర్చిదిద్దిన ఈ పథకం జనవరి 21 నుంచే ప్రారంభమైందని వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఏటా అదనంగా రూ.344 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఆయాలకు ఇస్తున్న రూ.వెయ్యియని రూ.3 వేలకు పెంచామని పేర్కొన్నారు. మరోవైపు అమ్మఒడి పథకానికి ఏటా రూ.6500 కోట్లు ఖర్చు

చేస్తున్నామన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : జగనన్న గోరుముద్ద పేరుతో మధ్యాహ్న భోజనం

**ఎప్పుడు** : జనవరి 21

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎక్కడ** : ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో

## తెలంగాణలో ఎస్ఈసీసీ పేరుతో కేంద్రం సర్వే

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణుల జీవన ప్రమాణాలపై కేంద్ర ప్రభుత్వం సర్వే చేయనుంది. పదేళ్లలో మారిన ప్రజల స్థితిగతుల గురించి క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టనుంది. సామాజిక, ఆర్థిక, కుల గణన (ఎస్ఈసీసీ) పేరిట ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ జనవరి 21న వెల్లడించింది. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ సహకారంతో 2020, ఏప్రిల్ 14 కల్లా ఈ వివరాలను సేకరించాలని నిర్ణయించింది. ఎస్ఈసీసీ ద్వారా ప్రజలకు అందుతున్న కనీస సేవలు, ప్రభుత్వ పథకాల అమలు, ఇతరత్రా సామాజిక అంశాలపై సమగ్ర సమాచారం సేకరించనున్నారు.

**వివరాల సేకరణకు ప్రత్యేక యాప్..**

ప్రజల వివరాలను నమోదు చేసేందుకు కేంద్రప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. గ్రామీణ ప్రజల సమాచారాన్ని నమోదు చేసేందుకు వెళ్లే ఎన్యూమరేటర్లకు యాప్‌తో కూడిన మొబైల్‌ను అందించనుంది.

STUDY Bizz Compete exams with StudyBizz

**పథకాల అమలు తీరుపై సమీక్ష..**

పదేళ్లకోసారి జనగణన నిర్వహించే కేంద్రం.. అదే సమయంలో దశాబ్ద కాలంలో ప్రజల జీవన ప్రమాణాలు ఏ మేరకు మెరుగయ్యాయి? ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల దరికి చేరుతున్నాయా? అనేది అంచనా వేసేందుకు సామాజిక, ఆర్థిక, కుల గణన నిర్వహిస్తోంది. ఈ డేటా ప్రాతిపదికగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేస్తాయి. పథకాల అమలు తీరును సమీక్షించి కొత్త వాటికి రూపకల్పన చేస్తాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : సామాజిక, ఆర్థిక, కుల గణన (ఎస్ఈసీసీ) పేరిట ఇంటింటి సర్వే

**ఎప్పుడు** : జనవరి 21

**ఎవరు** : కేంద్రప్రభుత్వం

**ఎక్కడ** : తెలంగాణ

**ఎందుకు** : పదేళ్లలో మారిన ప్రజల స్థితిగతుల గురించి క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు

## పరిపాలన, అభివృద్ధి వికేంద్రీకరణకు అసెంబ్లీ ఆమోదం

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, పరిపాలన వికేంద్రీకరణకు ఉద్దేశించిన 'ఏపీ వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి బిల్లు-2020'కు ఆంధ్రప్రదేశ్ శాసనసభ జనవరి 20న ఆమోదం తెలిపింది. అలాగే సీఆర్‌డీఏ చట్టాన్ని రద్దు చేస్తూ ఆ స్థానంలో అమరావతి మెట్రోపాలిటన్ అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏఎంఆర్‌డీఏ) ఏర్పాటుకు ఉద్దేశించిన బిల్లును కూడా శాసనసభ ఆమోదించింది.

**ఏపీ వికేంద్రీకరణ బిల్లు ప్రకారం..** విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) పరిధిలో కార్యనిర్వాహక రాజధానిని, అమరావతి మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఏఎంఆర్‌డీఏ) పరిధిలో శాసన రాజధానిని, కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేంద్రంగా జ్యుడిషియల్ రాజధానిని ఏర్పాటు చేస్తారు. అలాగే ప్రాంతీయ ప్రణాళిక అభివృద్ధి బోర్డులు ఏర్పాటు చేస్తారు.

**శాసన రాజధానిలో..**

ఏఎంఆర్‌డీఏ పరిధిలోని శాసనపరమైన రాజధాని అమరావతిలో శాసనసభ, శాసనమండలి ఉంటాయి.

**పరిపాలనా రాజధానిలో..**

పరిపాలనా రాజధాని విశాఖపట్నంలో రాజ్‌భవన్, సచివాలయం, ప్రభుత్వ

శాఖల శాఖాధిపతుల కార్యాలయాలు ఉంటాయి.

**జ్యుడిషియల్ రాజధానిలో..**

హైకోర్టు ప్రధాన కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేస్తారు. రాష్ట్ర న్యాయ సంబంధమైన సంస్థలన్నీ సాధ్యమైనంత వరకూ కర్నూలులోనే ఉంటాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఏపీ వికేంద్రీకరణ, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి బిల్లు-2020కు ఆమోదం

**ఎప్పుడు** : జనవరి 21

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఎందుకు** : రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, పరిపాలన వికేంద్రీకరణకు

## తెలంగాణలో పిరమాల్ ఔషధ పరిశ్రమ విస్తరణ

ప్రముఖ పారిశ్రామిక గ్రూప్ పిరమాల్ తెలంగాణ రాష్ట్రంలో తనకున్న ఔషధ పరిశ్రమ విస్తరణకు వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు వెళ్లిన రాష్ట్ర

Study Bizz
Compete exams with StudyBizz

పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావు జనవరి 22న అక్కడ పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. కేటీఆర్‌తో పిరమాల్ గ్రూప్ ఛైర్మన్ అజయ్ సమావేశమైన అనంతరం ఆ సంస్థ ఈ మేరకు నిర్ణయాన్ని ప్రకటించింది. ఇప్పటికే తమ కంపెనీలో 1,400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, రూ.500 కోట్ల పెట్టుబడి ద్వారా మరో 500 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఔషధ పరిశ్రమ విస్తరణకు రూ.500 కోట్ల పెట్టుబడి

**ఎప్పుడు** : జనవరి 22

**ఎవరు** : పిరమాల్ గ్రూప్

**ఎక్కడ** : తెలంగాణ

## ఏపీలో 11,158 రైతు భరోసా కేంద్రాలు

రైతులకు అన్ని విధాలా అండగా ఉండేందుకు వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి 11,158 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. విత్తనం దగ్గర నుంచి పంట అమ్ముకునే వరకు రైతుకు అవసరమైన సాయాన్ని ఈ కేంద్రాల ద్వారా తమ ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామ సచివాలయం పక్కనే రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 22న అసెంబ్లీలో రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుపై జరిగిన చర్చలో సీఎం ఈ మేరకు వివరించారు. ఈ కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయంతో పాటు వ్యవసాయ సూచనలు, పండిన పంట కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

**ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై సమగ్ర విచారణ**

రాజధాని అమరావతి భూముల కొనుగోళ్లలో జరిగిన ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై సమగ్ర విచారణ జరిపించాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ జనవరి 22న ఆమోదం తెలిపింది. హోంమంత్రి మేకతోటి సుచరిత ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ భూ కుంభకోణంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ ప్రాథమికంగా 4,070 ఎకరాల్లో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగినట్టు నిర్ధారించి దీనిపై మరింత సమగ్ర దర్యాప్తు చేయాల్సిన అవసరముందని సూచించిందని తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 11,158 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు

**ఎప్పుడు** : జనవరి 22

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ఎక్కడ** : ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా

**ఎందుకు** : రైతులకు అన్ని విధాలా సాయం అందించేందుకు

## ద్వైపాక్షికం

### భారత్, నేపాల్ మధ్య కొత్త చెక్‌పోస్ట్ ప్రారంభం

భారత్-నేపాల్ సరిహద్దుల్లో భారత్ సాయంతో నేపాల్ నిర్మించిన 'జోగ్‌బని-బిరాట్‌నగర్' ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ ప్రారంభమైంది. ఈ చెక్‌పోస్ట్‌ను వీడియో లింక్ ద్వారా జనవరి 21న ఇరుదేశాల ప్రధానులు నరేంద్ర మోదీ, కేపీ శర్మ ఓలి సంయుక్తంగా ప్రారంభించారు. ద్వైపాక్షిక వాణిజ్య వృద్ధి, ఇరుదేశాల ప్రజల మధ్య ప్రత్యక్ష సంబంధాలు లక్ష్యంగా ఈ చెక్‌పోస్ట్‌ను రూపొందించారు. 260 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ చెక్‌పోస్ట్ నిర్మాణం కోసం భారత్ రూ. 140 కోట్ల ఆర్థిక సాయాన్ని నేపాల్‌కు అందించింది.

చెక్‌పోస్ట్ ప్రారంభించిన అనంతరం మోదీ మాట్లాడుతూ.. స్నేహపూర్వక పొరుగు దేశాలతో సత్సంబంధాలకు భారత్ కట్టుబడి ఉందన్నారు. ఆ దేశాలతో వాణిజ్య, సాంస్కృతిక, విద్యావిషయక సంబంధాలు మెరుగుపడే దిశగా భారత్ చర్యలు తీసుకోవడం కొనసాగిస్తుందన్నారు. భారత ప్రధానికి నేపాల్ పీఎం కేపీ శర్మ ఓలి కృతజ్ఞతలు తెలిపారు. మోదీని నేపాల్‌లో పర్యటించాల్సిందిగా ఆహ్వానించారు.

Compete exams with StudyBizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత్-నేపాల్ సరిహద్దుల్లో ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 21

**ఎవరు** : నరేంద్ర మోదీ, కేపీ శర్మ ఓలి

**ఎక్కడ** : జోగ్‌బని-బిరాట్‌నగర్

**ఎందుకు** : ద్వైపాక్షిక వాణిజ్య వృద్ధి, ఇరుదేశాల ప్రజల మధ్య ప్రత్యక్ష సంబంధాలు లక్ష్యంగా

### ఖనిజ సంపదపై భారత్, బ్రెజిల్ సహకారం

ఖనిజ సంపదపై భారత్, బ్రెజిల్ పరస్పర సహకారానికి మార్గం సుగమం అయ్యింది. ఈ మేరకు రెండు దేశాల మధ్య ఒప్పందం చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం జనవరి 22న ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ వ్యవహారాల కమిటీ ఈ మేరకు తన అంగీకారం తెలిపినట్లు మైన్స్ మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

### హిందుస్తాన్ ఫ్లోరోకార్బన్స్ మూసివేత

ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్తాన్ ఫ్లోరోకార్బన్స్ లిమిటెడ్ మూసివేతకూ కేంద్రం ప్రభుతం్వ నిర్ణయం తీసుకుంది. ఇందులో 88 మంది విధులు నిర్వహిస్తున్నారు. 2013-14 నుంచీ ఈ సంస్థ నష్టాల్లో ఉంది.

## ఆర్థికం

### అయిదేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు: అమెజాన్

వచ్చే అయిదేళ్లలో భారత్‌లో 10 లక్షల ఉద్యోగాలు కల్పించనున్నట్లు అమెరికాకు చెందిన ఆన్‌లైన్ షాపింగ్ దిగ్గజం అమెజాన్ సీఈవో జెఫ్ బెజోస్ వెల్లడించారు. ఐటీ, నైపుణ్యాల అభివృద్ధి, కంటెంట్ క్రియేషన్, రిటైల్, లాజిస్టిక్స్, తయారీ తదితర రంగాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ కొత్త కొలువులు రానున్నట్లు వివరించారు. మూడు రోజుల భారత పర్యటనకు వచ్చిన బెజోస్ జనవరి 17న ఈ మేరకు తమ ప్రణాళికలను ప్రకటించారు. ఇప్పటికే కల్పించిన ఏడు లక్షల ఉద్యోగాలకు ఇవి అదనమన్నారు.

భారత్‌లో చిన్న, మధ్య తరహా సంస్థ(ఎస్ఎంఈ) లు ఆన్‌లైన్ బాట పట్టేలా తోడ్పాటు అందించేందుకు సుమారు రూ. 7,000 కోట్ల మేర ఇన్వెస్ట్ చేయనున్నట్లు, 2025 నాటికి 10 బిలియన్ డాలర్ల విలువ చేసే మేడిన్ ఇండియా ఉత్పత్తులను ఎగుమతి చేయనున్నట్లు బెజోస్ ఇప్పటికే ప్రకటించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అయిదేళ్లలో 10 లక్షల ఉద్యోగాలు సృష్టి

**ఎప్పుడు** : జనవరి 17

**ఎవరు** : అమెజాన్ సీఈవో జెఫ్ బెజోస్

**ఎక్కడ** : భారత్

STUDY Bizz
Compete exams with StudyBizz

### ఐరాస 2020 ఆర్థిక నివేదిక విడుదల

ఐక్యరాజ్యసమితి 'ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అవకాశాలు 2020' పేరుతో రూపొందించిన నివేదిక జనవరి 17న విడుదలైంది. భారత్ భారీ ఆర్థిక వృద్ధి సాధనకు వ్యవస్థాగత సంస్కరణల కొనసాగింపు అవసరమని ఈ నివేదిక పేర్కొంది. ఒకవైపు సంస్థాగత, రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌లకు సంబంధించి వ్యవస్థాగత సంస్కరణలు మరోవైపు ప్రభుత్వ వ్యయాల ద్వారా మందగమనంలో ఉన్న ఆర్థిక వృద్ధిని మెరుగుపరచవచ్చని సూచించింది.

**ఐరాస 2020 ఆర్థిక నివేదిక - ముఖ్యాంశాలు**

- 2018లో భారత్ వృద్ధి 6.8 శాతం. 2019లో ఇది 5.7 శాతానికి తగ్గింది. 2020లో వృద్ధి 6.6 శాతానికి రికవరీ కావచ్చు. అయితే భారీ వృద్ధికి మాత్రం రెగ్యులేటరీ, సంస్థాగత సంస్కరణలు కీలకం.
- చైనా వృద్ధి 2019లో 6.1 శాతం, 2020లో 6 శాతంగా ఉండొచ్చు.
- భారత్‌లో 2019-20 ఆర్థిక సంవత్సరం జీడీపీ వృద్ధి రేటు 5 శాతం, 2020-21 ఆర్థిక సంవత్సరం లో 5.8-5.9 శాతం శ్రేణిలో నమోదయ్యే అవకాశం ఉంది.
- ప్రతి ఐదు దేశాల్లో ఒకదేశం తలసరి ఆదాయం 2020 ఏడాది స్థిరంగా ఉండడమో లేక తగ్గుతుండడమో జరిగే అవకాశం ఉంది. అయితే తలసరి ఆదాయం 4 శాతం పైగా పెరిగే అవకాశం ఉన్న దేశాల్లో భారత్ ఒకటి.
- ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక బలహీనత సుస్థిరాభివృద్ధికి తీవ్ర విఘాతం కలిగించే అవకాశం ఉంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ప్రపంచ ఆర్థిక పరిస్థితి, అవకాశాలు 2020 నివేదిక విడుదల

**ఎప్పుడు** : జనవరి 17

**ఎవరు** : ఐక్యరాజ్యసమితి

**2020-21 బడ్జెట్ పత్రాల ముద్రణ ప్రారంభం**

సాంప్రదాయక హల్వా రుచుల ఆస్వాదనతో వచ్చే ఆర్థిక సంవత్సరం (2020-2021) బడ్జెట్ పత్రాల ముద్రణ ప్రక్రియ జనవరి 20న ప్రారంభమైంది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, సహాయమంత్రి అనురాగ్ ఠాకూర్, ఫైనాన్స్ కార్యదర్శి రాజీవ్ కుమార్, రెవెన్యూ సెక్రటరీ అజయ్ భూషణ్ పాండే, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అతను చక్రవర్తి 'బడ్జెట్ హల్వా ఉత్సవం' కార్యక్రమంలో పాల్గొన్నారు. 2020, ఫిబ్రవరి 1వ తేదీన సీతారామన్ 2020-21 ఫైనాన్స్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. నరేంద్ర మోదీ రెండవసారి ప్రధానిగా అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత సమర్పిస్తున్న రెండవ బడ్జెట్ ఇది.

బడ్జెట్ హల్వా ఉత్సవం భాగంగా పెద్ద కడాయిలో హల్వాను తయారు చేసి, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు, బడ్జెట్ తయారీకి సంబంధించిన సిబ్బందికి వడ్డించారు. ఈ సిబ్బంది... బడ్జెట్ తయారీ నుంచి లోక్‌సభలో ప్రవేశపెట్టేవరకూ ఆర్థిక మంత్రిత్వ శాఖ భవనంలోనే ఉంటారు. బయటి ప్రపంచంతో వారికి ఎలాంటి సంబంధాలు ఉండవు. పలువురు ఉన్నతాధికారులకు మాత్రమే ఇంటికి వెళ్లడానికి అనుమతి ఉంటుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020-21 బడ్జెట్ పత్రాల ముద్రణ ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 20

**ఎవరు** : కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**ఎక్కడ** : న్యూఢిల్లీ

**ఆర్థిక అసమానతలపై ఆక్స్‌ఫామ్ నివేదిక విడుదల**

ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో సామాన్యుల పక్షం వహించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ మానవ హక్కుల సంస్థ ఆక్స్‌ఫామ్ ఒక నివేదికను రూపొందించింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) 50వ వార్షిక సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా 'టైమ్ టు కేర్' పేరిట ఆక్స్‌ఫామ్ జనవరి 20న ఈ నివేదికను విడుదల చేసింది.

**టైమ్ టు కేర్‌లోని ప్రధానాంశాలు..**

- ప్రపంచ జనాభాలో సుమారు 60 శాతం (460 కోట్లు) ప్రజలకు మించిన సంపద 2,153 మంది బిలియనీర్ల దగ్గర ఉంది.
- మొత్తం ఆఫ్రికాలో మహిళల దగ్గరున్న సంపద కన్నా ప్రపంచంలో టాప్ 22 మంది బిలియనీర్ల వద్ద ఉన్న సంపదే ఎక్కువ.
- భారతదేశ జనాభాలో 70 శాతం (సుమారు 95.3 కోట్ల మంది) జనాభాతో పోలిస్తే 1 శాతం కుబేరుల సంపద ఏకంగా నాలుగు రెట్లు పైగా ఉంది. దేశీయంగా 63 మంది బిలియనీర్ల మొత్తం సంపద విలువ.. పూర్తి ఆర్థిక సంవత్సర బడ్జెట్ పరిమాణాన్ని (2018-19లో రూ. 24.42 లక్షల కోట్లు) మించింది.
- మహిళలు, బాలికలు రోజుకు 326 కోట్ల గంటల పనిని ఎలాంటి భత్యాలు లేకుండా చేస్తున్నారు. దీనికి లెక్కగడితే ఏటా రూ. 19 లక్షల కోట్లవుతుంది. ఇది 2019లో దేశ విద్యారంగానికి కేటాయించిన మొత్తం బడ్జెట్ (రూ. 93,000 కోట్లు)కు 20 రెట్లు ఎక్కువ.
- సంక్షేమ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచడంద్వారా 1.1 కోట్ల మేర కొత్త ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. తద్వారా 2018లో కోల్పోయిన 1.1 కోట్ల ఉద్యోగాలను తిరిగి సృష్టించవచ్చు.
- వచ్చే 10 ఏళ్ల పాటు ఒక్క శాతం కుబేరులు తమ సంపదపై అదనంగా కేవలం 0.5 శాతం పన్ను చెల్లించిన పక్షంలో.. వృద్ధులు, బాలల సంక్షేమం, విద్యా, వైద్య వంటి రంగాల్లో 11.7 కోట్ల పైచిలుకు ఉద్యోగాల కల్పనకు అవసరమైన పెట్టుబడులకు సరిసమానంగా ఉంటుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : టైమ్ టు కేర్ పేరుతో నివేదిక విడుదల

**ఎప్పుడు** : జనవరి 20

**ఎవరు** : మానవ హక్కుల సంస్థ ఆక్స్‌ఫామ్

**ఎందుకు** : ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో

## భారత్ వృద్ధి 4.8 శాతమే : ఐఎంఎఫ్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2019-2020లో భారత్ ఆర్థికవృద్ధి రేటు 4.8 శాతమే నమోదవుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనావేసింది. ఇంతక్రితం ఈ వృద్ధి అంచనా 6.1 శాతం. వరల్డ్ ఎకనమిక్ అవుట్‌లుక్ (డబ్ల్యూఈఓ) తాజా అంచనాలను ఐఎంఎఫ్ చీఫ్ ఎకనమిస్ట్ గీతా గోపీనాథ్ జనవరి 20న స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వెల్లడించారు. భారత్‌లో గ్రామీణ డిమాండ్ వృద్ధి పడిపోయిందని, బ్యాంకింగ్ రుణ వృద్ధి మందగించిందనీ గీతా పేర్కొన్నారు. ఆయా కారణాలు భారత్ వృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయన్నారు.

**2020-21లో 5.8 శాతం..**

2020-21లో భారత్ వృద్ధి 5.8 శాతానికి, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతానికి పెరిగే అవకాశం ఉందని కూడా ఐఎంఎఫ్ అంచనావేసింది. ఇక 2019లో అంతర్జాతీయ వృద్ధి 2.9 శాతంగా ఉంటుందన్నది ఐఎంఎఫ్ అంచనా. ఇంతక్రితం ఈ అంచనా 3 శాతం. అటుపై రెండు సంవత్సరాల్లో ఈ వృద్ధిరేటు వరుసగా 3.3 శాతం, 3.4 శాతానికి పెరుగుతుందని ఐఎంఎఫ్ తన తాజా అంచనాల్లో పేర్కొంది.

STUDY Bizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2019-2020లో భారత్ ఆర్థికవృద్ధి రేటు 4.8 శాతమే

**ఎప్పుడు** : జనవరి 20

Compete exams with StudyBizz

**ఎవరు** : వరల్డ్ ఎకనమిక్ అవుట్‌లుక్ (డబ్ల్యూఈఓ)

**ఎందుకు** : గ్రామీణ డిమాండ్ వృద్ధి పడిపోవడం, బ్యాంకింగ్ రుణ వృద్ధి మందగించడం వంటి కారణాల వల్ల

## ఇళ్ల ధరల వృద్ధిలో బుడాపెస్ట్‌కు తొలి స్థానం

ప్రపంచవ్యాప్తంగా ఇళ్ల ధరల వృద్ధిలో హంగేరీలోని బుడాపెస్ట్ తొలి స్థానంలో నిలిచింది. ఇక్కడ ఇళ్ల ధరల వృద్ధి 24 శాతంగా ఉంది. బుడాపెస్ట్ తర్వాత చైనాలోని జియాన్, యూహాన్ నగరాలున్నాయి. ఈ ప్రాంతాల్లో వరుసగా 15.9 శాతం, 14.9 శాతం ధరల వృద్ధి ఉంది. గ్లోబల్ ప్రాపర్టీ కన్సల్టెంట్ నైట్‌ఫ్రాంక్ జనవరి 21న విడుదల చేసిన 'ఇళ్ల ధరల వృద్ధి నివేదిక'లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. 2019, జూలై -సెప్టెంబర్ (క్యూ3) మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా 150 నగరాల్లో సర్వే నిర్వహించి ఈ నివేదికను రూపొందించారు.

**హైదరాబాద్‌కు 14వ స్థానం..**

ప్రపంచవ్యాప్తంగా ఇళ్ల ధరల వృద్ధిలో హైదరాబాద్ 14వ స్థానంలో నిలిచింది. మన దేశం నుంచి టాప్-20లో చోటు

దక్కించుకున్న ఏకైక నగరం భాగ్యనగరమే. హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు 9 శాతం వృద్ధి చెందాయి. హైదరాబాద్ తర్వాత 73వ స్థానంలో ఢిల్లీ(3.2 శాతం ధరల వృద్ధి), 94వ స్థానంలో బెంగళూరు (2 శాతం), 108వ స్థానంలో అహ్మదాబాద్(1.1 శాతం) ఉన్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఇళ్ల ధరల వృద్ధిలో బుడాపెస్ట్‌కు తొలి స్థానం

**ఎప్పుడు** : జనవరి 21

**ఎవరు** : గ్లోబల్ ప్రాపర్టీ కన్సల్టెంట్ నైట్‌ఫ్రాంక్

**ఎక్కడ** : ప్రపంచంలో

### భారత్‌లో ఎన్‌టీటీ 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి

జపాన్‌కి చెందిన టెక్ దిగ్గజం ఎన్‌టీటీ గ్రూప్ భారత్‌లో వచ్చే నాలుగేళ్లలో గణనీయంగా పెట్టుబడులు పెట్టనుంది. అంతర్జాతీయంగా నాలుగు ప్రాంతాల్లో డేటా సెంటర్ల ఏర్పాటుపై దాదాపు 7 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు సంస్థ సీఈవో (గ్లోబల్ డేటా సెంటర్స్ భారత విభాగం) శరద్ సంఘి జనవరి 22న తెలిపారు. ఇందులో 1.5 బిలియన్ డాలర్లు (రూ. 11,000 కోట్లు) భారత్‌లో ఇన్వెస్ట్ చేయనున్నట్లు సూచనప్రాయంగా పేర్కొన్నారు.

### హైదరాబాద్‌లో ఎస్అండ్‌పీ గ్లోబల్ కొత్త ఆఫీస్

రేటింగ్స, అనలిటిక్స్, డేటా సేవల్లో ఉన్న ఎస్అండ్‌పీ గ్లోబల్ హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించింది. స్కైవ్యూ భవనంలో 2.41 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇది ఏర్పాటైంది. ఈ భవంతికి యూఎస్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ గోల్డ్ రేటెడ్ లీడ్ ధ్రువీకరణ ఉందని కంపెనీ తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడి

**ఎప్పుడు** : జనవరి 22

**ఎవరు** : ఎన్‌టీటీ గ్రూప్

**ఎక్కడ** : భారత్

**ఎందుకు** : డేటా సెంటర్ల ఏర్పాటుకు

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### సముద్రపు నీటి నుంచి హైడ్రోజన్ ఇంధనం

సముద్ర జలాల నుంచి చౌకగా హైడ్రోజన్‌ను తయారు చేసేందుకు ఐఐటీ మద్రాస్ శాస్త్రవేత్తలు ఓ వినూత్నమైన పరికరాన్ని అభివృద్ధి చేశారు. కాలుష్యం లేని, సమర్థమైన ఇంధనంగా హైడ్రోజన్‌కు పేరున్న సంగతి తెలిసిందే. నిల్వ, రవాణాల్లో సమస్యలున్న నేపథ్యంలో ఆ వాయువు విస్తృతత వాడకం సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో ఐఐటీ మద్రాస్ శాస్త్రవేత్తలు ఎప్పుడు అవసరమైతే అప్పుడు హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసే పరికరాన్ని తయారు చేశారు. వేడి, విద్యుత్తు, సూర్యరశ్మి వంటి వాటి అవసరమేమీ లేకుండా, పర్యావరణ హితమైన పదార్థంతోనే ఇదంతా జరుగుతూండటం విశేషమని శాస్త్రవేత్త మాలెక్ తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వినూత్నమైన పరికరం అభివృద్ధి

**ఎప్పుడు** : జనవరి 16

**ఎవరు** : ఐఐటీ మద్రాస్ శాస్త్రవేత్తలు

**ఎందుకు** : సముద్ర జలాల నుంచి చౌకగా హైడ్రోజన్‌ను తయారు చేసేందుకు

## జీశాట్-30 ప్రయోగం విజయవంతం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన 'జీ శాట్-30' ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. 3,357 కిలోలు బరువు కలిగిన సమాచార ఉపగ్రహం జీశాట్-30ని జనవరి 17న ఫ్రెంచ్ గయానా కౌరు అంతరిక్ష కేంద్రం నుంచి ఏరియన్5 రాకెట్ ద్వారా ప్రయోగించారు. 38 నిమిషాల 25 సెకండ్ల తరువాత ఉపగ్రహం క్షేమంగా భూస్థిర బదిలీ కక్ష్యను చేరింది. అత్యున్నత నాణ్యతతో కూడిన టీవీ, టెలీకం, బ్రాడ్‌కాస్టింగ్ సేవలు లక్ష్యంగా జీ శాట్-30ని రూపొందించారు.

STUDY Bizz Compete exams with StudyBizz

### ఎంసీఎఫ్ ఆధీనంలోకి..

జీ శాట్-30 ఉపగ్రహం కక్ష్యకు చేరగానే కర్ణాటకలోని హసన్‌లో ఉన్న ఇస్రో మాస్టర్ కమాండ్ ఫెసిలిటీ(ఎంసీఎఫ్) దానిని తన ఆధీనంలోకి తీసుకుంది. ఉపగ్రహ ప్రాథమిక పనితీరును పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేసింది. రానున్న రోజుల్లో క్రమంగా జీశాట్ ఉపగ్రహాన్ని భూమధ్యరేఖకు 36 వేల కిమీల ఎత్తులో ఉన్న భూ స్థిర కక్ష్యలోకి చేరుస్తారు. ఆ తరువాత ఆ ఉపగ్రహం తన విధులను నిర్వర్తించడం ప్రారంభిస్తుంది.

### జీ శాట్-30 ఉపగ్రహ విశేషాలు

- బెంగళూరులోని ప్రొఫెసర్ యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో జీశాట్-30ని ఇస్రో రూపొందించింది.
- ఈ ఉపగ్రహంలో 12సీ, 12కేయూ బ్యాండ్ ట్రాన్స్ పాండర్లను పొందుపర్చారు. కేయూ బ్యాండ్ల ద్వారా భారత్‌కు, సీ బ్యాండ్ల ద్వారా ఆస్ట్రేలియా, పలు ఆసియా దేశాలు, గల్ఫ్ దేశాలకు సమాచార సేవలందుతాయి.

- డీటీహెచ్, టీవీ అప్‌లింక్ సహా ఏటీఎం, స్టాక్ ఎక్స్ఛేంజ్, టెలిపోర్ట్ సర్వీసెస్, డిజిటల్ సాటిలైట్ న్యూస్ గాదరింగ్, ఈ గవర్నెన్స్, డేటా ట్రాన్స్ ఫర్ తదితర వీసాట్ అవసరాలను జీశాట్-30 దాదాపు 15 ఏళ్లపాటు తీర్చగలదు.
- ఇన్‌శాట్ - 4ఏకు ఈ జీశాట్-30 ప్రత్యామ్నాయమని ఇస్రో పేర్కొంది. 2005లో ప్రయోగించిన ఇన్‌శాట్- 4ఏ కాలపరిమితి త్వరలో ముగియనుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : జీ శాట్-30 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం

**ఎప్పుడు** : జనవరి 17

**ఎవరు** : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)

**ఎక్కడ** : ఫ్రెంచ్ గయానా కౌరు అంతరిక్ష కేంద్రం

**ఎందుకు** : అత్యున్నత నాణ్యతతో కూడిన టీవీ, టెలీకం, బ్రాడ్‌కాస్టింగ్ సేవలు లక్ష్యంగా

## చైనాలో ప్రమాదకర కరోనా వైరస్ వ్యాప్తి

చైనాలో ప్రమాదకర 'నావల్ కరోనా' వైరస్ వ్యాప్తి చెందుతోంది. చైనాలో ఈ వైరస్ 41 మందికి సోకగా, ఒకరు మృతి చెందారని ఆదేశం జనవరి 11న ప్రకటించింది. కరోనా వైరస్ వ్యాప్తికి చైనాలోని ఉహాన్ నగరం ప్రధాన కేంద్రంగా ఉందని భావిస్తున్నారు. 2002-2003 మధ్య చైనాలో 349 మంది, హాంకాంగ్‌లో 299 మంది మరణాలకు కారణమైన 'సార్స్ (సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ సిండ్రోమ్)' సూక్ష్మజీవి జాతికి చెందిన వైరస్ ఇది. ప్రపంచ వ్యాప్తంగా ఈ వైరస్ లేనప్పటికీ చైనాలో ఒకరి నుంచి ఒకరికి దగ్గు, తుమ్ముల ద్వారా కూడా ఈ వ్యాధి సోకుతోందని గుర్తించారు.

**హెచ్చరికలు**

కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చైనా వెళ్లే భారతీయులకు కేంద్రప్రభుత్వ హెచ్చరికలు జారీ చేసింది. అంతేగాక చైనా నుంచి తిరిగివస్తున్న యాత్రికులను కేంద్ర ఆరోగ్య శాఖ థర్మల్ స్కానర్లతో పరీక్షిస్తోంది.

**సూచనలు**

వైరస్ గురించి ఎక్కువగా తెలియకపోయినప్పటికీ కొన్ని జాగ్రత్తలను భారత ప్రభుత్వ సూచిస్తోంది. చైనాకు వెళ్తే పొలాలకు, జంతుశాలలకు, జంతువధ స్థానాలకు వెళ్లవద్దని తెలిపింది. మాంసానికి దూరంగా ఉండాలని, ఒకవేళ తినాల్సి వస్తే బాగా ఉడికించిన మాంసాన్ని తీసుకోవాల్సిందిగా సూచించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ప్రమాదకర 'నావల్ కరోనా' వైరస్ వ్యాప్తి

**ఎప్పుడు** : జనవరి 17

**ఎక్కడ** : చైనా

## డెంగ్యూ వైరస్ నిరోధక దోమల సృష్టి

ప్రాణాంతక డెంగ్యూ వైరస్ నిరోధక దోమలను శాస్త్రవేత్తలు సృష్టించారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, వాండర్‌బిల్ట్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల బృందం డెంగ్యూ వైరస్‌ను నిరోధించే ప్రతిరక్షకాన్ని(యాంటీబాడీ) గుర్తించారు. డెంగ్యూని వ్యాప్తి చేసే ఆడ ఈడిస్ ఈజిప్టి దోమల్లో నాలుగు రకాల డెంగ్యూని నిరోధించే లక్షణాలతో ఈ 'కార్గో' యాంటీబాడీని అభివృద్ధి చేశారు. 'ఈ యాంటీబాటీ దోమల్లో డెంగ్యూ వైరస్ వృద్ధి చెందకుండా చూస్తుంది. దాంతో ఆ వైరస్ మనుషుల్లోకి ట్రాన్స్ ఫర్ కాదు' అని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా అసోసియేట్ ప్రొఫెసర్ ఒమర్ అక్బరి వివరించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : డెంగ్యూ వైరస్ నిరోధక దోమల సృష్టి

**ఎప్పుడు** : జనవరి 17

**ఎవరు** : యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, వాండర్‌బిల్ట్ యూనివర్సిటీ

## కే-4 అణు క్షిపణి పరీక్ష విజయవంతం

జలాంతర్గాముల నుంచి ప్రయోగించే కే-4 బాలిస్టిక్ క్షిపణిని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో) విజయవంతంగా పరీక్షించింది. 3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల ఈ క్షిపణిని ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం సముద్ర తీరం నుంచి జనవరి 19న ప్రయోగించారు. 2,500 కేజీల బరువున్న అణ్వాయుధాలను కే-4 క్షిపణి నుంచి ప్రయోగించవచ్చు. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన ఈ క్షిపణులను అరిహంత్ రకం అణు జలాంతర్గాముల్లో మోహరించనున్నారు. వీటి చేరికతో జలాంతర్గాముల నుంచి శత్రు సామర్థ్యాన్ని దెబ్బతీయగల పాటవం మరింత మెరుగైనట్లేనని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : కే-4 అణు క్షిపణి పరీక్ష విజయవంతం

**ఎప్పుడు** : జనవరి 19

**ఎవరు** : రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో)

**ఎక్కడ** : విశాఖపట్నం తీరం, ఆంధ్రప్రదేశ్

## వాతావరణ శాస్త్రంపై భారతీయుల్లో విశ్వాసం

STUDY Bizz
Compete exams with Study Bizz

గ్లోబల్ వార్మింగ్ పరిస్థితుల నేపథ్యంలో వాతావరణ శాస్త్రం పట్ల సగానికి సగం దేశాలు విశ్వాసం కోల్పోతున్నట్లు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) వెల్లడించింది. అయితే భారతీయులు మాత్రం వాతావరణ శాస్త్రం పట్ల అత్యంత విశ్వాసంతో ఉన్నారని తెలిపింది. జనవరి 21న విడుదల చేసిన 'ప్రపంచ వాతావరణ శాస్త్ర సర్వే'లో డబ్ల్యూఈఎఫ్ ఈ మేరకు పేర్కొంది. ఈ సర్వే ప్రకారం వాతావరణ శాస్త్రాన్ని నమ్మిన దేశాల్లో భారత్ మొదటి స్థానంలో, బంగ్లాదేశ్ రెండో స్థానంలో ఉన్నాయి.

ప్రపంచ వాతావరణ శాస్త్ర సర్వేను శాప్, క్వాలట్రిక్స్ సంస్థలతో కలిసి వరల్డ్ ఎకానమిక్ ఫోరం నిర్వహించింది. మొత్తం 30 దేశాల్లో, 10,500 మందిని ప్రశ్నించింది. ప్రపంచ ఆర్థిక సమాఖ్య 50వ వార్షిక సదస్సుని పురస్కరించుకొని ఈ అధ్యయనం చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వాతావరణ శాస్త్రంపై భారతీయుల్లో విశ్వాసం

**ఎప్పుడు** : జనవరి 21

**ఎవరు** : వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్)

**అంతరిక్షంలోకి ఇస్రో మహిళా రోబో వ్యోమమిత్ర**

మానవులకంటే ముందుగా అంతరిక్షంలోకి మహిళా రోబో 'వ్యోమమిత్ర'ను పంపేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 'మానవసహిత అంతరిక్ష ప్రయోగాలు, పరిశోధనలు, సవాళ్లు' అన్న అంశంపై జనవరి 22న బెంగళూరులో జరిగిన సదస్సులో 'వ్యోమమిత్ర' స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించింది. 'హలో.. నా పేరు వ్యోమమిత్ర,. నేను గగన్‌యాన్ ప్రయోగం కోసం తయారైన నమూనా హ్యూమనాయిడ్ రోబోను' అంటూ అందరినీ పలకరించింది.

గగన్‌యాన్‌లో తన పాత్ర గురించి వ్యోమమిత్ర మాట్లాడుతూ.. వ్యోమగాములకు స్నేహితురాలిగా ఉంటూ వారితో మాట్లాడగలనని తెలిపింది. వ్యోమగాముల ముఖాలను గుర్తించడంతోపాటు వారి ప్రశ్నలకు సమాధానమూ ఇవ్వగలనని చెప్పింది. ఇస్రో చైర్మన్ కె.శివన్ మాట్లాడుతూ వ్యోమమిత్ర అంతరిక్షంలో మనుషులు చేసే పనులను అనుకరించలగదని, లైఫ్ కంట్రోల్ సపోర్ట్ సిస్టమ్స్‌ను నియంత్రించగలదని తెలిపారు.

**మూడు దశల్లో గగన్‌యాన్..**

మానవ సహిత గగన్‌యాన్ ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని ఇస్రో చైర్మన్ శివన్ తెలిపారు. 2021 డిసెంబర్‌లో మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. దానికంటే ముందు రెండు సార్లు (2020 డిసెంబర్, 2021 జూన్) మానవ రహిత మిషన్లను చేపట్టబోతున్నట్లు చెప్పారు. 'గగన్‌యాన్‌లో భాగంగా సుమారు ఏడు రోజుల పాటు వ్యోమగాములను ఆర్బిటర్ స్పేస్‌క్రాఫ్ట్ ద్వారా అంతరిక్షంలోకి పంపనున్నాం. ఈ మిషన్ కేవలం భారత తొలి మానవసహిత అంతరిక్ష ప్రయోగమే కాదు, మానవుడు అంతరిక్షంలో నిరంతరంగా నివసించేలా కొత్త స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే లక్ష్యంతో

Study Bizz Compete exams with Study Bizz

సాగుతున్న ప్రాజెక్టు. ఇది భారత్ ఘనతను చాటుతుంది’ అని చెప్పారు.

## కరోనా వైరస్‌పై భారత్‌లో అప్రమత్తత

చైనాను వణికిస్తున్న ప్రాణాంతక కరోనా వైరస్ భారత్‌లో ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూరు, కొచ్చిన్ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చిన ప్రయాణికులను పరీక్షించి, వారిలో ఈ వైరస్ ఇన్‌ఫెక్షన్ లేదని నిర్ధారించారు. జనవరి 21 వరకు 43 విమానాల ద్వారా వచ్చిన 9,156 మంది ప్రయాణీకులను పరీక్షించామని కేంద్ర ఆరోగ్య జనవరి 23న ప్రకటించింది. కరోనా వైరస్‌కు సంబంధించి ఇప్పటివరకు ఏ ఒక్క కేసు నమోదు కాలేదని పేర్కొంది.

**చైనాలో పెరిగిన మృతుల సంఖ్య**

చైనాలో కరోనా వైరస్ కారణంగా మరణించిన వారి సంఖ్య బుధవారం నాటికి 17కి చేరింది. అలాగే, ఈ వైరస్ సోకిన 444 మందిని గుర్తించారు. ఈ వైరస్‌ను తొలుత చైనాలోని వూహాన్ నగరంలోనే గుర్తించిన కారణంగా, ఆ నగర పౌరులను అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లవద్దని చైనా ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు.

**డబ్ల్యూహెచ్‌వో అత్యవసర సమావేశం**

హాంకాంగ్, మకావు, మెక్సికో, అమెరికా, థాయిలాండ్, జపాన్, దక్షిణ కొరియాల్లోనూ కరోనా వైరస్ సోకిన వ్యక్తులను గుర్తించారు. ఈ ప్రాణాంతక వైరస్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించే ప్రమాదమున్న నేపథ్యంలో జెనీవాలో ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) అత్యవసర సమావేశాన్ని నిర్వహించింది.

STUDY Bizz Compete exams with StudyBizz

**ఏమిటీ కరోనా వైరస్...**

జలుబు నుంచి తీవ్రస్థాయి శ్వాసకోశ వ్యాధులకు కారణమైన వైరస్‌ల కుటుంబానికి చెందింది. ఎంఈఆర్‌ఎస్, సార్స్ వంటి వాటిని ఇప్పటికే గుర్తించగా.. ఏడవ రకం వైరస్ అయిన కరోనా వైరస్‌ను వూహాన్‌లో తొలిసారి గుర్తించారు.

**వ్యాప్తి ఇలా..**

- ఈ వైరస్ జంతువుల్లోను, జంతువుల నుంచి మనుషులకూ వ్యాప్తి చెందగలదు.
- గాలి ద్వారా ఇతర ఇతరులకు సోకుతుంది. వైరస్ బారినపడ్డ వారికి సన్నిహితంగా ఉన్నా ప్రమాదమే.
- వూహాన్‌లోని సముద్ర ఉత్పత్తుల మార్కెట్.. ఈ వ్యాధికి కేంద్ర స్థానమని భావిస్తున్నారు.

**వ్యాధి లక్షణాలు :** జ్వరం, దగ్గు; శ్వాసతీసుకోవడంలో సమస్యలు; ఉదరకోశ సమస్యలు; విరోచనాలు

**వ్యాధి ముదిరితే :** న్యుమోనియా; సివియర్ అక్యూట్; రెస్పిరేటరీ సిండ్రోమ్; మూత్రపిండాల వైఫల్యం; మరణం

**చికిత్స :** ప్రస్తుతానికి ఏ రకమైన యాంటీ రెట్రోవైరల్ మందులు, టీకాలు అందుబాటులో లేవు. వ్యాధి లక్షణాలకు మాత్రమే

చికిత్స కల్పించవచ్చు.

## అవార్డులు

### తెలంగాణ పోలీస్ శాఖకు సీఎస్ఐ పురస్కారం

ప్రముఖ సంస్థ కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు ఈ-గవర్నెన్స్ ఎక్సలెన్సీ-2019 అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును భువనేశ్వర్‌లో జనవరి 17న జరిగిన ప్రత్యేక సమావేశంలో డీజీపీ కార్యాలయ ప్రతినిధి ఐటీ విభాగం డీఎస్పీ వెంకట్‌రెడ్డికి ఒడిశా రాష్ట్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ, క్రీడా మంత్రి తుషార్ కాంతి బెహ్రా ప్రదానం చేశారు. 'హాక్ ఐ' యాప్‌ను రూపొందించి మహిళలు, పిల్లల రక్షణకు చేపట్టిన చర్యలకు గాను తెలంగాణ పోలీస్ శాఖకు ఈ అవార్డు దక్కింది. హాక్ ఐను ప్యాసింజర్ క్యాబ్ సర్వీసులైన ఓలా, ఉబర్ తదితర ప్రైవేట్ క్యాబ్ సర్వీసుల మొబైల్ యాప్‌లకు అనుసంధానించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : సీఎస్ఐ ఈ-గవర్నెన్స్ ఎక్సలెన్సీ-2019 అవార్డు విజేత

**ఎప్పుడు** : జనవరి 17

**ఎవరు** : తెలంగాణ పోలీస్ శాఖ

**ఎందుకు** : హాక్ ఐ యాప్‌ను రూపొందించి మహిళలు, పిల్లల రక్షణకు చేపట్టిన చర్యలకు గాను

Compete exams with StudyBizz

### కిరణ్ షాకు ఆస్ట్రేలియా అత్యున్నత పురస్కారం

బయోకాన్ వ్యవస్థాపకురాలు,ఎండీ కిరణ్ మజుందార్ షాకు ఆస్ట్రేలియా అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా' లభించింది. బెంగళూరులోని లీలా ప్యాలెస్‌లో జనవరి 17న జరిగిన కార్యక్రమంలో భారత్‌లో ఆస్ట్రేలియా హై కమిషనర్ హరిందర్ సింధు ఈ అవార్డును కిరణ్‌కు అందజేశారు. దశాబ్దాలుగా ఆస్ట్రేలియా, భారత్ మధ్య వాణిజ్య, విద్యాపర సంబంధాల బలోపేతానికి కృషి చేసినందుకు గాను కిరణ్‌కు ఈ అవార్డు దక్కింది.

ది ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా పురస్కారాన్ని 1975, ఫిబ్రవరి 14న ది క్వీన్ ప్రారంభించారు. ఆస్ట్రేలియాలో చదివిన కిరణ్ షా ఈ పురస్కారాన్ని స్వీకరించిన భారతీయుల్లో నాల్గవ వారు. కిరణ్ కంటే ముందు భారత్ నుంచి మదర్ థెరిస్సా, మాజీ అటార్నీ జనరల్ సోలి సొరాబ్జీ, మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ఈ పురస్కారం అందుకున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా పురస్కారం విజేత

**ఎప్పుడు** : జనవరి 17

**ఎవరు** : కిరణ్ మజుందార్-షా

**ఎక్కడ** : బెంగళూరు, కర్ణాటక

**ఎందుకు** : దశాబ్దాలుగా ఆస్ట్రేలియా, భారత్ మధ్య వాణిజ్య, విద్యాపర సంబంధాల బలోపేతానికి కృషి చేసినందుకు

### 49 మందికి బాల్ శక్తి అవార్డుల ప్రదానం

వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 49 మంది చిన్నారులకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 'బాల్ శక్తి'అవార్డులను ప్రదానం చేశారు. 2020 సంవత్సరానికి సంబంధించిన ఈ అవార్డులను రాష్ట్రపతి భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో కోవింద్ అందజేశారు. అవార్డు కింద రూ.లక్ష నగదు, ప్రశంసాపత్రాన్ని అందించారు. 5 నుంచి 18 ఏళ్ల మధ్య వయసున్న బాలల్లో ఆవిష్కరణలు, సామాజిక సేవ, క్రీడలు, కళలు, సంస్కృతి తదితర రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డులు అందిస్తారు.

దొంగల బారి నుంచి రష్యా వాసిని కాపాడిన ఇషాన్ శర్మ.. చిన్న వయసులో సైద్ధాంతిక రచయితగా రికార్డుల్లోకెక్కిన ఓంకార్ సింగ్.. పిన్న వయసున్న పియానిస్ట్ గౌరీ మిశ్రా..తదితరులు బాల్ శక్తి అవార్డులు అందుకున్నారు. డౌన్ సిండ్రోమ్, మానసిక వైకల్యంతో బాధపడుతున్న కొరక్ బిశ్వాస్ నాట్య రంగంలో అసాధారణ ప్రతిభ చూపడంతో ఈ అవార్డు అందుకున్నాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 49 మందికి బాల్ శక్తి 2020 అవార్డుల ప్రదానం

**ఎప్పుడు** : జనవరి 22

**ఎవరు** : రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

**ఎక్కడ** : రాష్ట్రపతి భవన్, న్యూఢిల్లీ

**ఎందుకు** : వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు

## క్రీడలు

### అత్యుత్తమ వన్డే ఆటగాడిగా రోహిత్ శర్మ

ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) వార్షిక అవార్డుల-2019ను జనవరి 15న ప్రకటించింది. ఈ అవార్డుల్లో ఉత్తమ ఆటగాడిగా గార్‌ఫీల్డ్ గారీ సోబర్స్ పురస్కారానికి ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ ఎంపికయ్యాడు. వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో 98 బంతుల్లో 84 పరుగులు చేసిన స్టోక్స్ తమ జట్టును విజేతగా నిలపడంలో కీలక పాత్ర పోషించాడు. 2019లో వన్డేల్లో 12, టెస్టుల్లో 22 వికెట్లు తీశాడు.

**వన్డే ఆటగాడిగా రోహిత్ శర్మ :** 2019 ఏడాది అత్యుత్తమ వన్డే ఆటగాడిగా భారత ఓపెనర్ రోహిత్ శర్మ నిలిచాడు. ప్రపంచ కప్‌లో ఏకంగా ఐదు సెంచరీలు సహా 81 సగటుతో రోహిత్ 648 పరుగులు సాధించాడు.

Compete exams with StudyBizz

**టెస్టు ఆటగాడిగా కమిన్స్ :** అత్యుత్తమ టెస్టు ఆటగాడి అవార్డు ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ ప్యాట్ కమిన్స్ కు దక్కింది. 2019లో కమిన్స్ 59 వికెట్లతో ఎవరికీ అందనంత ఎత్తులో నిలిచాడు.

**ఉత్తమ అంపైర్‌గా రిచర్డ్ :** 2019 ఏడాది ఉత్తమ అంపైర్‌గా రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ ఎంపికయ్యాడు. ఎమర్జింగ్ క్రికెటర్ అవార్డు మార్నస్ లబ్‌షేన్ (ఆస్ట్రేలియా)కు దక్కింది. టి20ల్లో అత్యుత్తమ ప్రదర్శనగా భారత బౌలర్ దీపక్ చాహర్ మ్యాజిక్ స్పెల్ ఎంపికైంది.

**కోహ్లి క్రీడా స్ఫూర్తి :** భారత కెప్టెన్ విరాట్ కోహ్లి మైదానంలో ప్రవర్తన 'స్పిరిట్ ఆఫ్ క్రికెట్' అవార్డుకు ఎంపికైంది. ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత ప్రేక్షకులు స్టీవ్ స్మిత్‌ను హేళన చేస్తుండగా... వద్దని వారించిన కోహ్లి చప్పట్లతో ప్రోత్సహించమని కోరి అందరి అభిమానాన్ని చూరగొన్నాడు.

**ఐసీసీ టెస్టు జట్టు :** కోహ్లి (కెప్టెన్), మయాంక్, లాథమ్, లబ్‌షేన్, స్మిత్, స్టోక్స్, వాట్లింగ్, కమిన్స్, స్టార్క్, వాగ్నర్, లయన్

**ఐసీసీ వన్డే జట్టు :** కోహ్లి (కెప్టెన్), రోహిత్, షై హోప్, బాబర్ ఆజమ్, విలియమ్సన్, స్టోక్స్, బట్లర్, స్టార్క్, బౌల్ట్, షమీ, కుల్దీప్

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2019 ఏడాది అత్యుత్తమ వన్డే ఆటగాడిగా ఎంపిక

**ఎప్పుడు** : జనవరి 15

**ఎవరు** : భారత ఓపెనర్ రోహిత్ శర్మ

## భారత మాజీ క్రికెటర్ నాదకర్ణి కన్నుమూత

Compete exams with StudyBizz

భారత మాజీ క్రికెటర్ రమేశ్ చంద్ర (బాపు) నాదకర్ణి జనవరి 17న కన్ను మూశారు. ఆయన వయసు 86 సంవత్సరాలు. లెఫ్టార్మ్ స్పిన్నర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బాపు 1955-1968 మధ్య కాలంలో 41 టెస్టుల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. 29.07 సగటుతో 88 వికెట్లు పడగొట్టారు. బ్యాట్స్‌మన్‌గా కూడా చెప్పుకోదగ్గ ప్రదర్శన కనబర్చిన ఆయన 25.70 సగటుతో 1414 పరుగులు చేశారు. 191 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల కెరీర్‌లో సరిగ్గా 500 వికెట్లు పడగొట్టడం విశేషం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత మాజీ క్రికెటర్ కన్నుమూత

**ఎప్పుడు** : జనవరి 17

**ఎవరు** : రమేశ్ చంద్ర (బాపు) నాదకర్ణి

## హోబర్ట్ ఓపెన్‌లో సానియాకు డబుల్స్ టైటిల్

హోబర్ట్ ఇంటర్నేషనల్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత మహిళా టెన్నిస్ స్టార్ సానియా మీర్జాకు డబుల్స్ టైటిల్

లభించింది. ఆస్ట్రేలియాలోని హోబర్ట్‌లో జనవరి 18న ముగిసిన ఈ టోర్నీలో సానియా (భారత్)-నదియా కిచోనోక్ (ఉక్రెయిన్) జంట చాంపియన్‌గా నిలిచింది. 81 నిమిషాలపాటు జరిగిన ఫైనల్లో సానియా-నదియా ద్వయం 6-4, 6-4తో షుయె పెంగ్-షుయె జాంగ్ (చైనా) జంటను ఓడించింది. 33 ఏళ్ల సానియాకు కెరీర్‌లో ఇది 42వ డబుల్స్ టైటిల్‌కాగా... 27 ఏళ్ల నదియా ఐదో డబుల్స్ టైటిల్‌ను దక్కించుకుంది. విజేత సానియా-నదియా జంటకు 13,580 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 9 లక్షల 65 వేలు)తోపాటు 280 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. 2017లో బెథానీ మాటెక్ సాండ్స (అమెరికా)తో కలిసి బ్రిస్బేన్ ఓపెన్ టైటిల్ నెగ్గిన తర్వాత సానియా ఖాతాలో చేరిన తొలి టైటిల్ ఇదే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : హోబర్ట్ ఓపెన్‌లో డబుల్స్ టైటిల్ విజేత

**ఎప్పుడు** : జనవరి 18

**ఎవరు** : సానియా మీర్జా (భారత్)-నదియా కిచోనోక్ (ఉక్రెయిన్)

**ఎక్కడ** : హోబర్ట్, ఆస్ట్రేలియా

## రోమ్ రెజ్లింగ్‌లో భారత్‌కు రెండు స్వర్ణాలు

ఇటలీలోని రోమ్‌లో జరుగుతున్న రోమ్ ర్యాంకింగ్ సిరీస్ రెజ్లింగ్ టోర్నమెంట్‌లో భారత్‌కు రెండు స్వర్ణ పతకాలు లభించాయి. ఈ టోర్నీలో పురుషుల 65 కేజీల ఫ్రీ స్టైల్ కేటగిరీ ఫైనల్ బౌట్‌లో బజరంగ్ పునియా(భారత్) 4-3తో జోర్డాన్ మైఖేల్(అమెరికా)పై గెలుపొంది స్వర్ణం సొంతం చేసుకున్నాడు. అలాగే రవి కుమార్ దహియా(భారత్‌ల) 61 కేజీల విభాగం ఫైనల్లో 12-2తో నుర్‌బోల్ట్ ఎబ్దులియెవ్ (కజకిస్థాన్)పై నెగ్గి పసిడి సాధించాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రోమ్ ర్యాంకింగ్ సిరీస్ రెజ్లింగ్ టోర్నీ భారత్‌కు రెండు స్వర్ణాలు

**ఎప్పుడు** : జనవరి 18

**ఎవరు** : బజరంగ్ పునియా, రవి కుమార్ దహియా

**ఎక్కడ** : రోమ్, ఇటలీ

## ఏఏఐ అధ్యక్షుడిగా అర్జున్ ముండా

భారత ఆర్చరీ సంఘం (ఏఏఐ) అధ్యక్షుడిగా కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా ఎన్నికయ్యారు. జనవరి 18న జరిగిన ఎన్నికల్లో ఆయన 34-18తో మాజీ ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ మాజీ సలహాదారు బీవీ పాపారావుపై గెలుపొందారు. అలాగే సెక్రటరీ జనరల్‌గా ప్రమోద్ చుండూర్కర్ (మహారాష్ట్ర), కోశాధికారిగా రాజేంద్ర సింగ్ తోమర్

(ఉత్తరాఖండ్) ఎన్నికయ్యారు. వీరు ఈ పదవుల్లో నాలుగేళ్ల పాటు కొనసాగనున్నారు. అర్జున్ ముండా గతంలో మూడుసార్లు జార్ఖండ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత ఆర్చరీ సంఘం (ఏఏఐ) అధ్యక్షుడిగా ఎన్నిక

**ఎప్పుడు** : జనవరి 18

**ఎవరు** : కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో కోహ్లికి అగ్రస్థానం

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) జనవరి 20న ప్రకటించిన పురుషుల క్రికెట్ వన్డే ర్యాంకుల్లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లికి అగ్రస్థానం లభించింది. ఈ ర్యాంకుల జాబితాలో బ్యాటింగ్ విభాగంలో కోహ్లి, రోహిత్ వరుసగా మొదటి రెండు స్థానాల్లో నిలవగా, బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా టాప్ ర్యాంక్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియాతో జనవరి 19న జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో భారత్ కై వసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో 'మ్యాన్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన టీమిండియా సారథి కోహ్లి 886 పాయింట్లతో నెం.1 స్థానంలో ఉండగా, వైస్ కెప్టెన్ రోహిత్ శర్మ 868 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్ బ్యాట్స్‌మన్ బాబర్ ఆజమ్ మూడో స్థానం దక్కించుకున్నాడు.

STUDY Bizz
Compete exams with StudyBizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : క్రికెట్ వన్డే ర్యాంకుల్లో విరాట్ కోహ్లికి అగ్రస్థానం

**ఎప్పుడు** : జనవరి 20

**ఎవరు** : అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)

## ఆస్ట్రేలియా ఛారిటీ మ్యాచ్ కోచ్‌గా సచిన్

ఆస్ట్రేలియాలోని కార్చిచ్చు బాధితుల కోసం విరాళాలు సేకరించేందుకు 2020, ఫిబ్రవరి 8న క్రికెట్ ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఓ ఛారిటీ మ్యాచ్‌ని నిర్వహిస్తోంది. ఈ మ్యాచ్‌లో పాల్గొనే ఇరు జట్లకు షేన్ వార్న్, రికీ పాంటింగ్‌లు కెప్టెన్లుగా వ్యవహరిస్తారు. రికీ పాంటింగ్ జట్టుకు సచిన్ టెండూల్కర్... షేన్ వార్నర్ జట్టుకు కోట్నీ వాల్ష్ కోచ్‌లుగా వ్యవహరించనున్నారు. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ కెవిన్ రాబర్ట్స్ జనవరి 21న తెలిపారు. మ్యాచ్ ద్వారా వచ్చే మొత్తం ఆదాయాన్ని ఆస్ట్రేలియన్ రెడ్ క్రాస్ డిజాస్టర్ రిలీఫ్ అండ్ రికవరీ ఫండ్‌కు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆస్ట్రేలియా ఛారిటీ మ్యాచ్ కోచ్‌గా సచిన్ టెండూల్కర్

**ఎప్పుడు** : జనవరి 21

**ఎవరు** : ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ కెవిన్ రాబర్ట్స్

**ఎందుకు** : ఆస్ట్రేలియాలోని కార్చిచ్చు బాధితుల కోసం విరాళాలు సేకరించేందుకు

## ఆస్ట్రేలియాలో ఇండోర్ క్రికెట్ ప్రపంచకప్

ఇండోర్ క్రికెట్ ప్రపంచకప్ 11వ ఎడిషన్‌కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మెగా టోర్నీని అక్టోబర్ 10 నుంచి 17 వరకు మెల్‌బోర్న్‌లోని కాసే స్టేడియం, సిటీ పవర్ సెంటర్లలో నిర్వహించనున్నారు. ఈ మేరకు జనవరి 22న వరల్డ్ ఇండోర్ క్రికెట్ ఫెడరేషన్ ప్రకటించింది. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ చాంపియన్లుగా బరిలోకి దిగుతున్నాయి. చివరగా 2017లో జరిగిన ఈ టోర్నీకి దుబాయి ఆతిథ్యమిచ్చింది. ఈ టోర్నమెంట్‌లో 10 దేశాల నుంచి అండర్-21 పురుషులు, మహిళలు, ఓపెన్ పురుషులు, మహిళలు విభాగాల్లో జట్లు పోటీపడతాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఇండోర్ క్రికెట్ ప్రపంచకప్ 11వ ఎడిషన్

**ఎప్పుడు** : జనవరి 22

**ఎక్కడ** : మెల్‌బోర్న్, ఆస్ట్రేలియా

Compete exams with StudyBizz

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ముగింపు

అస్సాంలోని గువాహటిలో జనవరి 10న ప్రారంభమైన 3వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ జనవరి 22న ముగిశాయి. ఈ క్రీడల్లో ఓవరాల్‌గా మహారాష్ట్ర 78 స్వర్ణాలు, 77 రజతాలు, 101 కాంస్యాలతో కలిపి మొత్తం 256 పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. హరియాణా (68+60+72) మొత్తం 200 పతకాలు నెగ్గి రెండో స్థానంలో... ఢిల్లీ (39+36+47) మొత్తం 122 పతకాలు సాధించి మూడో స్థానంలో నిలిచాయి. తెలంగాణ 7 స్వర్ణాలు, 6 రజతాలు, 8 కాంస్యాలతో కలిపి మొత్తం 21 పతకాలు సాధించి 15వ స్థానం సాధించింది. ఆంధ్రప్రదేశ్ 3 స్వర్ణాలు, 7 రజతాలు, 7 కాంస్యాలతో కలిపి మొత్తం 17 పతకాలతో 22వ స్థానం దక్కించుకుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 3వ ఎడిషన్ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ముగింపు

**ఎప్పుడు** : జనవరి 22

**ఎక్కడ** : గువాహటి, అస్సాం

## వార్తల్లో వ్యక్తులు

### రష్యా ప్రధాని పదవికి మెద్వదేవ్ రాజీనామా

రష్యా ప్రధాన మంత్రి దిమిత్రి మెద్వదేవ్ జనవరి 15న తన పదవికి రాజీనామా చేశారు. ప్రభుత్వ వ్యవస్థలో దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీసుకురాదలచిన మార్పులను సానుకూలపర్చేందుకు వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మెద్వదేవ్ రాజీనామాను పుతిన్ ఆమోదించారు. అనంతరం, ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఉప దళపతిగా మెద్వదేవ్‌ను, తదుపరి ప్రధానిగా మైఖేల్ మిషుస్తిన్‌ను నియమించారు. ఆ వెంటనే, ఈ నియామకాల్ని పార్లమెంట్ ఆమోదించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రష్యా ప్రధాన మంత్రి పదవికి రాజీనామా

**ఎప్పుడు** : జనవరి 15

**ఎవరు** : దిమిత్రి మెద్వదేవ్

### ఉక్రెయిన్ ప్రధాని ఒలెక్సీ గోంచారక్ రాజీనామా

ఉక్రెయిన్ ప్రధాని ఒలెక్సీ గోంచారక్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు అధ్యక్షుడు వ్లోదిమర్ జెలెన్‌స్కీకి తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఆర్థిక వ్యవస్థపై వ్లోదిమర్‌కు అంతగా అవగాహన లేదని ఆయన చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియో రికార్డులు ఇటీవల లీకయ్యాయి. దీనికి బాధ్యత వహిస్తూ జనవరి 17న ఆయన తన పదవికి రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామాను తిరస్కరిస్తున్నట్లు అధ్యక్షుడు వ్లోదిమర్ తెలిపారు. ప్రధానికి మరో అవకాశమిస్తున్నట్లు చెప్పారు.

Study Bizz
Compete exams with Study Bizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఉక్రెయిన్ ప్రధాని పదవికి రాజీనామా

**ఎప్పుడు** : జనవరి 17

**ఎవరు** : ఒలెక్సీ గోంచారక్

### నిర్భయ దోషి ముఖేష్ క్షమాభిక్ష తిరస్కరణ

2012 నాటి నిర్భయ అత్యాచార కేసు దోషి ముఖేష్ సింగ్ పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జనవరి 17న తిరస్కరించారు. ఢిల్లీ ప్రభుతంవ్ర ద్వారా అందిన ఈ పిటిషన్‌ను కేంద్ర హోంశాఖ జనవరి 17న రాష్ట్రపతి భవనానికి పంపింది. ఆ వెంటనే రాష్ట్రపతి కోవింద్ పిటిషన్‌ను పరిశీలించడంతోపాటు తిరస్కరిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**ఫిబ్రవరి 1న ఉరి శిక్ష అమలు...**

ముఖేష్ సింగ్ పెట్టుకున్న క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి తిరస్కరించిన అనంతరం ఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టు నలుగురు దోషులపై మరోసారి డెత్‌వారెంట్లు జారీ చేసింది. దోషులను 2020, ఫిబ్రవరి 1న ఉదయం ఆరుగంటలకు ఉరి తీయాలని డెత్ వారెంట్లు జారీ చేసింది. ముందుగా నిర్ణయించిన దాని ప్రకారం జనవరి 22నే నిర్భయ దోషులకు ఉరిపడాల్సి ఉంది. అయితే ముఖేష్ సింగ్ అనే దోషి తనను క్షమించాల్సిందిగా కోరుతూ రాష్ట్రపతికి పిటిషన్ సమర్పించారు.

## ఎన్ఎంఎంఎల్ చైర్మన్‌గా నృపేంద్ర మిశ్రా

నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ (ఎన్ఎంఎంఎల్) ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చైర్మన్‌గా ప్రధాని మాజీ ముఖ్య కార్యదర్శి నృపేంద్ర మిశ్రా, వైస్ చైర్మన్‌గా ఎ.సూర్య ప్రకాశ్ నియమితులయ్యారు. ఈ మేరకు జనవరి 14న కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 74 ఏళ్ల నృపేంద్ర మిశ్రా.. ప్రధాని మోదీ ముఖ్య కార్యదర్శిగా 2019, ఆగస్టులో వైదొలిగారు. నెహ్రూ మెమోరియల్‌లో సభ్యులుగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఖర్గే, జైరామ్ రమేశ్, కరణ్ సింగ్‌లను 2019, నవంబర్‌లో కేంద్రప్రభుత్వం తొలగించింది. వారి స్థానంలో టీవీ జర్నలిస్ట్ రజత్ శర్మ, అద్నాన్ ప్రసూన్ జోషిలను నియమించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఎన్ఎంఎంఎల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చైర్మన్‌గా నియామకం

**ఎప్పుడు** : జనవరి 14

**ఎవరు** : నృపేంద్ర మిశ్రా

Compete exams with StudyBizz

## రాచరికాన్ని వదులుకున్న హ్యారీ దంపతులు

బ్రిటన్ యువరాజు హ్యారీ, ఆయన భార్య మేఘన్ మార్కెల్ రాజకుటుంబం నుంచి అధికారికంగా తప్పుకున్నారు. తమకున్న రాయల్ గుర్తింపుని వదులుకున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ఒప్పందంపై హ్యారీ దంపతులు సంతకాలు చేశారు. దీంతో వారిద్దరి పేర్లకు ముందు రాచరికాన్ని ప్రతిబింబించే గౌరవ సూచకాలు ఉండవు. అలాగే బ్రిటన్ రాజ కుటుంబం వారసులుగా వారు నిర్వహించే బాధ్యతలకుగాను పన్ను రూపంలో బ్రిటన్ వాసులు చెల్లించే ఆదాయం కూడా ఇకపై వారికి అందదు.

'హ్యారీ, మేఘన ఇక రాయల్ కుటుంబ సభ్యులు కాదు. వారి పేర్లకు ముందు గౌరవసూచకంగా వాడే టైటిల్స్‌ను (హెచ్ఆర్‌హెచ్) ఇకపై వాడకూడదు" అని బకింగ్‌హామ్ ప్యాలెస్ ప్రకటించింది. మిలటరీ అపాయింట్‌మెంట్లు సహా రాజకుటుంబం నిర్వర్తించే విధుల నుంచి కూడా వారిద్దరూ తప్పుకున్నట్టు పేర్కొంది. నెలల తరబడి నిర్మాణాత్మకంగా సుదీర్ఘమైన చర్చలు జరిగిన తర్వాత హ్యారీ దంపతులు రాజభవనం వీడి వెళ్లడానికి తాము సంపూర్ణంగా మద్దతునిస్తున్నట్టుగా రాణి ఎలిజబెత్ తెలిపారు.

## ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్‌గా చల్లా శ్రీనివాసులు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మేనేజింగ్ డైరెక్టరుగా (ఎండీ) చల్లా శ్రీనివాసులు శెట్టిని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఎండీగా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ఆయన మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. చల్లా శ్రీనివాసులు ప్రస్తుతం ఎస్‌బీఐలో డిప్యూటీ ఎండీగా విధులు నిర్వహిస్తున్నారు. మరోవైపు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న లింగం వెంకట ప్రభాకర్ కెనరాబ్యాంకు ఎండీ-సీఈఓగా నియమితులయ్యారు. ఆయన పదవీ విరమణ చేసేంతవరకూ ఆ పదవిలో కొనసాగనున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీగా నియామకం

**ఎవరు** : చల్లా శ్రీనివాసులు శెట్టి

Compete exams with StudyBizz

**కరెంట్ అఫైర్స్ (జనవరి 24 - 30, 2020)**

# అంతర్జాతీయం

## ప్రపంచంలోనే అతిచిన్న బంగారు నాణెం

పరిమాణం పరంగా ప్రపంచంలోనే అతి చిన్న బంగారు నాణేన్ని స్విట్జర్లాండ్ ప్రభుత్వ తయారు చేసింది. ఈ నాణెంపై ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ తన నాలుకను బయటపెట్టి వెక్కిరిస్తున్నట్లున్న చిత్రాన్ని ఒకవైపు, నాణెం విలువను తెలిపే 1/4 స్విస్ ఫ్రాంక్స్‌ను మరోవైపు ముద్రించింది. 0.0163 గ్రాముల బంగారంతో రూపొందించిన ఈ నాణెం పరిమాణం 2.96 మిల్లీమీటర్లుగా ఉందని స్విస్‌మింట్ జనవరి 23న వెల్లడించింది. ఇటువంటి 999 నాణేలను మాత్రమే ముద్రించామనీ, ఒక్కో నాణెం వెల సుమారు రూ.18 కాగా రూ.14,657కు విక్రయిస్తామని తెలిపింది. నాణెంతోపాటు దానిపైని ఐన్‌స్టీన్ చిత్రం చూసేందుకు కొనుగోలుదారులకు కళ్లద్దాలు కూడా అందజేస్తామని వివరించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ప్రపంచంలోనే అతిచిన్న బంగారు నాణెం ముద్రణ

**ఎప్పుడు** : జనవరి 23

**ఎవరు** : స్విట్జర్లాండ్ ప్రభుత్వ

## రోహింగ్యాలపై హత్యాకాండ ఆపండి : ఐసీజే

Compete exams with StudyBizz

మయన్మార్ సైన్యం దాడులతో బంగ్లాదేశ్ వెళ్లి తలదాచుకుంటున్న లక్షలాది మంది రోహింగ్యా ముస్లింలకు అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) బాసటగా నిలిచింది. రోహింగ్యాలపై మారణకాండను ఆపేందుకు మయన్మార్ ప్రభుత్వ వెంటనే అన్ని రకాల చర్యలనూ తీసుకోవాలని జనవరి 23న ఆదేశించింది. ఈ మేరకు ఎలాంటి కార్యాచరణ అమలు చేస్తున్నదీ ముందుగా నాలుగు నెలలకు, ఆ తర్వాత ఆరు నెలలకోసారి నివేదిక అందించాలని ఐసీజే ప్రెసిడెంట్ అబ్దుల్‌ఖవీ అహ్మద్ యూసఫ్ కోరారు. మయన్మార్ సైన్యం రోహింగ్యాలపై అత్యాచారాలు, హత్యలు, ఆస్తుల విధ్వంసాలకు పాల్పడుతోందని ముస్లిం దేశాల తరఫున ఐసీజేలో గాంబియా వాదించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : రోహింగ్యాలపై మారణకాండను ఆపేందుకు మయన్మార్ ప్రభుత్వ వెంటనే చర్యలు తీసుకోవాలి

**ఎప్పుడు** : జనవరి 23

**ఎవరు** : అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే)

## డబ్ల్యూఈఎఫ్ ఇంటర్నెట్ నిబంధనలు విడుదల

ఇంటర్నెట్ వినియోగ దారుల భద్రత కోసం తయారుచేసిన నూతన ఇంటర్నెట్ నిబంధనలను వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) జనవరి 23న విడుదల చేసింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరం 50వ వార్షిక సమావేశాల సందర్భంగా తాజా నిబంధనలను ఆవిష్కరించారు. ఈ నిబంధనలు 180 దేశాల్లోని వందకోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులను తీవ్రమైన సైబర్ దాడుల నుంచి రక్షిస్తాయని డబ్ల్యూఈఎఫ్ పేర్కొంది. అలాగే 2021 నాటికి సైబర్ నేరగాళ్ళబారి నుంచి 6 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల ఆర్థిక నష్టాన్ని నివారించవచ్చునని వెల్లడించింది. నూతన ఇంటర్నెట్ నిబంధనలను ఐఎస్పీ(ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్), ప్రముఖ బహుపాక్షిక సంస్థల బృందం తయారు చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : డబ్ల్యూఈఎఫ్ ఇంటర్నెట్ నిబంధనలు విడుదల

**ఎప్పుడు** : జనవరి 23

**ఎవరు** : వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్)

**ఎక్కడ** : దావోస్, స్విట్జర్లాండ్

**ఎందుకు** : ఇంటర్నెట్ వినియోగ దారుల భద్రత కోసం

Compete exams with StudyBizz

## డబ్ల్యూఈఎఫ్ సదస్సులో గోయల్ ప్రసంగం

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) 50వ వార్షిక సదస్సులో జనవరి 23న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ ప్రసంగించారు. 'వ్యూహాత్మక దృక్కోణం- భారతదేశం' అనే అంశంపై ఆయన మాట్లాడుతూ... భారత ఆర్థిక వ్యవస్థ టేకాఫ్‌కు సిద్ధంగా ఉందని అన్నారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొన్నట్లు పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకు బ్రిటన్, యూరోపియన్ యూనియన్ (ఈయూ)తో చర్చలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**సదస్సులో ఇతర ముఖ్యాంశాలు...**

- బిట్‌కాయిన్ వంటి డిజిటల్ కరెన్సీలకు ప్రాధాన్యం పెరుగుతుండడంతో ఈ విషయమై సెంట్రల్ బ్యాంకులకు సాయపడేందుకు డబ్ల్యూఈఎఫ్, 40 దేశాల కేంద్ర బ్యాంకులతో కూడిన కమ్యూనిటీ ఓ కార్యాచరణను రూపొందించింది.
- పర్యావరణ అనుకూలమైన, నైతిక ఉత్పత్తులకు వినియోగదారుల నుంచి వస్తున్న డిమాండ్‌కు స్పందించేందుకు వీలుగా అన్ని రంగాల్లోని వ్యాపార సంస్థలకు సాయపడే విధంగా రూపొందించిన బ్లాక్ చెయిన్ ఆధారిత ప్లాట్‌ఫామ్‌ను తొలిసారిగా

ప్రపంచ ఆర్థిక వేదికలో ఆవిష్కరించారు.

- డిజిటల్ ట్యాక్స్ సమస్యల పరిష్కార ప్రణాళికకు 137 దేశాలు మద్దతిచ్చినట్లు ఓఈసీడీ చీఫ్ ఆంగెలాగురియా చెప్పారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : డబ్ల్యూఈఎఫ్ 50వ వార్షిక సదస్సులో

**ఎప్పుడు** : జనవరి 23

**ఎవరు** : కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్

**ఎక్కడ** : దావోస్, స్విట్జర్లాండ్

**డబ్ల్యూఈఎఫ్ 50వ వార్షిక సదస్సు ముగింపు**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జనవరి 21న ప్రారంభమైన ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) 50వ వార్షిక సదస్సు జనవరి 24న ముగిసింది. ఈ సదస్సులో ఎన్నో అంశాలపై ప్రగతిని సాధించినట్లు డబ్ల్యూఈఎఫ్ ప్రెసిడెంట్ బోర్గే బ్రెండే చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ/ప్రైవేటు సహకారం అన్నది ఎంతో కీలకమైనదిగా అభివర్ణించారు. అంతర్జాతీయంగా సమ్మిళిత, స్థిరమైన వృద్ధి కోసం ఓఈసీడీతో కలసి పనిచేస్తామని ప్రకటించారు. 2030కి లక్ష కోట్ల చెట్ల సంరక్షణ, పెంపకం లక్ష్యానికి సహకరిస్తామని, నాలుగో పారిశ్రామిక విప్లవానికి వీలుగా పునఃనైపుణ్య శిక్షణ తదితర కార్యక్రమాలను ప్రకటించారు.

**డబ్ల్యూఈఎఫ్ 50వ వార్షిక సదస్సు థీమ్ :** Stakeholders for a Cohesive and Sustainable World (సమైక్య మరియు సుస్థిర ప్రపంచానికి వాటాదారులు)

**మందగమనం తాత్కాలికమే: ఐఎంఎఫ్**

సదస్సు ముగింపు కార్యక్రమంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) చీఫ్ క్రిస్టలినా జార్జీవా మాట్లాడుతూ.. భారత్‌లో వృద్ధి మందగమనం తాత్కాలికమేనని, ఇకపై వృద్ధి పుంజుకుంటుందని అన్నారు. 2019 అక్టోబర్‌లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అంచనాలు ప్రకటించినప్పటితో పోలిస్తే 2020 జనవరిలో మెరుగైన పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు.

**గోయల్ కీలక భేటీలు**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ డబ్ల్యూఈఎఫ్ సదస్సు సందర్భంగా జనవరి 24న పలు కీలక నేతలతో చర్చలు జరిపారు. సమగ్రాభివృద్ధి, పారదర్శకత దిశగా సంస్కరణలకు భారత్ సిద్ధంగా ఉందని డబ్ల్యూటీవో చీఫ్ రాబర్టో అజవేదోతో చెప్పారు. ఈయూ వాణిజ్య కమిషనర్ ఫిల్ హొగన్, ప్రముఖ ఆర్థికవేత్త మేఖేల్ స్పెన్స్, బ్లాక్‌స్టోన్ గ్రూపు చైర్మన్ ష్వార్జ్‌మాన్, ఏబీబీ చైర్మన్ పీటర్ వోసర్ తదితరులతోనూ గోయల్ చర్చించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : డబ్ల్యూఈఎఫ్ 50వ వార్షిక సదస్సు ముగింపు

**ఎప్పుడు** : జనవరి 24

**ఎక్కడ** : దావోస్, స్విట్జర్లాండ్

## బ్రిటన్‌లో ఫాస్ట్ ట్రాక్ వీసా పథకం

నిపుణులైన శాస్త్రవేత్తలను ఆకర్షించేందుకు బ్రిటన్ ప్రభుత్వం కొత్త వీసా పథకాన్ని ప్రారంభించింది. భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యున్నత స్థాయి శాస్త్రవేత్తలు, పరిశోధకులు, గణిత మేధావులకు 'అపరిమిత ఫాస్ట్ ట్రాక్ వీసా'ను అందిస్తామని బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ జనవరి 27న ప్రకటించారు. ఈ తాజా వలస నిబంధనలను జనవరి 30న ప్రకటిస్తామని, 2020 ఫిబ్రవరి 20 నుంచి అమలు చేస్తామని వెల్లడించారు. తాజా నిర్ణయం దిశగా భారత సంతతికి చెందిన నోబెల్ బహుమతి విజేత, బ్రిటన్ రాయల్ సొసైటీ అధ్యక్షుడు వెంకీ రామకృష్ణన్ కృషి చేశారు. బ్రెగ్జిట్ నేపథ్యంలో బ్రిటన్‌ను శక్తిమంతంగా తీర్చిదిద్దేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అపరిమిత ఫాస్ట్ ట్రాక్ వీసా పథకం

**ఎప్పుడు** : జనవరి 27

**ఎవరు** : బ్రిటన్ ప్రభుత్వం

**ఎందుకు** : నిపుణులైన శాస్త్రవేత్తలను ఆకర్షించేందుకు

STUDY Bizz
Compete exams with StudyBizz

## ప్రపంచంలో అత్యంత రద్దీ నగరంగా బెంగళూరు

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ట్రాఫిక్ రద్దీ ఉన్న నగరాల్లో బెంగళూరు తొలిస్థానంలో నిలిచింది. ఈమేరకు టామ్‌టామ్ (టామ్2) అనే సంస్థ ఓ నివేదిక వెల్లడించింది. 57 దేశాల్లోని 416 నగరాల్లో నెలకొన్న ట్రాఫిక్ పరిస్థితులపై టామ్‌టామ్ ట్రాఫిక్ ఇండెక్స్ పేరిట ఓ నివేదికను వెలువరించింది. దీని ప్రకారం బెంగళూరు వాసులు ట్రాఫిక్‌లో సగటున 71 శాతం ఎక్కువగా సమయాన్ని వెచ్చిస్తున్నట్లు తెలిపింది. బెంగళూరు వాసులు ఏడాదిలో సగటున 10 రోజుల 3 గంటల పాటు (243 గంటలు) ట్రాఫిక్‌లో గడుపుతున్నట్లు పేర్కొంది. టాప్-10 జాబితాలో ముంబై, పుణే, ఢిల్లీ నగరాలు వరుసగా 4, 5, 8 స్థానాల్లో నిలిచాయి. ట్రాఫిక్ రద్దీ ముంబైలో 65 శాతంగా, పుణేలో 59 శాతంగా, ఢిల్లీలో 56 శాతంగా ఉంది. టాప్-10లో మనీలా (ఫిలిప్పీన్స్), బొగోటా (కొలంబియా), మాస్కో (రష్యా), లిమా (పెరు), ఇస్తాంబుల్ (టర్కీ), జకార్తా ( ఇండోనేసియా) ఉన్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ప్రపంచంలో అత్యంత రద్దీ నగరంగా బెంగళూరు

**ఎక్కడ:** బెంగళూరు

**ఎందుకు:** ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ట్రాఫిక్ రద్దీ నగరం

## జాతీయం

### నేషనల్ డేటా అండ్ అనలిటిక్స్ ప్లాట్‌ఫాం ఏర్పాటు

వివిధ వర్గాలకు ప్రభుత్వ డేటాను మరింతగా అందుబాటులోకి తెచ్చే దిశగా నేషనల్ డేటా అండ్ అనలిటిక్స్ ప్లాట్‌ఫాం(ఎన్‌డీఏపీ) ఏర్పాటు చేయనున్నట్లు నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. కేంద్రం, రాష్ట్రాల ప్రభుత్వాల నుంచి సేకరించిన గణాంకాలు ఇందులో ఉంటాయన్నారు. ఎన్‌డీఏపీ సంబంధించిన విజన్ డాక్యుమెంట్‌ను ఆయన ఆవిష్కరించారు.

**శత్రు ఆస్తుల అమ్మకం కోసం మంత్రుల బృందం**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృతంవ్లోని మంత్రుల బృందం 'శత్రు ఆస్తుల' అమ్మకాన్ని పర్యవేక్షించనుంది. దేశవ్యాప్తంగా దాదాపు 9,400 శత్రు ఆస్తులున్నాయి. వాటి అమ్మకం ద్వారా రూ. లక్ష కోట్లు వస్తాయని అంచనా. దేశ విభజన అనంతరం పాక్, చైనాలకు వెళ్లి, అక్కడి పౌరసతంవ్ పొందినవారు భారత్‌లో వదిలి వెళ్లిన స్థిరాస్తులనే శత్రు ఆస్తులుగా పరిగణిస్తారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : నేషనల్ డేటా అండ్ అనలిటిక్స్ ప్లాట్‌ఫాం ఏర్పాటు

**ఎప్పుడు** : జనవరి 23

**ఎవరు** : నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్ కుమార్

**ఎందుకు** : వివిధ వర్గాలకు ప్రభుత్వ డేటాను మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు

Compete exams with StudyBizz

### అవినీతి సూచీలో భారత్‌కు 80వ స్థానం

ట్రాన్స్ పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ రూపొందించిన 'అవినీతి సూచీ 2019(కరప్షన్ పెర్‌సెప్షన్ ఇండెక్స్-సీపీఐ)లో భారత్‌కు 80వ స్థానం లభించింది. అవినీతిని అదుపుచేయడానికి ప్రపంచవ్యాప్తంగా మొత్తం 180 దేశాల్లో తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు కోసం చెల్లిస్తున్న ముడుపుల వివరాలను ఈ నివేదికను రూపొందించారు. అవినీతిని కట్టడి చేయడంలో డెన్మార్క్, న్యూజిలాండ్ తొలి స్థానంలో... ఫిన్లాండ్, సింగపూర్, స్వీడన్, స్విట్జర్లాండ్ వంటివి మొదటి 10 స్థానాల్లో ఉన్నాయి. భారత్‌తో పాటు చైనా, బెనిన్, ఘనా, మొరాకోలు 80వ స్థానంలో ఉన్నాయి.

**పోటీతత్వ సూచీలో 72వ స్థానం**

ప్రపంచ ప్రతిభా పోటీతత్వ సూచీ-2019లో భారత్ ఎనిమిది స్థానాలను మెరుగుపరుచుకుని 72వ స్థానంలో నిలిచింది. ప్రతిభను

పెంచడం, ఆకర్షించడం, కాపాడుకోవడంలో ఆయా దేశాల సామర్థ్యాలను బేరీజు వేసి ఈ సూచీలో ర్యాంకులు కేటాయిస్తారు. 132 దేశాలతో రూపొందించిన ఈ సూచీలో స్విట్జర్లాండ్ మొదటి స్థానంలో నిలిచింది. అమెరికా, సింగపూర్‌లు 2, 3 స్థానాలు దక్కించుకున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అవినీతి సూచీలో భారత్‌కు 80వ స్థానం

**ఎప్పుడు** : జనవరి 23

**ఎవరు** : ట్రాన్స్ పరెన్సీ ఇంటర్నేషనల్ సంస్థ

**ఎక్కడ** : ప్రపంచంలో

## ఎస్‌బీఐతో ఐఎస్‌బీ అవగాహన ఒప్పందం

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ), భారతీయ స్టేట్ బ్యాంకుతో (ఎస్‌బీఐ) ఒక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. విద్యా పరిశోధన, ప్రచురణ, సామర్థ్య కల్పన కార్యక్రమాల్లో ఇరు సంస్థలు సహకారం అందించుకోవడమే ఈ ఒప్పందం ఉద్దేశ్యమని ఐఎస్‌బీ పేర్కొంది. క్షేత్రస్థాయిలో ఎస్‌బీఐకి ఉన్న విశేష అనుభవాన్ని ఉపయోగించుకుంటూ, దానికి తమ అకడమిక్ నైపుణ్యాన్ని జోడించి పరిశోధనలు చేపట్టేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఐఎస్‌బీ డీన్ డాక్టర్ రాజేంద్ర శ్రీవాస్తవ వివరించారు. ప్రధానంగా బ్యాంకింగ్ రంగంలో డిజిటల్ విప్లవాన్ని ఎస్‌బీఐ అందిపుచ్చుకున్న తీరును పరిశోధనాంశంగా చేపడతామని చెప్పారు.

Compete exams with StudyBizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారతీయ స్టేట్ బ్యాంకుతో (ఎస్‌బీఐ) అవగాహన ఒప్పందం

**ఎప్పుడు** : జనవరి 24

**ఎవరు** : ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)

**ఎందుకు** : విద్యా పరిశోధన, ప్రచురణ, సామర్థ్య కల్పన కార్యక్రమాల్లో పరిశోధనలు చేపట్టేందుకు

## ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో 26 నూతన భారతీయ పదాలు

ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు తాజా ముద్రణలో 26 కొత్త భారతీయ ఆంగ్ల పదాలు స్థానం సంపాదించాయి. వీటిలో తరుచూ వాడుకలో ఉండే ఆధార్, చావల్, డబ్బా, హర్తాళ్, షాదీ మొదలగు పదాలు ఉన్నాయి. జనవరి 24న విడుదలైన తాజా(10వ) ఎడిషన్‌లో భారతీయ పదాలు సహా ఫేక్ న్యూస్, మైక్రోప్లాస్టిక్ లాంటి 1,000కి పైగా కొత్త పదాలను చేర్చినట్టు ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ(ఒయూపీ) ప్రెస్ తెలిపింది. 26 కొత్త భారతీయ పదాల్లో 22 పదాలను డిక్షనరీలో ప్రచురించామని, మిగతా నాలుగు

పదాలు డిజిటల్ వర్షన్‌లో ఉన్నాయని వివరించింది. తాజా ఎడిషన్‌లో వినియోగదారుల సహాయార్థం వెబ్‌సైట్, యాప్ లాంటి ఆన్‌లైన్ సేవలనూ కల్పిస్తున్నట్లు వెల్లడించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు 10వ ఎడిషన్ విడుదల

**ఎప్పుడు** : జనవరి 24

**ఎవరు** : ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ(ఓయూపీ) ప్రెస్

## ప్రముఖ మహిళల పేరిట విద్యాపీఠాలు ఏర్పాటు

పది మంది ప్రముఖ మహిళల పేరిట వివిధ విశ్వవిద్యాలయాల్లో విద్యాపీఠాలను నెలకొల్పనున్నట్లు కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ జనవరి 24న ప్రకటించింది. పరిపాలనదక్షులు, కళాకారులు, శాస్త్రవేత్తలు, సంఘసంస్కర్తలుగా తమదైన ముద్రవేసిన ప్రముఖ మహిళల పేరిట ఈ పీఠాలు ఏర్పాటవుతాయని తెలిపింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) సాయంతో వీటిని నెలకొల్పనున్నట్లు పేర్కొంది. ఈ విద్యాపీఠాల్లో ఆయా రంగాల్లో పరిశోధనలు చేపట్టనున్నారు. తొలుత ఐదేళ్ల కాలవ్యవధికి మాత్రమే వీటిని నెలకొల్పుతారు. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి, మహాదేవి వర్మ, రాణి గైదిన్‌లియు తదితరుల పేరిట ఈ విద్యాపీఠాలు ఏర్పాటుకానున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 10 మంది ప్రముఖ మహిళల పేరిట విద్యాపీఠాలు ఏర్పాటు

**ఎప్పుడు** : జనవరి 24

**ఎవరు** : కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ

**ఎక్కడ** : దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో

**ఎందుకు** : వివిధ రంగాల్లో పరిశోధనలు చేపట్టేందుకు

## ఢిల్లీలో ఐటీఏటీ వ్యవస్థాపక దినోత్సవం

దేశ రాజధాని న్యూఢిల్లీలో జనవరి 24న ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఐటీఏటీ) 79వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శరద్ అరవింద్ బాబ్డే హాజరై మాట్లాడారు. పన్ను వివాదాలకు వేగంగా పరిష్కారం చూపించాలని, అలా చేస్తే అది పన్ను చెల్లింపుదారులకు ప్రోత్సాహకంగా మారుతుందని జస్టిస్ బాబ్డే అన్నారు. పన్నుల ఎగవేతను తోటి పౌరులకు చేసే సామాజిక అన్యాయంగా పేర్కొన్నారు. అదే విధంగా ఏకపక్షమైన, అధిక పన్ను విధింపు అన్నది ప్రభుత్వం ద్వారా సామాజిక అన్యాయానికి దారితీస్తుందన్నారు. పరోక్ష పన్నులకు సంబంధించి

STUDY Bizz Compete exams with StudyBizz

సుప్రీంకోర్టు, హైకోర్టులు, సీఈఎస్‌టీఏటీలోని పెండింగ్ కేసుల్లో 61%(1.05 లక్షల కేసులకు) గత రెండేళ్ల కాలంలో తగ్గించామని చెప్పారు. ఐటీఏటీను 1941, జనవరి 25న స్థాపించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఐటీఏటీ) 79వ వ్యవస్థాపక దినోత్సవ ం

**ఎప్పుడు** : జనవరి 24

**ఎవరు** : భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శరద్ అరవింద్ బాబ్డే

**ఎక్కడ** : న్యూఢిల్లీ

## భారత 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

భారతదేశ 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాజధాని న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో ఘనంగా జరిగాయి. భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పే భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, మన సైనిక సత్తాని ప్రపంచానికి చాటి చెప్పే ఆయుధ ప్రదర్శనలు, సామాజిక, ఆర్థిక పురోగతిని తెలిపే శకటాలు, మహిళా సాధికారతను చాటి చెప్పే విన్యాసాలతో నిర్వహించిన పెరేడ్ దేశానికే గర్వకారణంగా నిలిచింది.

**ముఖ్యఅతిథిగా బోల్సనోరా..**

భారత 71వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు బ్రెజిల్ అధ్యక్షుడు జెయిర్ బోల్సనోరా ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఏ బాబ్డే, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

**యుద్ధస్మారక వద్ద ప్రధాని నివాళులు**

వేడుకల ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ కొత్తగా నిర్మించిన జాతీయ యుద్ధ స్మారక కేంద్రం వద్ద నివాళులర్పించారు. గతేడాది వరకు ఈ కార్యక్రమాన్ని ఇండియా గేట్ వద్ద ఉన్న 'అమర్ జవాన్ జ్యోతి' వద్ద నిర్వహించారు. జాతీయ యుద్ధ స్మారకాన్ని 2019, ఏడాది ఫిబ్రవరి 25న ప్రధాని మోదీ ప్రారంభించారు.

**22 శకటాల ప్రదర్శన**

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాల మేళవింపుతో, సామాజిక బాధ్యతను గుర్తు చేసేలా, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా, మన సైనిక పాటవాన్ని చాటేలా మొత్తం 22 శకటాల ప్రదర్శన జరిగింది. కప్పల్ని కాపాడాలని గోవా శకటాన్ని రూపొందిస్తే, హిమాచల్ ప్రదేశ్ కులు దసరా ఉత్సవాన్ని, ఒడిశా రథయాత్రను ప్రతిబింబించేలా శకటాల్ని రూపొందించాయి. ఆంధ్రప్రదేశ్ తిరుమల బ్రహ్మోత్సవ శకటం, తెలంగాణ బతుకమ్మ శకటం ఆహూతులను ఆకట్టుకున్నాయి. వాయుసేనకు చెందిన శకటం తేజస్ యుద్ధ విమానాలు, ఆకాశ్, అస్త్ర క్షిపణుల్ని ప్రదర్శించింది. ఇక జల్ శక్తి మంత్రిత్వ శాఖ 2024కల్లా ప్రతీ

గ్రామానికి కుళాయి కనెక్షన్ ఇస్తామని చాటిచెప్పే శకటాన్ని ప్రదర్శించింది.

**తొలి ఘటనలు**

- రాజ్‌పథ్‌లో జరిగిన పెరేడ్‌ని మహిళా కమాండర్ కెప్టెన్ తాన్యా షెర్గిల్ ముందుండి నడిపించారు. అందరూ పురుషులే పాల్గొన్న ఈ మార్చ్‌కి ఒక మహిళా అధికారి నేతృత్వం వహించడం ఇదే తొలిసారి. - సీఆర్‌పీఎఫ్‌కు చెందిన మహిళా బైకర్లు తొలిసారిగా ఇచ్చిన ప్రదర్శన ఉత్కంఠభరితంగా సాగింది. ఇన్‌స్పెక్టర్ సీమ నాగ్ నేతృత్వంలో డేర్ డెవిల్ స్టంట్ ప్రదర్శన సాగింది.
- డీఆర్‌డీఓ 2019 ఏడాది రూపొందించిన ఉపగ్రహ విధ్వంసక క్షిపణి (ఏశాట్)ని ఈ సారి పెరేడ్‌లో తొలిసారిగా ప్రదర్శించారు.
- ధనుష్ శతఘ్నలను తొలిసారిగా రిపబ్లిక్ డే పెరేడ్‌లో ప్రదర్శించారు.
- కొత్తగా మన అమ్ముల పొదిలో వచ్చి చేరిన చినూక్, అపాచీ భారీ యుద్ధ హెలికాప్టర్లు తొలిసారిగా పెరేడ్‌లో ప్రదర్శించాయి.

**గూగుల్ స్పెషల్ డూడుల్**

భారత 71వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక డూడుల్‌తో గూగుల్ శుభాకాంక్షలు తెలిపింది. దేశంలోని విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఈ డూడుల్‌ను సింగపూర్‌కు చెందిన మెరో సేథ్ అనే కళాకారుడు రూపొందించారు. ఇందులో దేశంలోని ప్రఖ్యాత ప్రదేశాలు, తాజ్‌మహల్, ఇండియా గేట్, వంటివి ఉన్నాయి. అలాగే భారత శాస్త్రీయ సంగీతం, కళలు, మన జాతీయ పక్షి, దేశంలోని వస్త్ర పరిశ్రమనూ చిత్రంలో చేర్చారు.

Compete exams with StudyBizz

**స్మార్ట్ సిటీల మూడో శిఖరాగ్ర సదస్సు ముగింపు**

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఎంపిక చేసిన 100 స్మార్ట్ సిటీల మూడో శిఖరాగ్ర సదస్సు విశాఖపట్నంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగింది. 'ప్రజల కోసం.. నగరాల నిర్మాణం' అనే థీమ్‌తో సాగిన ఈ సదస్సు జనవరి 25న ముగిసింది. ఈ సదస్సుకు 100 నగరాల నుంచి 25 మంది ప్రముఖులు, 192 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రజలకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు, ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రాజెక్టుల స్థితిగతులు, కమాండ్ కంట్రోల్ సెంటర్ల నిర్వహణ తదితర అంశాలపై సదస్సులో చర్చించారు.

**విశాఖకు ఇన్నోవేషన్ ఐడియా అవార్డు**

స్మార్ట్ సిటీస్ మూడో శిఖరాగ్ర సదస్సులో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వివిధ విభాగాల్లో ముందుకు దూసుకుపోతున్న స్మార్ట్ నగరాలకు పలు అవార్డులు ప్రకటించింది. 4 విభాగాల్లో 18 అవార్డులకు నగరాలను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు 3 అవార్డులు లభించగా.. ఇందులో 2 అవార్డులను విశాఖపట్నం, ఒక అవార్డును అమరావతి సొంతం చేసుకున్నాయి. ఇన్నోవేషన్ ఐడియా

అవార్డుతో పాటు పెర్ఫార్మెన్స్ రికగ్నైజేషన్ విభాగంలో టైర్-1 సిటీస్‌లో విశాఖపట్నం అవార్డు సొంతం చేసుకోగా, టైర్-3 విభాగంలో అమరావతి అవార్డు దక్కించుకుంది. గవర్నెన్స్ థీమ్‌లో వడోదర, బిల్ట్ ఎన్విరాన్‌మెంట్ థీమ్‌లో ఇండోర్ నగరాలు అవార్డులు సొంతం చేసుకున్నాయి.

## సీఏఏకు వ్యతిరేకంగా బెంగాల్ అసెంబ్లీ తీర్మానం

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)కు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆ రాష్ట్ర అసెంబ్లీ జనవరి 27న ఆమోదించింది. రాజ్యాంగానికి, మానవత్వానికి వ్యతిరేకంగా ఉన్న పౌరసత్వ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేరళ, రాజస్తాన్, పంజాబ్ రాష్ట్రాలు ఇప్పటికే తీర్మానాలను ఆమోదించగా.. తాజాగా ఈ జాబితాలో పశ్చిమ బెంగాల్ చేరింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)కు వ్యతిరేకంగా తీర్మానం

**ఎప్పుడు** : జనవరి 27

**ఎవరు** : పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ

STUDY Bizz
Compete exams with Study Bizz

## బోడో సమస్య పరిష్కారానికి త్రైపాక్షిక ఒపంద్పదం

బోడోలాండ్ ప్రజలకు ప్రత్యేక రాజకీయ, ఆర్థిక హక్కులను కల్పించే 'త్రైపాక్షిక ఒపంద్పదం'పై కేంద్రప్రభుత్వం, అస్సాం రాష్ట్ర ప్రభుత్వం, బోడో ఉద్యమ సంస్థలు జనవరి 27న సంతకాలు చేశాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో అస్సాం సీఎం శర్బానంద సోనోవాల్, బోడో సంఘాల నేతలు, ఉన్నతాధికారులు న్యూఢిల్లీలో ఈ ప్రక్రియను పూర్తి చేశారు. ప్రత్యేక రాష్ట్రం, లేదా కేంద్ర పాలిత ప్రాంతం కోసం చాలాకాలం నుంచి బోడో ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాంటిది చేయకపోయినా, ఇతర అంశాలతో తాజా ఒపంద్పదం ఖరారైంది.

ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడారు. 'ఈ ఒపంద్పదం బోడో ప్రాంత ప్రజల సమగ్రాభివృద్ధికోసం కృషిచేస్తుంది. వారి భాష, సంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షిస్తుంది' అని అన్నారు. బోడో తీవ్రవాదుల హింసాకాండ కారణంగా గడిచిన దశాబ్దాల్లో 4,000 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు.

**త్రైపాక్షిక ఒపంద్పదం-ప్రధానాంశాలు**

- ఆయుధాలు విడిచిపెట్టే ఎన్‌డీఎఫ్‌బీ ఉద్యమకర్తలకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పునరావాసం కల్పిస్తాయి.
- వచ్చే మూడేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 750 కోట్ల చొప్పున రూ.1,500 కోట్లతో ఒక ఆర్థిక పథకాన్ని అమలు చేస్తాయి.

- బోడోల్యాండ్‌ను ఇకపై బోడోల్యాండ్ ప్రాదేశిక మండలి(బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్-బీటీసీ)గా పిలుస్తారు.
- రైలు పెట్టెల తయారీ కర్మాగారాన్ని, జాతీయ క్రీడల విశ్వవిద్యాలయాన్ని, బరామాలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పుతారు.
- ఈ ఒప్పందంపై సంతకాలు చేసిన వాటిలో అస్సాంలో ప్రధాన తీవ్రవాద సంస్థ నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోలాండ్ (ఎన్‌డీఎఫ్‌బీ), ప్రత్యేక బోడో రాష్ట్రం కోసం పోరాడుతున్న ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్ (ఏబీఎస్‌యూ), యునైటెడ్ బోడో పీపుల్స్ ఆర్గనైజేషన్ సంస్థలు ఉన్నాయి.

**27 ఏళ్లలో మూడోసారి..**

ప్రత్యేక బోడోలాండ్ రాష్ట్రం కోసం ఉద్యమం హింసాత్మకంగా మారి, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. భారీ ఆస్తి నష్టం జరిగింది. అయితే గత 27 ఏళ్ళలో ఇలా ఒప్పందంపై సంతకాలు చేయడం ఇది మూడోసారి.

**తొలి ఒప్పందం:** పరిమిత రాజకీయాధికారాలతో ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్‌తో 1993లో తొలిసారి ఇలాంటి ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇది బోడోలాండ్ అటానమస్ కౌన్సిల్‌కి దారితీసింది.

**రెండో ఒప్పందం :** రెండో ఒప్పందం బోడో లిబరేషన్ టైగర్స్ తీవ్రవాద గ్రూప్‌తో 2003లో జరిగింది. ఇది బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్(బీటీసీ)కి దారితీసింది. అస్సాంలోని నాలుగు జిల్లాలు కొక్రాఝార్, చిరంగ్, బాస్కా, ఉదల్‌గిరి కలిపి బోడోలాండ్ టెరిటోరియల్ ఏరియా డిస్ట్రిక్ట్(బీటీఏడీ) ఏర్పాటైంది.

**మూడో ఒప్పందం :** బీటీసీని బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్‌గా మార్చారు. రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ఆధారంగా బీటీసీని ఏర్పాటు చేశారు.

Compete exams with StudyBizz

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : బోడో సమస్య పరిష్కారానికి త్రైపాక్షిక ఒప్పందం

**ఎప్పుడు** : జనవరి 27

**ఎవరు** : కేంద్రప్రభుత్వం, అస్సాం ప్రభుత్వం, బోడో ఉద్యమ సంస్థలు

**ఎక్కడ** : న్యూఢిల్లీ

**ఎందుకు** : బోడోలాండ్ ప్రజలకు ప్రత్యేక రాజకీయ, ఆర్థిక హక్కులను కల్పించేందుకు

**భారత్‌కు అరుదైన ఆఫ్రికా చిరుతలు**

అరుదైన ఆఫ్రికా చిరుతలను భారత్‌కు తీసుకొచ్చి.. అవి జీవించేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించేందుకు కేంద్రప్రభుత్వానికి సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది. భారత్‌లో చిరుతలు అంతరించిపోతున్న నేపథ్యంలో నమీబియా నుంచి

చిరుతలు తీసుకుని వచ్చేందుకు, మనదేశంలోనే దానికి తగిన ఆవాసం కల్పించేందుకు అనుమతించాలంటూ జాతీయ పులుల సంరక్షణ సంస్థ(ఎన్టీసీఏ) సుప్రీంకోర్టును అభ్యర్థించింది. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఏ బొబ్డే నేతృత్వంలోని ధర్మాసనం.. ఆఫ్రికా చిరుతలను తీసుకురావడంలో మార్గనిర్దేశం చేసేందుకు జనవరి 28న ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటుచేసింది. ఈ చిరుతల ఆవాసానికి అనువైన ప్రదేశంపై కమిటీ సర్వే చేసి ఇచ్చే నివేదిక ఆధారంగా ఓ నిర్ణయం తీసుకుంటామని తెలిపింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత్‌కు అరుదైన ఆఫ్రికా చిరుతలు

**ఎప్పుడు** : జనవరి 28

**ఎవరు** : భారత ప్రభుత్వం

**ఎందుకు** : భారత్‌లో చిరుతలు అంతరించిపోతున్న నేపథ్యంలో

## ఎన్‌సీసీ ర్యాలీని ఉద్దేశించి ప్రధాని ప్రసంగం

భారతదేశ 71వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా న్యూఢిల్లీలో జనవరి 28న జరిగిన ప్రధానమంత్రి నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ) ర్యాలీని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. పాకిస్తాన్‌ను మట్టికరిపించడానికి భారత సైనిక దళాలకు వారం, పది రోజుల కన్నా ఎక్కువ సమయం పట్టదని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. మూడు యుద్ధాల్లో ఓడిపోయినా పాక్ తీరు మారలేదన్నారు. భారత్‌తో పరోక్ష యుద్ధాలకు ప్రయత్నిస్తోందన్నారు.

పొరుగు దేశాల్లో మతపరమైన మైనారిటీలకు జరిగిన అన్యాయాలను సరిచేసే ప్రయత్నంలో భాగంగానే పౌరసత్వ సవరణ చట్టాన్ని(సీఏఏ) తీసుకువచ్చామని మోదీ అన్నారు. వారికి గతంలో భారత్ ఇచ్చిన హామీని నెరవేర్చేందుకే ఈ చట్టం రూపొందించామని వివరించారు. 1950లో నాటి భారత, పాకిస్తాన్ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, లియాఖత్ అలీల మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

### పొటాటో కాంక్లేవ్‌ను ఉద్దేశించి ప్రసంగం

గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో జరుగుతున్న 'గ్లోబల్ పొటాటో కాంక్లేవ్'ను ఉద్దేశించి జనవరి 28న ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. ఆలుగడ్డల ఉత్పత్తి, ఎగుమతికి గుజరాత్ ప్రధాన కేంద్రంగా మారిందన్నారు. గత దశాబ్దంలో దేశవ్యాప్తంగా ఆలుగడ్డల ఉత్పత్తి 20 శాతం పెరగగా, గుజరాత్‌లో 170 శాతం పెరిగిందని పేర్కొన్నారు. 'సుజలాం, సుఫలాం', 'సౌని యోజన' తదితర పథకాల వల్ల రాష్ట్రంలోని కరువు ప్రాంతాలకు సైతం నీటి పారుదల సౌకర్యం లభించిందన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ప్రధానమంత్రి నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ) ర్యాలీని ఉద్దేశించి ప్రసంగం

Compete exams with StudyBizz

**ఎప్పుడు** : జనవరి 28

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ

**ఎక్కడ** : న్యూఢిల్లీ

## అబార్షన్‌కు 20 నుంచి 24 వారాల వరకు గడువు పెంపు

అబార్షన్ చేయించుకోవడానికి ప్రస్తుతం ఉన్న 20 వారాల గరిష్ఠ కాలపరిమితి గడువును 24 వారాలకు పెంచుతూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అత్యాచార కేసుల్లో గర్భం దాల్చిన మహిళలు, రక్తసంబంధీకుల ద్వారా గర్భం దాల్చిన మహిళలు, దివ్యాంగులు, మైనర్లు వంటి ప్రత్యేక కేటగిరి మహిళలకే 24 వారాల గడువు వర్తిస్తుందని స్పష్టం చేసింది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జనవరి 29న జరిగిన కేంద్ర కేబినెట్ దీనికి సంబంధించిన బిల్లుకి ఆమోద ముద్ర వేసింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్, 1971కి సవరణలు చేస్తూ మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నన్సీ (సవరణ) బిల్లు, 2020ని కేంద్రం రూపొందించింది. జనవరి 31 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. దీనిని ఒక ప్రగతిశీల సంస్కరణగా కేంద్ర మంత్రి జవదేకర్ అభివర్ణించారు. అయితే ఇన్నాళ్లూ ఒక వైద్యుడు అంగీకరిస్తే అబార్షన్ చేసేవారని, కానీ 24 వారాలు వచ్చాక అబార్షన్ చేస్తే ఇద్దరు వైద్యులు అంగీకరించాల్సిన అవసరం ఉందని, వారిలో ఒకరు తప్పనిసరిగా ప్రభుత్వ వైద్యుడు అయి ఉండి తీరాలని జవదేకర్ వివరించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అబార్షన్‌కు 20 నుంచి 24 వారాల వరకు గడువు పెంచుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయం

Compete exams with StudyBizz

**ఎప్పుడు:** జనవరి 29**, 2020**

**ఎందుకు:** అత్యాచార కేసుల్లో గర్భం దాల్చిన మహిళలు, రక్తసంబంధీకుల ద్వారా గర్భం దాల్చిన మహిళలు, దివ్యాంగులు, మైనర్లు వంటి ప్రత్యేక కేటగిరి మహిళలకే 24 వారాల గడువు వర్తింపు.

## మసీదులో మహిళలు ప్రార్థన చేయొచ్చు: ఏఐఎంపీఎల్‌బీ

న్యూఢిల్లీ: మసీదుల్లోకి వచ్చి ముస్లిం మహిళలు ప్రార్థనలు చేయడం ఇస్లాంలో ఆమోదనీయమేనని అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డ్(ఏఐఎంపీఎల్‌బీ) వెల్లడించింది. ముస్లిం పురుషుల మాదిరిగానే ముస్లిం మహిళలు కూడా నమాజ్ చేసేందుకు మసీదుకు రావొచ్చని తెలిపింది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు జనవరి 29న అఫిడవిట్ సమర్పించింది. మసీదుల్లోకి మహిళలను అనుమతించేలా ఆదేశించాలని కోరుతూ యాస్మీన్ జుబేర్ అహ్మద్ పీర్జాదే దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం విచారణ సందర్భంగా ఏఐఎంపీఎల్‌బీ ఈ అఫిడవిట్ అందించింది. ఈ అంశాన్ని కూడా శబరిమల సహా మతపరమైన ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై ఏర్పాటైన 9 మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తుంది.

'ఇస్లాం గ్రంథాలు, ఇతర సంప్రదాయాలు, విశ్వాసాల ప్రకారం మసీదుల్లోకి మహిళలు వచ్చి నమాజ్ ఆచరించడం ఆమోదనీయమే. మహిళలు మసీదుల్లోకి స్వేచ్ఛగా రావొచ్చు. అలా రావాలా? వద్దా? అని నిర్ణయించుకునే హక్కు ఆ మహిళలకు ఉంది. ఈ విషయానికి సంబంధించి ఉన్న విరుద్ధమైన మతపర అభిప్రాయాలపై మేం సంప్రదించదలచుకోలేదు' అని ఏఐఎంపీఎల్‌బీ ఆ అఫిడవిట్‌లో పేర్కొంది.

## సాంకేతికత వినియోగంలో... భారత్‌కు ఐక్యరాజ్యసమితి ప్రశంసలు

న్యూయార్క్: విభిన్న సంప్రదాయాలు, సంస్కృతులు, భాషలు ఉన్న భారత్.. దేశంలోని వివిధ జన సమూహాల మధ్య ఉన్న తారతమ్యాలను తగ్గించడంలో సమర్థంగా వ్యవహరించిందని ఐక్యరాజ్యసమితి(ఐరాస) ప్రశంసించింది. దీనికోసం డిజిటల్ వేదికను భారత్ సమర్థంగా వినియోగించుకుందని ఐరాస చేసిన అధ్యయనంలో తేలింది. అంతరాలను తగ్గించేందుకు మొబైల్ టెక్నాలజీతో ఆధార్ గుర్తింపు వ్యవస్థను అనుసంధానం చేసి వినియోగించుకున్న విధానం భవిష్యత్తులో వేరే దేశాల్లో అమలు చేస్తే బాగుంటుందని అధ్యయనంలో పేర్కొంది. ఐక్యరాజ్యసమితి ఆర్థిక, సామాజిక వ్యవహారాల విభాగం (డీఈఎస్ఈ) 'ది వరల్డ్ సోషల్ నివేదిక-2020' పేరిట నివేదికను విడుదల చేసింది. అన్ని రంగాల అభివృద్ధి కోసం డిజిటల్ సాంకేతికతను భారత్ ఎలా వినియోగించుకుందో ఈ నివేదికలో పేర్కొంది. మొబైల్ డిజిటల్ టెక్నాలజీని వేరే సాంకేతికతతో కలిపి ఆర్థిక సేవలను అందరికీ అందుబాటులోకి తెచ్చి అంతరాలను ఎలా తగ్గించాలో భారత్ అనుభవం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొంది. బ్యాంకు ఖాతాలు లేని వారికి ఆధార్ సంఖ్య ఆధారంగా ప్రజలకు ఖాతాలు ఇవ్వాల్సిందిగా 2014లో భారత ప్రభుత్వ బ్యాంకులను ఆదేశించిన విషయాన్ని నివేదికలో పొందుపరిచింది. దీంతో బ్యాంకు ఖాతాలు లేని వారి సంఖ్య సగానికి తగ్గిందని వెల్లడించింది. 2011లో దాదాపు 55.7 కోట్ల మందికి ఖాతాలు లేవని, అదే 2015లో 23.3 కోట్ల మందికి మాత్రమే ఇప్పుడు బ్యాంకు ఖాతాలు లేవని పేర్కొంది. '2017 నాటికే 80 శాతం భారత్‌లోని పెద్దలు కనీసం ఒక్క బ్యాంకు ఖాతా కలిగి ఉన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** సాంకేతికత వినియోగంలో... భారత్‌కు ఐక్యరాజ్యసమితి ప్రశంసలు

**ఎక్కడ:** న్యూయార్క్

**ఎందుకు:** డిజిటల్ వేదికను భారత్ సమర్థంగా వినియోగించుకుందని...

## ఆ బెయిల్‌కి 'పరిమితి' ఉండదు

న్యూఢిల్లీ: ఏ కేసులోనైనా నిందితులకి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే ఆ కేసు విచారణ పూర్తయ్యే వరకు కొనసాగుతుందని సుప్రీం కోర్టు పేర్కొంది. ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సమయంలో నిర్దిష్ట కాల వ్యవధి వంటి షరతులేవీ ఉండవని స్పష్టం చేసింది. అయితే కొన్ని ప్రత్యేకమైన కేసుల్లో కోర్టులకు ఎలాంటి నిర్ణయాన్నయినా తీసుకునే స్వేచ్ఛ ఉంటుందని వెల్లడించింది.

జస్టిస్ అరుణ్ మిశ్రా ఆధ్వర్యంలో సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం జనవరి 29వ తేదీన ఈ మేరకు తీర్పు వెలువరించింది. ముందస్తు బెయిల్ పొందిన నిందితుడు/నిందితురాలు కోర్టు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసినా, సదరు వ్యక్తిపై అభియోగాలు నమోదైనప్పటికీ సాధారణ పరిస్థితుల్లో కేసు విచారణ పూర్తయ్యే వరకు బెయిల్ కొనసాగుతుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** ఏ కేసులోనైనా నిందితులకి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే ఆ కేసు విచారణ పూర్తయ్యే వరకు కొనసాగుతుందని సుప్రీం కోర్టు పేర్కొంది.

**ఎప్పుడు:** జనవరి 29**, 2020**

**ఎందుకు:** వ్యక్తిపై అభియోగాలు నమోదైనప్పటికీ సాధారణ పరిస్థితుల్లో కేసు విచారణ పూర్తయ్యే వరకు బెయిల్ కొనసాగుతుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

## ప్రాంతీయం

### ఏపీ విద్యా చట్టం బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధనకు ఉద్దేశించిన 'ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం 1/1982(సవరణ) బిల్లులను రాష్ట్ర అసెంబ్లీ జనవరి 23న రెండోసారి ఆమోదించింది. గత సమావేశాల్లో తెచ్చిన ఈ బిల్లుపై చర్చించాక అసెంబ్లీ ఆమోదించి శాసనమండలికి పంపింది. అయితే మండలి దీన్ని ఆమోదించకుండా పలు సవరణలు సూచించింది. మండలి సవరణలను తిరస్కరించినట్లు శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు.

**ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం-1982 సవరణ**

**ఉద్దేశం:** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో విద్యార్థులకు బోధన.. ధనిక, మధ్యతరగతి, పేద అనే తేడా లేకుండా అందరికీ నాణ్యమైన విద్యను అందించడం.. ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి దోహదం చేయడం.. అన్ని తరగతుల్లోనూ తెలుగు సబ్జెక్టును తప్పనిసరి చేయడం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం-1982 సవరణకు ఆమోదం

**ఎప్పుడు** : జనవరి 23

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఎందుకు** : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధనకు

Study Bizz
Compete exams with Study Bizz

## కేస్లాపూర్‌లో నాగోబా జాతర ప్రారంభం

తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా జాతర జనవరి 24న ప్రారంభమైంది. ఏటా పుష్యమాసం అమావాస్య రోజున ప్రారంభమయ్యే నాగోబా జాతర ఆరురోజుల పాటు కొనసాగుతుంది. మెస్రం వంశీయులు వారు బస చేసిన మర్రిచెట్టు (వడమర) నుంచి పవిత్ర గంగాజలంతో నాగోబా ఆలయానికి చేరుకుని పూజలు చేయడంతో ఈ గిరిజన జాతర మొదలవుతుంది. ఈ జాతరలో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన గిరిజనులు పాల్గొంటారు. నాగోబా జాతరను రాష్ట్ర పండుగగా తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన విషయం తెలిసిందే.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి :** నాగోబా జాతర ప్రారంభం

**ఎప్పుడు :** జనవరి 24

**ఎక్కడ :** కేస్లాపూర్, ఇంద్రవెల్లి మండలం, ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణ

## ఏపీ శాసనమండలి రద్దు తీర్మానానికి ఆమోదం

ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలిని రద్దు చేయాలని శాసనసభ తీర్మానించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన 'శాసనమండలి రద్దు' చట్టబద్ధ తీర్మానాన్ని శాసనసభ జనవరి 27న ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను సత్వరమే అమలు చేసేందుకు వీలుగా శాసనమండలి రద్దు తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

Study Bizz
Compete exams with Study Bizz

**శాసనమండలి రద్దు ప్రక్రియ ఇలా..**

- రాజ్యాంగంలోని 169(1) అధికరణ కింద శాసన మండలిని రద్దు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుంది.
- మండలిని రద్దు చేయాలంటే.. రాజ్యాంగంలోని 169(1) అధికరణ కింద రద్దు ప్రతిపాదనను తొలుత రాష్ట్ర కేబినెట్ ఆమోదించాలి. అనంతరం మండలిని రద్దు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి తీర్మానం ప్రవేశపెట్టాలి. ఆ తర్వాత సభలో చర్చ అనంతరం 2/3వ వంతు మెజారిటీతో తీర్మానం ఆమోదం పొందాలి. అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి పంపించాలి.
- రాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని కేంద్ర హోంశాఖ పరిశీలించి స్వల్ప రాజ్యాంగ సవరణకు లోక్‌సభ, రాజ్యసభ ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం రాష్ట్రంలో శాసనసభ, శాసనమండలి ఉన్నాయి. ఇప్పుడు శాసనసభ మాత్రమే ఉంటుందని సాధారణమైన రాజ్యాంగ సవరణలకు లోక్‌సభ, రాజ్యసభ ఆమోదించాల్సి ఉంది.

- లోక్‌సభ, రాజ్యసభ ఆమోదించాక రాష్ట్రపతి ఆమోదానికి పంపుతారు. రాష్ట్రపతి ఆమోదముద్ర వేయగానే మండలిని రద్దు చేస్తూ కేంద్రప్రభుత్వమే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తుంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలి తీర్మానానికి ఆమోదం

**ఎప్పుడు** : జనవరి 27

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఎందుకు** : ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను సత్వరమే అమలు చేసేందుకు

## ఏపీలో బాల సాహితీ సూచీ ఆవిష్కరణ

ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ 'బాల సాహితీ సూచీ' పేరిట రూపొందించిన పిల్లల పుస్తకాల సమాచార దర్శినిని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ విజయవాడ రాజ్‌భవన్‌లో జనవరి 27న ఆవిష్కరించారు. 1963 నుంచి 2019 వరకు తెలుగులో విడుదలైన 6,150 పిల్లల పుస్తకాల ప్రాథమిక సమాచారాన్ని బాల సాహితీ సూచీలో పొందుపరిచారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. పుస్తక పఠనం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని, చిన్నారుల విద్యార్జనకు పరోక్షంగా సహాయపడుతుందని చెప్పారు. 1929లో శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ప్రచురించిన మొట్టమొదటి గ్రంథ పట్టికతో తెలుగులో గ్రంథ పట్టికల ప్రచురణ ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**క్విక్ రివ్యూ:**

Compete exams with StudyBizz

**ఏమిటి** : బాల సాహితీ సూచీ ఆవిష్కరణ

**ఎప్పుడు** : జనవరి 27

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్

**ఎక్కడ** : రాజ్‌భవన్, విజయవాడ

**ఎందుకు** : 1963 నుంచి 2019 వరకు తెలుగులో విడుదలైన 6,150 పిల్లల పుస్తకాల ప్రాథమిక సమాచారం కోసం

## ఫిబ్రవరి 28న రాజన్న పశువైద్యం ప్రారంభం

ప్రతి గ్రామానికి మెరుగైన పశువైద్యం అందించేందుకు ఉద్దేశించిన 'రాజన్న పశువైద్యం' కార్యక్రమాన్ని 2020, ఫిబ్రవరి 28న ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడత ప్రారంభం కానున్న 3,300 రైతు భరోసా కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు జనవరి 28న 'రైతు భరోసా కేంద్రం-రాజన్న

పశువైద్యం’ పోస్టర్‌ను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ విడుదల చేసింది. అలాగే కార్యక్రమ నిర్వహణకు తొలి విడతగా రూ.50 కోట్లను విడుదల చేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020, ఫిబ్రవరి 28న రాజన్న పశువైద్యం ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 28

**ఎవరు** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఎక్కడ** : ఆంధ్రప్రదేశ్

**ఎందుకు** : ప్రతి గ్రామానికి మెరుగైన పశువైద్యం అందించేందుకు

## ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానమందిరం ప్రారంభం

ప్రపంచంలోనే అతిపెద్దదైన ధ్యానమందిరం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కాన్హా గ్రామంలో ప్రారంభమైంది. శ్రీరామ చంద్ర మిషన్ గురువు కమలేశ్ డీ పటేల్ (దాజీ) జనవరి 28న ఈ ధ్యాన కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ ధ్యాన కేంద్రాన్ని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ గ్లోబల్ హెచ్ క్వార్టర్‌గా ప్రకటించారు. ఈ సందర్భంగా దాజీ మాట్లాడుతూ... సమాజంలో ప్రస్తుతం నెలకొన్న అశాంతి, విద్వేషపూరిత వాతావరణం నేపథ్యంలో మానవజాతి మేలు కోసం దేశంలోని యోగా, ఆధ్యాత్మిక కేంద్రాలన్నీ ఒకే ఛత్రం కిందకు రావాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. మందిర ప్రారంభోత్సవంలో పతంజలి యోగా పీఠం అధ్యక్షుడు యోగా గురు రాందేవ్ బాబా పాల్గొన్నారు.

శ్రీరామ చంద్ర మిషన్ 75వ వార్షికోత్సవం, సంస్థ ప్రథమ గురువైన శ్రీ రామచంద్ర 147వ జన్మదినోత్సవాల నేపథ్యంలో ఈ ధ్యాన మందిరాన్ని ప్రారంభించారు. 30 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కేంద్రంలో ఏకకాలంలో లక్ష మంది వరకు ధ్యానం చేసుకునేందుకు సౌకర్యాలున్నాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యానమందిరం ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 28

**ఎవరు** : శ్రీరామ చంద్ర మిషన్ గురువు కమలేశ్ డీ పటేల్ (దాజీ)

**ఎక్కడ** : కాన్హా గ్రామం, నందిగామ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ

## మాతృ వందన సప్తాహ్‌లో ఏపీకి మొదటి ర్యాంకు

ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై) అమలులో భాగంగా 2019 డిసెంబర్ 2 నుంచి డిసెంబర్ 8 వరకు

నిర్వహించిన 'మాతృ వందన సప్త్'లో ఆంధ్రప్రదేశ్‌కు మొదటి ర్యాంకు లభించింది. అలాగే పీఎంఎంవీవై ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 2వ ర్యాంకును ఏపీ సాధించింది. వీటితో పాటు దేశవ్యాప్తంగా జిల్లాల వారీ ప్రతిభలో కర్నూలుకు 2వ ర్యాంకు దక్కింది. కేంద్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ జనవరి 28న ప్రకటించిన 'పీఎంఎంవీవై' ర్యాంకుల్లో ఈ విషయం వెల్లడైంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళుతూ సక్రమంగా వైద్య పరీక్షలకు రాని గర్భిణులను ఆస్పత్రులకు వచ్చేలా ప్రోత్సహించడంలో భాగంగా పీఎంఎంవీవైను ప్రవేశపెట్టారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఆంధ్రప్రదేశ్‌కు మాతృ వందన సప్త్‌లో మొదటి ర్యాంకు

**ఎప్పుడు** : జనవరి 28

**ఎవరు** : కేంద్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ

**ఎక్కడ** : దేశంలో

**ఎందుకు** : మాతృ వందన సప్త్ అమలులో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు

## అంతర్జాతీయ సౌకర్యాలతో 'క్లీన్ వార్డ్' కేంద్రం

ఏ వైరస్ సోకినా ఒకేచోట వైద్య చికిత్స అందించే 'క్లీన్‌వార్డు' కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ ప్రమాణాలు, సౌకర్యాలతో దీన్ని ఏర్పాటు చేయనుంది. ముందుగా హైదరాబాద్‌లోని ఫీవర్ ఆస్పత్రిలో ఏర్పాటు చేయాలని అనుకున్నా, తర్వాత దాన్ని ఛాతీ ఆస్పత్రిలో ఐదెకరాల విశాలమైన స్థలంలో నెలకొల్పాలని నిర్ణయించింది. రూ.132 కోట్లు ఖర్చు పెట్టి వచ్చే ఏడాదికి దీన్ని అందుబాటులోకి తీసుకురానుంది. త్వరలో భూమి పూజ చేసి నిర్మాణం చేపట్టనుంది. ప్రస్తుతం కరోనా వైరస్ ప్రపంచాన్ని వణికిస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకుంది.

**డబ్ల్యూహెచ్‌వో మార్గదర్శకాల మేరకు..**

క్లీన్‌వార్డు కేంద్రంలో స్వైన్‌ఫ్లూ, కరోనా, నిఫా, ఎబోలా వంటి అత్యంత ప్రమాదకరమైన వైరస్‌లకు చికిత్స అందిస్తారు. ఈ కేంద్రాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా నెలకొల్పుతారు. ప్రస్తుతం ఏదైనా వైరస్ సోకితే గాంధీ, ఫీవర్, చెస్ట్ ఆస్పత్రుల్లో అప్పటికప్పుడు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కోసారి కనీస వసతులు కూడా ఉండకపోవడంతో బాధితులు ఆయా ఆస్పత్రులకు రావడానికి వెనుకంజ వేస్తున్నారు. పైగా ఆయా ఆస్పత్రుల్లో సాధారణ రోగులకు వైద్యం అందించే వార్డులనే వైరస్‌లు సోకిన వారికి ప్రత్యేకంగా కేటాయించి చికిత్స చేస్తున్నారు. దీనివల్ల సాధారణ రోగులకు, వైరస్ సోకిన రోగులకు పక్కపక్కనే చికిత్స అందించే పరిస్థితి ఉంటుంది. అందుకే ఈ ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇటువంటి ప్రత్యేక చికిత్సా కేంద్రం ప్రస్తుతం ఢిల్లీ, పుణేల్లో మాత్రం ఉండగా, త్వరలో హైదరాబాద్‌లో అందుబాటులోకి రానుందని వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు తెలిపాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అంతర్జాతీయ సౌకర్యాలతో తెలంగాణలో 'క్లీన్ వార్డ్' కేంద్రం ఏర్పాటు

**ఎక్కడ:** తెలంగాణ

**ఎందుకు:** స్వైన్‌ఫ్లూ, కరోనా, నిఫా, ఎబోలా వంటి అత్యంత ప్రమాదకరమైన వైరస్‌లకు చికిత్సకు..

## ద్వైపాక్షికం

### చైనాలో భారత గణతంత్ర వేడుకలు రద్దు

చైనాలో ప్రాణాంతక కరోనా వైరస్ రోజురోజుకీ విజృంభిస్తోన్న నేపథ్యంలో చైనాలో భారత రాయబార కార్యాలయం 2020 భారత గణతంత్ర వేడుకల్ని రద్దు చేసింది. బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు గుమిగూడటం, సభలు, సమావేశాలపై చైనా ప్రభుత్వ నిషేధం విధించడంతో జనవరి 24న ఈ నిర్ణయం తీసుకుంది.

**కొత్త సంవత్సర వేడుకలకి దూరం**

చైనాలో జనవరి 25న కొత్త సంవత్సరం ప్రవేశిస్తోంది. ఏటా వసంత రుతువుకి స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుపుతారు. కానీ, కరోనా వైరస్ కారణంగా ప్రజలెవరూ ఈ వేడుకల్ని జరుపుకోవడం లేదు. ప్రభుత్వ కూడా అధికారిక ఉత్సవాల్ని రద్దు చేసింది.

**26కి చేరిన మృతుల సంఖ్య**

చైనాలో కరోనా వైరస్ సోకి మృతి చెందిన వారి సంఖ్య జనవరి 24న నాటికి 26కి చేరుకుంది. తాజాగా మరో 880 మంది ఈ వైరస్‌తో న్యుమోనియా బారినపడ్డారు.

**10 రోజుల్లో ఆస్పత్రి నిర్మాణం**

కరోనా వైరస్ సోకిన వారికి చికిత్సచేసేందుకు ప్రత్యేకంగా వెయ్యి పడకల ఆస్పత్రిని వుహాన్‌లో నిర్మిస్తున్నట్టు చైనా ప్రభుత్వ ప్రకటించింది. కేవలం 10 రోజుల్లో ప్రీ ఫ్యాబ్రికేటెడ్ విధానంలో దీని నిర్మాణం పూర్తయ్యేలా నిరంతరాయంగా పనులు చేయిస్తున్నారు. దాదాపు 3 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1,000 పడకలు కలిగిన ఆస్పత్రిని నిర్మించనున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020 భారత గణతంత్ర వేడుకలు రద్దు

**ఎప్పుడు** : జనవరి 24

**ఎవరు** : చైనాలో భారత రాయబార కార్యాలయం

**ఎక్కడ** : చైనా

**ఎందుకు** : ప్రాణాంతక కరోనా వైరస్ రోజురోజుకీ విజృంభిస్తోన్న నేపథ్యంలో

## భారత్, బ్రెజిల్ మధ్య 15 ఒపంద్పాలు

ద్వైపాక్షిక సహకారాన్ని మరింతగా పెంచుకోవడానికి, వ్యూహాత్మక సంబంధాలను విస్తృతతం చేయడానికి భారత్, బ్రెజిల్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాయి. ఇందులో భాగంగా, రక్షణ, భద్రత, వాణిజ్య, వ్యవసాయం, పౌరవిమానయానం, ఇంధన, ఆరోగ్య, పరిశోధన రంగాల్లో మరింతగా సహకరించుకునేందుకు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కలిసికట్టుగా పనిచేసేందుకు అంగీకరించాయి. ఈ మేరకు న్యూఢిల్లీలో జనవరి 25న జరిగిన కార్యక్రమంలో 15 ఒపంద్పాలు చేసుకున్నాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు జయిర్ బొల్సనారో సమక్షంలో రెండు దేశాల అధికారులు ఒపంద్పాలపై సంతకాలు చేశారు. ఈ సందరంభ్గా మోదీ మాట్లాడుతూ.. భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో బ్రెజిల్‌ను కీలకమైన భాగస్వామిగా వర్ణించారు. ఇప్పటికే బలంగా ఉన్న రెండు దేశాల సంబంధాలు తాజాగా కుదిరిన ఒపంద్పాలతో మరింత దృఢమవుతాయని బొల్సనారో పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత్, బ్రెజిల్ మధ్య 15 ఒపంద్పాలు

**ఎప్పుడు** : జనవరి 25

**ఎవరు** : ప్రధాని నరేంద్ర మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు జయిర్ బొల్సనారో

**ఎక్కడ** : న్యూఢిల్లీ

**ఎందుకు** : ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, వ్యహాత్మక బందాలను విస్తృతతం చేయడానికి

STUDY Bizz
Compete exams with StudyBizz

## భారత్, పాక్ మధ్యవర్తిగా ఉంటాం : నేపాల్

భారత్, పాకిస్తాన్‌ల మధ్య విభేదాల పరిష్కారంలో మధ్యవర్తిగా వ్యవహరించేందుకు నేపాల్ ముందుకువచ్చింది. రెండు దేశాల మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడం ద్వారా సార్క్(దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సమాఖ్య)ను పునరుత్తేజం చేస్తామని తెలిపింది. శాంతియుత చర్చల ద్వారా ఎలాంటి సమస్య అయినా పరిష్కారం అవుతుందని సార్క్ చైర్మన్‌గా ఉన్న నేపాల్ పేర్కొంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత్, పాకిస్తాన్‌ల మధ్యవర్తిగా ఉంటాం

**ఎప్పుడు** : జనవరి 25

**ఎవరు** : నేపాల్

**ఎందుకు** : భారత్, పాకిస్తాన్‌ల మధ్య విభేదాల పరిష్కారానికి

## ఈయూ పార్లమెంట్‌కి లోక్‌సభ స్పీకర్ లేఖ

భారత పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)కు వ్యతిరేకంగా యూరోపియన్ యూనియన్(ఈయూ) తీర్మానించడంపై ఈయూ పార్లమెంట్ ప్రెసిడెంట్ డేవిడ్ మరియా సస్సోలీకి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జనవరి 27న లేఖ రాశారు. 'పొరుగు దేశాల్లో మత వివక్షకు గురైన శరణార్థులకు పౌరసత్వం కల్పించేందుకు సీఏఏ చట్టం తెచ్చారు. ఈ చట్టం ప్రమాదకరమంటూ యూరోపియన్ పార్లమెంట్‌లో తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ సభ్యులుగా తోటి శాసనసభలను, ప్రజాస్వామ్య దేశాల విధానాలను గౌరవించాలి. ఒక శాసన వ్యవస్థపై మరో శాసనవ్యవస్థ తీర్పు ఇవ్వడం సరైన విధానం కాదు' అని లేఖలో పేర్కొన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ఈయూ పార్లమెంట్ ప్రెసిడెంట్ డేవిడ్ మరియా సస్సోలీకి లేఖ

**ఎప్పుడు** : జనవరి 27

**ఎవరు** : భారత లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

**ఎందుకు** : భారత పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)కు వ్యతిరేకంగా ఈయూ తీర్మానించిన నేపథ్యంలో

Study Bizz
Compete exams with Study Bizz

## పౌరసత్వ చట్టంపై ఈయూలో ఓటింగ్ వాయిదా

మోదీ సర్కార్ తెచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)కు వ్యతిరేకంగా యూరోపియన్ పార్లమెంట్లో చర్చకు రంగం సిద్ధమైంది. యూరోపియన్ పార్లమెంట్ సభ్యులు సీఏఏపై చర్చ కోరుతూ దాఖలు చేసిన ఐదు తీర్మానాలను కలిపి ఒకటిగా చేసి, బ్రసెల్స్‌లో జరుగుతున్న ప్లీనరీలో ప్రవేశపెట్టారు. ఈ అంశాన్ని జనవరి 29న సమావేశాల తుది ఎజెండాలో చేర్చారు. చర్చ అనంతరం జనవరి 30న జరగాల్సిన ఓటింగ్‌ను వాయిదా వేశారు. ఓటింగ్ మార్చి నెలలో జరిగే సమావేశాల్లో నిర్వహిస్తామని యూరోపియన్ పార్లమెంట్ ప్రకటించింది. సీఏఏపై చర్చను మాత్రం ఇప్పుడు కొనసాగించి, ఓటింగ్‌ను మార్చికి వాయిదా వేయాలన్న సభ్యుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామంది. భారత్ వ్యతిరేకత కారణంగానే ఓటింగ్ వాయిదా పడిందని, ఇది భారత ప్రభుత్వ దౌత్య విజయమని విశ్లేషకులు భావిస్తున్నారు. యూరోపియన్ పార్లమెంట్ తీరును భారత్ తీవ్రంగా గర్హించింది. ఒక రాజ్యాంగబద్ధసంస్థ చేసిన చట్టంపై మరో రాజ్యాంగబద్ధ సంస్థ తీర్పునివ్వడం సరికాదని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా యూరోపియన్ పార్లమెంట్ అధ్యక్షుడికి లేఖ రాశారు. సీఏఏ వివక్షాపూరితమని, ఆ చట్టంలోని వివాదాస్పద సవరణలను భారత్ వెనక్కు తీసుకోవాలని డిసెంబర్ నెలలో ఐరాస మానవహక్కుల విభాగం 'యూఎన్‌హెచ్‌సీఆర్' చేసిన వ్యాఖ్యను ఈయూ పార్లమెంట్ పరిగణనలోకి తీసుకుంది.

**అమెరికాలో..**

సీఏఏ, ఎన్నార్సీలు అమెరికా ప్రతినిధులసభలో మరోమారు చర్చనీయాంశంగా మారాయి. సీఏఏ, ఎన్నార్సీలు మతపరమైన

హింసకు సాక్ష్యంగా నిలుస్తున్నాయని అంతర్జాతీయ నిపుణులు విచారణ సందర్భంగా సభకు వివరించారు. అంతర్జాతీయ మానవహక్కుల ఉపసంఘాలూ, గ్లోబల్ హెల్త్ ఉపసంఘాలూ, సివిల్ రైట్స్, సివిల్ లిబర్టీస్‌సబ్ కమిటీలూ, ఆఫ్రికా విదేశాంగ వ్యవహారాల కమిటీలు ఈ విచారణను చేపట్టాయి.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** పౌరసత్వ చట్టంపై ఈయూలో ఓటింగ్ వాయిదా

**ఎప్పుడు:** జనవరి 29**, 2020**

**ఎక్కడ:** లండన్

**ఎందుకు:** పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)కు వ్యతిరేకంగా

## ఆర్థికం

### ఉజ్వల యోజనపై కొలంబియా వర్సిటీ అధ్యయనం

గ్రామీణ ప్రాంత పేద ప్రజలను ఎల్పీజీ సిలిండర్ల వాడకం వైపు మొగ్గేలా చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎమ్‌యూవై)పై కెనడాలోని బ్రిటిష్ కొలంబియా వర్సిటీ పరిశోధకులు అధ్యయనం చేశారు. పీఎమ్‌యూవై కార్యక్రమ ఫలాలు పూర్తి స్థాయిలో అందడం లేదని ఈ అధ్యయనంలో వెల్లడైంది. ఉజ్వల పథకం కింద ప్రజలను సిలిండర్లను కొనేలా చేయగలిగినా.. వాటిని పూర్తిగా వినియోగించేలా చేయడంలో యంత్రాంగం విఫలమైనట్లు తేలింది.

**40 నెలల్లో 8 కోట్ల మంది..**

Compete exams with StudyBizz

పీఎమ్‌యూవై ద్వారా కేంద్రప్రభుత్వం పేద మహిళలకు సబ్సిడీతో ఎల్పీజీ సిలిండర్లిస్తోంది. పథకం ప్రారంభమైన తొలి 40 నెలల్లో 8 కోట్ల మందికి పైగా ఎల్పీజీ సిలిండర్లను తీసుకున్నట్లు తాజా అధ్యయనం పేర్కొంది. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో కట్టె పొయ్యిలనే వాడుతున్నారనీ, వంటకు ఎల్పీజీని మాత్రమే వాడితేనే సత్ఫలితాలు అందుతాయని వర్సిటీ పరిశోధకులు అభిప్రాయపడ్డారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎమ్‌యూవై)పై అధ్యయనం

**ఎప్పుడు** : జనవరి 24

**ఎవరు** : బ్రిటిష్ కొలంబియా వర్సిటీ పరిశోధకులు

**ఎందుకు** : పీఎమ్‌యూవై కార్యక్రమం ఫలితాల విశ్లేషణకు

### ఎయిరిండియా విక్రయానికి కేంద్రం సిద్ధం

తీవ్ర నష్టాల్లోకి కూరుకుపోయిన **ప్ర**భుత్వ రంగ సంస్థ ఎయిరిండియాను పూర్తిగా విక్రయించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. సంస్థలోని మొత్తం 100 శాతం వాటాను వ్యూహాత్మక విక్రయం ద్వారా అమ్మేయాలని నిర్ణయించింది. ఈ మేరకు బిడ్డింగ్ ప్రక్రియలో భాగంగా ప్రాథమిక విధివిధానాలను జనవరి 27న విడుదల చేసింది. బిడ్డింగ్ పత్రంలోని వివరాల ప్రకారం... ఎయిరిండియాతో పాటు, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో 100 శాతం, సింగపూర్ ఎయిర్‌లైన్స్ తో కలిసి నిర్వహిస్తున్న గ్రౌండ్‌హ్యాండ్లింగ్ సేవల సంయుక్త సంస్థ ఏఐఎస్ఏటీఎస్‌లో ఉన్న 50 శాతం వాటాలను విక్రయిస్తారు. అలాగే యాజమాన్య హక్కులను బదలాయిస్తారు.

**వాటికి మాత్రం మినహాయింపు...**

ఎయిరిండియాకు ఇతర అనుబంధ సంస్థల్లో కూడా వాటాలు ఉన్నాయి. ప్రధానంగా ఎయిరిండియా ఇంజనీరింగ్ సర్వీసెస్, ఎయిరిండియా ఎయిర్ ట్రాన్స్ పోర్ట్ సర్వీసెస్, ఎయిర్‌లైన్ అలైడ్ సర్వీసెస్, హోటల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాల్లో కీలక వాటాలున్నాయి. ఈ వాటాలను మాత్రం తాజాగా ప్రతిపాదించిన వాటా అమ్మకం నుంచి మినహాయించారు. వీటిని ప్రత్యేక సంస్థ ఎయిరిండియా అసెట్స్ హోల్డింగ్ లిమిటెడ్(ఏఐఏహెచ్ఎల్)కు బదలాయిస్తారు.

**రూ.60,074 కోట్లు :** ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లకు 2019 మార్చి 31 నాటికి ఉన్న మొత్తం రుణ భారం

**రూ.4,800 కోట్లు :** 2018-19లో ఎయిరిండియా నిర్వహణ నష్టాలు

Bizz STUDY

**17,984 :** 2019 నవంబర్ 1 నాటికి ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లలో మొత్తం ఉద్యోగులు

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : ప్రభుత్వ రంగ సంస్థ ఎయిరిండియా విక్రయం

Compete exams with StudyBizz

**ఎప్పుడు** : జనవరి 27

**ఎవరు** : కేంద్రప్రభుత్వం

**ఎందుకు** : తీవ్ర నష్టాల్లోకి కూరుకుపోయినందున

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### ఇస్రో భువన్ పంచాయత్ వెబ్‌సైట్ ప్రారంభం

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) రూపొందించిన 'భువన్ పంచాయత్ జియో వి-3.0' ప్రారంభమైంది. బెంగళూరులోని ఇస్రో కార్యాలయంలో పీఎంవో సహాయ మంత్రి డాక్టర జితేంద్ర సింగ్, ఇస్రో అధ్యక్షుడు డా.కె.శివన్ జనవరి 28న ఈ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... భువన్ పంచాయత్ ద్వారా భూగర్భ జలాలు, విద్య, సామాజిక, వైద్య, భౌగోళిక అంశాలపై అందించే సమాచారం గ్రామపంచాయతీల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భువన్ పంచాయత్ జియో వి-3.0 వెబ్‌సైట్ ప్రారంభం

**ఎప్పుడు** : జనవరి 28

**ఎవరు** : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)

**ఎక్కడ** : ఇస్రో కార్యాలయం, బెంగళూరు

**ఎందుకు** : గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం..

## అవార్డులు

### టీ-చిట్స్ వెబ్‌సైట్‌కు ఈ-గవర్నెన్స్ పురస్కారం

చిట్‌ఫండ్ వ్యాపారాన్ని నియంత్రించేందుకు అత్యాధునిక బ్లాక్‌చైన్ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన 'టీ-చిట్స్' వెబ్‌సైట్‌కు జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డు లభించింది. 2020 ఫిబ్రవరి 8, 9 తేదీల్లో ముంబైలో జరగనున్న 23వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. తెలంగాణ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిర్వహిస్తోన్న టీ-చిట్స్‌కు బ్లాక్‌చైన్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టులో భాగంగా రూపకల్పన చేశారు. టీ-హబ్ కేంద్రంగా పనిచేస్తున్న చిట్‌మాంక్స్ అనే స్టార్టప్ కంపెనీ ఈ వెబ్‌సైట్‌ను రూపొందించింది. బ్లాక్‌చైన్ పరిజ్ఞానం ఆధారంగా చిట్‌ఫండ్ లావాదేవీల సమాచారానికి భద్రత చేకూరిందని తెలంగాణ ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు.

**క్విక్ రివ్యూ:**

Compete exams with StudyBizz

**ఏమిటి** : జాతీయ ఈ-గవర్నెన్స్ అవార్డుకు ఎంపిక

**ఎప్పుడు** : జనవరి 24

**ఎవరు** : టీ-చిట్స్ వెబ్‌సైట్

### తెలంగాణ యువకుడికి యంగ్ సైంటిస్టు అవార్డు

పత్తిలో అధిక దిగుబడి సాధించేందుకు చేసిన పరిశోధనకు గాను తెలంగాణలోని జనగామ జిల్లా పాలకుర్తి మండలం దుబ్బతండాకు చెందిన బానోతు భిక్షపతికి 'యంగ్ సైంటిస్టు మెరిట్ అకడమిక్ అవార్డు' లభించింది. జాతీయ పత్తి పరిశోధన అభివృద్ధి సంస్థ, హర్యానాకు చెందిన ఇస్సార్ సంస్థల ఆధ్వర్యంలో ఒడిషా రాజధాని భువనేశ్వర్‌లో 2020, జనవరి 22 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ సదస్సులో భిక్షపతికి ఈ అవార్డు అందజేశారు. ఎల్‌హెచ్‌డీపీ-1 అనే పత్తి రకం అధిక సేంద్రియ పద్ధతిలో ఎకరానికి 64 వేల మొక్కలు నాటి 20 క్వింటాళ్లకుపైగా దిగుబడి వచ్చేలా పరిశోధన చేసినందుకు భిక్షపతికి ఈ అవార్డు దక్కింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : యంగ్ సైంటిస్టు మెరిట్ అకడమిక్ అవార్డు విజేత

**ఎప్పుడు** : జనవరి 24

**ఎవరు** : బానోతు భిక్షపతి

**ఎక్కడ** : భువనేశ్వర్, ఒడిషా

**ఎందుకు** : పత్తిలో అధిక దిగుబడి సాధించేందుకు చేసిన పరిశోధనకు గాను

## పక్షి ప్రేమికుడు కార్తీక్‌కు అంతర్జాతీయ అవార్డు

తిరుపతికి చెందిన పక్షి ప్రేమికుడు కార్తీక్ సాయికి అంతర్జాతీయ అవార్డు లభించింది. మధ్య తూర్పు దేశమైన సిప్రస్‌కు చెందిన సిగ్మా అకాడమీ ఆఫ్ ఫొటోగ్రఫీ సంస్థ ఆయనకు 'గ్రాండ్ ప్రోగ్రెస్ అవార్డు' ప్రకటించింది. హైదరాబాద్‌లో జనవరి 26న నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు అందుకున్నారు. కార్తీక్ శేషాచలం అడవుల్లో 169 రకాల పక్షుల ఫొటోలను తన కెమెరాలో బంధించారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : పక్షి ప్రేమికుడు కార్తీక్ సాయికి గ్రాండ్ ప్రోగ్రెస్ అవార్డు

**ఎప్పుడు** : జనవరి 26

**ఎవరు** : సిగ్మా అకాడమీ ఆఫ్ ఫొటోగ్రఫీ సంస్థ

STUDY Bizz Compete exams with StudyBizz

**ఎక్కడ** : హైదరాబాద్

## పర్యావరణవేత్త సుఖ్‌దేవ్‌కు టైలర్ పురస్కారం

ప్రముఖ భారత పర్యావరణవేత్త, యూఎన్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామ్(యూఎన్ఈపీ) రాయబారి పవన్ సుఖ్‌దేవ్‌ను ప్రతిష్ఠాత్మక 'టైలర్ పురస్కారం-2020' వరించింది. పర్యావరణ రంగంలో నోబెల్‌గా పరిగణించే ఈ పురస్కారాన్ని ప్రఖ్యాత పర్యావరణ బయాలజిస్ట్ గ్రెట్చెన్ డైలీతో కలసి సుఖ్‌దేవ్ సంయుక్తంగా అందకోనున్నారు. సుఖ్‌దేవ్ చేపట్టిన 'గ్రీన్ ఎకానమీ'ఉద్యమానికి గాను ఈ అవార్డు దక్కింది. పర్యావరణ క్షీణత, దాని ఆర్థిక పర్యవసనాలను కార్పొరేట్లు, రాజకీయ నిర్ణయాధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు సుఖ్‌దేవ్ విశేష కృషి చేశారు. 2020, మే 1న ఈ పురస్కారాన్ని సుఖ్‌దేవ్, గ్రెట్చెన్ స్వీకరించనున్నారు. ఈ అవార్డు కింద బంగారు పతకాలతో పాటు సుమారు రూ.కోటిన్నర నగదు బహుమతిని వీరు పంచుకుంటారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : టైలర్ పురస్కారం-2020కు ఎంపిక

**ఎప్పుడు** : జనవరి 28

**ఎవరు** : పవన్ సుఖ్‌దేవ్

**ఎందుకు** : 'గ్రీన్ ఎకానమీ'ఉద్యమానికి గాను

### సింగరేణి సీఎండీకి భారతీయ మహంతం వికాస్ పురస్కారం

ఆసియాలో వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అత్యంత ప్రతిభావంతులకు ఇచ్చే భారతీయ మహంతం వికాస్ పురస్కారానికి సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ ఎంపికయ్యారు. థాయ్‌లాండ్‌కు చెందిన అంతర్జాతీయ పత్రిక ఆసియా వన్, యూఆర్ఎస్ మీడియా ఇంటర్నేషనల్ గ్రూప్ 2019-20 సంవత్సరానికి గాను సింగరేణి సీఎండీ శ్రీధర్‌ను 'ద లీడర్'పేరుతో ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. బ్యాంకాక్‌లో ఫిబ్రవరి 7న జరగనున్న 13వ ఏసియన్ బిజినెస్ అండ్ సోషల్ ఫోరం సదస్సులో ఈ పురస్కారాన్ని బహూకరించనున్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** సింగరేణి సీఎండీకి భారతీయ మహంతం వికాస్ పురస్కారం

**ఎప్పుడు:** ఫిబ్రవరి 7**, 2019**

**ఎవరు:** ఎన్.శ్రీధర్

**ఎక్కడ:** బ్యాంకాక్

**ఎందుకు:** ఆసియాలో వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అత్యంత ప్రతిభావంతులకు...

STUDY Bizz
Compete exams with StudyBizz

## క్రీడలు

### భారత ఆర్చరీ సమాఖ్యపై నిషేధం ఎత్తివేత

భారత ఆర్చరీ సమాఖ్య (ఏఏఐ)పై 2019లో విధించిన నిషేధాన్ని ప్రపంచ ఆర్చరీ సమాఖ్య (డబ్ల్యూఏఎఫ్) కొన్ని షరతులతో ఎత్తివేసింది. ఈ మేరకు జనవరి24న ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో ఇకపై భారత ఆర్చర్లు స్వతంత్రంగా కాకుండా, జాతీయ పతాకం కింద అంతర్జాతీయ టోర్నీల్లో తిరిగి బరిలోకి దిగొచ్చు. ఏఏఐకు గతంలో జరిగిన ఎన్నికల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయని, డబ్ల్యూఏఎఫ్ నిబంధనలు పాటించ లేదంటూ 2019లో డబ్ల్యూఏఎఫ్ నిషేధం విధించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా పాత కార్యవర్గం రద్దై తిరిగి ఎన్నికలు నిర్వహించడం, అందులో కేంద్ర మంత్రి అర్జున్ ముండా అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఏఏఐపై ఆ నిషేధాన్ని ఎత్తివేసింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : భారత ఆర్చరీ సమాఖ్యపై నిషేధం ఎత్తివేత

**ఎప్పుడు** : జనవరి 23

**ఎవరు** : ప్రపంచ ఆర్చరీ సమాఖ్య (డబ్ల్యూఏఎఫ్)

**ఎందుకు** : ఏఏఐ నూతన కార్యవర్గం ఎన్నికైనందున

## ఒడిశాలో ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ క్రీడలు

2020, ఫిబ్రవరి 22 నుంచి మార్చి 1 వరకు జరగబోయే ఖేలో ఇండియా యూనివర్సిటీ క్రీడలకు ఒడిశా ఆతిథ్యమివ్వనుంది. గతేడాది ఒలింపిక్ క్వాలిఫయర్స్‌తో సహా పలు జాతీయస్థాయి హాకీ టోర్నీలకు ఆతిథ్యమిచ్చిన ఒడిశా రాజధాని భువనేశ్వర్ నగరంలో ఈ క్రీడలు జరుగనున్నట్లు ఆ రాష్ట్ర క్రీడా మంత్రి తుషారంకటి బెహెరా జనవరి 27న తెలిపారు. 17 విభాగాల్లో జరగబోయే ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా ఉన్న 100 యూనివర్సిటీల నుంచి 4వేల మందికిపైగా క్రీడాకారులు పాల్గొననున్నారు.

**రన్నరప్ సౌరవ్ ఘోషాల్**

పిట్స్‌బర్గ్ ఓపెన్ టోర్నీలో భారత స్క్వాష్ క్రీడాకారుడు సౌరవ్ ఘోషల్ రన్నరప్‌గా నిలిచాడు. అమెరికాలోని పిట్స్‌బర్గ్‌లో జనవరి 26న జరిగిన ఫైనల్లో ఘోషాల్ 7-11, 4-11, 9-11తో టాప్ సీడ్ ఫేర్స్ డస్సోకీ (ఈజిప్ట్) చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : 2020 ఖేలో ఇండియా యూనివర్సిటీ క్రీడలకు ఆతిథ్యం

**ఎప్పుడు** : జనవరి 27

**ఎవరు** : ఒడిశా ప్రభుత్వం

**ఎక్కడ** : భువనేశ్వర్, ఒడిశా

STUDY Bizz
Compete exams with StudyBizz

## అంతర్జాతీయ క్రికెట్‌కు ఫిలాండర్ వీడ్కోలు

దక్షిణాఫ్రికా ఫాస్ట్‌బౌలర్ వెర్నన్ ఫిలాండర్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. దక్షిణాఫ్రికాలో ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్టు ముగిసిన అనంతరం జనవరి 24న అతడు క్రికెట్ కెరీర్‌కు వీడ్కోలు చెప్పాడు. ఫిలాండర్ దక్షిణాఫ్రికా తరఫున 64 టెస్టులు, 30 వన్డేలు, 7 టీ20లు ఆడాడు. టెస్టుల్లో 224 వికెట్లు, వన్డేల్లో 41, పొట్టిఫార్మాట్‌లో నాలుగు వికెట్లు తీశాడు. డేల్ స్టెయిన్, మోర్నీ మోర్కెల్‌తో పాటు దక్షిణాఫ్రికా పేస్ విభాగంలో కీలక బౌలర్‌గా సేవలందించిన ఫిలాండర్.. తన తొలి ఏడు టెస్టుల్లోనే 51 వికెట్లు తీసి సత్తా చాటాడు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు

**ఎప్పుడు** : జనవరి 24

**ఎవరు** : వెర్నన్ ఫిలాండర్

## వార్తల్లో వ్యక్తులు

### ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు అరుదైన గౌరవం

తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కె.తారక రామారావుకి అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) ప్రత్యేక ఆహ్వానం మేరకు జనవరి 23న జరిగిన 'వరల్డ్ ఎకనామిక్ లీడర్స్' సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. 'సాంకేతిక అభివృద్ధి వేగాన్ని కొనసాగించడం-సాంకేతిక ఆధారిత పరిపాలన' అనే అంశంపై ఈ సమావేశాన్ని నిర్వహించారు. సాధారణంగా ఈ సమావేశానికి ప్రభుత్వాధినేతలు, కేంద్ర ప్రభుత్వాల విధానరూపకర్తలైన సీనియర్ మంత్రులను మాత్రమే ఆహ్వానిస్తారు. ఈ సమావేశానికి హాజరైనవారిలో రాష్ట్ర మంత్రి స్థాయిలో కేటీఆర్ ఒక్కరే ఉన్నారు.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : వరల్డ్ ఎకనామిక్ లీడర్స్ సమావేశం

**ఎప్పుడు** : జనవరి 23

**ఎవరు** : కె.తారక రామారావు

**ఎక్కడ** : దావోస్, స్విట్జర్లాండ్

**ఎందుకు** : సాంకేతిక అభివృద్ధి వేగాన్ని కొనసాగించడం-సాంకేతిక ఆధారిత పరిపాలన' అనే అంశంపై చర్చించేందుకు

Compete exams with StudyBizz

### బాస్కెట్‌బాల్ దిగ్గజం బ్రయాంట్ దుర్మరణం

అమెరికా బాస్కెట్ బాల్ దిగ్గజం కోబ్ బ్రయాంట్(41) ఇకలేరు. జనవరి 26న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో తన కూతురు జియానా(13)తో సహా ఆయన దుర్మరణం పాలయ్యాడు. అమెరికా ప్రభుత్వాధికారుల వివరాల ప్రకారం.. పైలట్, బ్రయాంట్, జియానా సహా మొత్తం 9 మందితో అమెరికాలోని లాస్ ఏంజిల్స్ నుంచి బయలుదేరిన సికోర్‌స్కై ఎస్-76 హెలికాప్టర్ కాలిఫోర్నియా సమీపంలోని క్యాలాబసస్ కొండను ఢీకొట్టింది. వెంటనే అది పేలడంతో ప్రయాణిస్తున్న వారంతా దుర్మరణం పాలయ్యారు.

**బ్రయాంట్ నేపథ్యం..**

అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో 1978, ఆగస్టు 23న కోబ్ బీన్ బ్రయాంట్ జన్మించారు. హైస్కూల్ చదువు ముగియగానే 18 ఏళ్ల వయసులో నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ (ఎన్‌బీఏ)లో చేరాడు. అలా 1996లో 'లాస్ఏంజిల్స్ లేకర్స్' జట్టుకు ఆడటం మొదలుపెట్టిన ఈ 'బ్లాక్ మాంబా' (బ్రయాంట్ ముద్దుపేరు) ఆఖరిదాకా ఆ ఫ్రాంచైజీని వీడలేదు. 2016లో ఆటకు వీడ్కోలు చెప్పాడు. బ్రయాంట్‌కు గౌరవసూచకంగా లేకర్స్ జట్టు 8, 24 నంబర్ జెర్సీలకు 2017లో రిటైర్మెంట్ ఇచ్చింది.

- ఎన్‌బీఏలో తన లేకర్స్ జట్టును ఐదుసార్లు (2000, 2001, 2002, 2009, 2010) చాంపియన్‌గా నిలిపిన కోబ్.. అమెరికా జట్టు రెండు సార్లు(2008, 2012) ఒలింపిక్ స్వర్ణ పతకాన్ని సాధించడంలోనూ కీలకపాత్ర పోషించాడు.
- 2008లో 'ఎన్‌బీఏ అత్యంత విలువైన ఆటగాడు'గా అవార్డు అందుకున్న బ్రయాంట్ 18 సార్లు ఎన్‌బీఏ ఆల్‌స్టార్స్ జట్టు సభ్యుడిగా ఎంపికయ్యాడు. 2000 నుంచి 2016 వరకు వరుసగా 17 సార్లు ఈ ఘనతకెక్కాడు.
- 2018లో 'డియర్ బాస్కెట్‌బాల్' పేరుతో బ్రయాంట్ నిర్మించిన యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్‌కు ఆస్కార్ అవార్డు లభించింది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి** : అమెరికా బాస్కెట్ బాల్ దిగ్గజం దుర్మరణం

**ఎప్పుడు** : జనవరి 26

**ఎవరు** : కోబ్ బ్రయాంట్(41)

**ఎక్కడ** : కాలిఫోర్నియా, అమెరికా

**ఎందుకు** : హెలికాప్టర్ ప్రమాదం కారణంగా

## పీఎం అవార్డు ప్యానెల్‌కు సిరిసిల్ల కలెక్టర్ ఎంపిక

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ డి.కృష్ణ భాస్కర్‌కు అరుదైన అవకాశం లభించింది. 2020లో ప్రధాన మంత్రి అవార్డుకు సంబంధించి సవరణలు, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఏర్పాటైన ప్యానెల్ కమిటీలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ డి.కృష్ణ భాస్కర్‌కు చోటు దక్కింది. సుపరిపాలన అందించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 15 జిల్లాల కలెక్టర్లతో ప్యానెల్ కమిటీని నియమించింది. ఇందులో సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు చోటు దక్కింది. దక్షిణ భారతదేశం నుంచి నలుగురు కలెక్టర్లకు ఈ అవకాశం వచ్చింది. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, విద్యాభివృద్ధికి సంబంధించి ప్రధాన మంత్రి అవార్డులో మార్పులు, చేర్పులకు సంబంధించిన సలహాలు, సూచనలను కలెక్టర్ కృష్ణభాస్కర్ ఇవ్వనున్నారు. తెలంగాణ నుంచి కృష్ణభాస్కర్ ఒక్కరికే ఈ అవకాశం రావడం విశేషం.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** పీఎం అవార్డు ప్యానెల్‌కు సిరిసిల్ల కలెక్టర్ ఎంపిక

**ఎవరు:** డి.కృష్ణ భాస్కర్

**ఎందుకు:** 2020లో ప్రధాన మంత్రి అవార్డుకు సంబంధించి సవరణలు, సలహాలు, సూచనలు ఇచ్చేందుకు..

## అమెరికాలో భారత రాయబారిగా తరణ్‌జీత్

న్యూఢిల్లీ: అమెరికాలో భారత రాయబారిగా తరణ్‌జిత్ సంధు నియమితులయ్యారు. 1988 బ్యాచ్ ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారి (ఐఎఫ్ఎస్) అయిన సంధు గతంలో రెండు పర్యాయాలు అమెరికాలో భారత్ తరపున 2013-2017 మధ్య డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్‌గా పనిచేశారు. ఇప్పటివరకూ అమెరికాలో భారత రాయబారిగా ఉన్న హర్షవర్ధన్ ష్రింగ్లా విదేశీ వ్యవహారాల కార్యదర్శిగా నియమితులవడంతో ఆ స్థానంలో సంధు బాధ్యతలు చేపడతారు. సంధు ప్రస్తుతం శ్రీలంకలో భారత హైకమిషనర్‌గా ఉన్నారు. కాగా, భారత్‌లో సీఏఏ, కశ్మీర్ అంశం, ఆర్టికల్ 370ను అమెరికన్ కాంగ్రెస్ విమర్శిస్తున్న తరుణంలో సంధు నియామకం ప్రాధాన్య సంతరించుకొంది.

**క్విక్ రివ్యూ:**

**ఏమిటి:** అమెరికాలో భారత రాయబారిగా తరణ్‌జీత్ నియమాకం

**ఎవరు:** తరణ్‌జీత్

**ఎక్కడ:** అమెరికా

STUDY Bizz
Compete exams with StudyBizz